
స్రవంతి


సాహిత్య మాస పత్రిక

వెల: రూ. 4-00

ఫిబ్రవరి 1993



దక్షిణ భారత
హిందీ ప్రచార సభ-
ఆంధ్ర, హైదరాబాదు.



జంగారెడ్డిగూడెంలో హిందీ ప్రమాణపత్ర వితరణోత్సవ సందర్భమున ముఖ్యఅతిథిగా శ్రీ కాజ వెంకటేశ్వరరావు గారు ఉపన్యసిస్తున్నారు. ప్రధానాధ్యాపకు శ్రీ దక్షిణామూర్తి గారు, సంగతకులు శ్రీ ఎన్. ముక్తేశ్వరరావు గారు, శ్రీ వెత్సా పాండురంగారావు గారు, శ్రీ జి. వెంకటాచార్యులు గారు వేదికపై ఆసీనులై వున్నారు.

ఫోన్ : 36866
టెలిగ్రామ్: హిందీ సంఘ్

467

స్రవంతి

సాహిత్య మాసపత్రిక

ఫిబ్రవరి 1993

సంపాదకులు
శ్రీ వేమూరి ఆంజనేయ శర్మ
శ్రీ ఈమని దయానంద
శ్రీ ఎ. శంకరశాస్త్రి

దక్షిణ భారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర
ఖైరతాబాద్-హైదరాబాద్-500 004

సంవత్సర చందా
40-00 రూ॥

విడిప్రతి
4-00 రూ॥

Recommended for use in all the Public Libraries and School Libraries by the Director of public Libraries, Andhra State, Madras, Vide proceedings Rc. No 30/55 dated 5 th January 1955.

ఈ సంచికలో

మద్రాసులో దుర్ఘటన

ఫిబ్రవరి 1వ తేదీ రాత్రి 1-30 గంటలకు దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాసు ఆవరణకు బయట అమ్మకం విభాగం దగ్గర శక్తి గలిగిన బాంబు ప్రేలుడు సంభవించింది. అమ్మకం భవనానికి కొంత నష్టం కలిగింది. పక్కనున్న భవనాల అద్దాలు మొదలైనవి పగిలి పోయాయి. దాదాపు ఒక కిలోమీటరు వరకు ప్రేలుడు ధ్వని వినిపించింది. ప్రాణనష్టం జరగలేదు. దాదాపు 30 వేల రూపాయల నష్టం సభకు వాటిల్లింది. పోలీసులు దోషులకొరకు గాలిస్తున్నారు. ఇంతవరకు దోషులు బయట పడినట్లు తెలియలేదు. తమిళ యువ జాగరణ సంఘం ఈ పని జేసినట్లు అక్కడ లభించిన కరపత్రం వలన తెలుస్తున్నది. ఇది ప్రారంభమని హెచ్చరిక చేయబడింది. ఈ ఘటన హిందీకి వ్యతిరేకంగా జరిగిన ఘటన. అప్పుడప్పుడు సభకు బెదిరింపు ఉత్తరాలు వస్తూ ఉండేవి. ప్రజాహిత సంస్థలు కూడా ఈ బెదిరింపులనూ, దుష్కృత్యాలనూ ఎదుర్కొనక తప్పదని ఈ ఉదంతం స్పష్టం జేస్తున్నది.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ కేవలం జాతీయ దృక్పథంతో మహాత్ముడు స్థాపించిన సంస్థ. మద్రాసులో ప్రధాన కార్యాలయమున్నా ఇది కేవలం తమిళ ప్రాంతానికేగాక ఆంధ్ర, కేరళ, కర్నాటకలకు గూడా అనగా మొత్తం దక్షిణ దేశానికి సంబంధించిన సంస్థ. ఈ సంస్థ హిందీని ఎవరిమీదా బలవంతంగా రుద్దడంలేదు. తాము తాముగా కోరి నేర్చుకొనే వారికి హిందీని నేర్పుతున్నది. అంతేగాక జాతీయ సమర సందర్భంలో గూడా ఇది ప్రముఖ పాత్ర వహించిన సంస్థ. అట్టి సంస్థలను గూడా ఉద్రేకపరులు, సంకుచిత మనస్తత్వం పరులు వదలరనీ, హింసాత్మక చర్యలకు పూనుకుంటారనీ ఈ దుర్ఘటన తెలియచేస్తున్నది. అసలు దేశంలోనే ఎక్కడ చూచినా ఇటువంటి అరాచక కృత్యాలు జరుగుతున్నవి. సదసద్వివేక బుద్ధికూడా కరువైపోతున్నది. ఇది ఈనాటి దేశస్థితి.

దక్షిణ దేశంలో తమిళనాడులో తప్ప మిగతా ప్రాంతాలలో హిందీ వ్యతిరేకత లేదు. తమిళనాడులో గూడా జనసామాన్యంలోకంటే రాజకీయ పక్షాలలో ఈ వ్యతిరేకత ఎక్కువగా కనబడుతున్నది. దానికి కొంత కారణం గూడా లేకపోలేదు.

దక్షిణ దేశంలో ఈ ఉద్యమాన్ని గాంధీగారు ప్రారంభించినా దక్షిణదేశ నాయకులు దీనిని సమర్థించి పోషించారు. రాజాజీ ఈ ఉద్యమ ప్రచారానికి ప్రథమంలో చేసిన కృషి గణనీయ

మైనది. అయినా సభ అవిచ్ఛిన్నంగా చాలా కృషి చేసింది. మద్రాసులో ముఖ్యమంత్రిగా హిందీని పాఠశాలల్లో నిర్బంధ విషయంగా ప్రవేశ పెట్టారు. అందుకు వ్యతిరేకించిన ప్రతిపక్షాల వారిని నిర్బంధించారు కూడా. కానీ ఆ పద్ధతి ఉండేది కొంత కాలమైన తరువాత ఆయనే హిందీ ఉద్య మానికి ఎదురు తిరిగారు కూడా. కనుక ప్రాంతంలో బుద్ధిజీవులలోనూ తదితరులలోనూ హిందీ వ్యతిరేకత పెరగడానికి దోహదం చేసారు. ఆ తరువాత మద్రాసులో డి. ఎమ్. కె. ప్రభుత్వం ఏర్పడింది. అది పాఠశాలల్లో నుండి హిందీని తొలగించి త్రిభాషా సూత్రానికి బదులు ద్విభాషా సూత్రాన్ని ప్రవేశ పెట్టింది. ప్రభుత్వ సహాకారం లేకపోయినా దక్షిణ భారత హిందీ ప్రచార సభ స్వేచ్ఛగా నేర్చుకునే విద్యార్థులకు హిందీ నేర్పుతున్నది. తమిళనాడులో గూడా వేల కొలది మంది విద్యార్థులు హిందీ నేర్చుకుంటున్నారు. ఆ తరువాత అన్నా డి. ఎమ్. కె. ప్రభుత్వం వచ్చింది. ఆ ప్రభుత్వం ప్రత్యక్షంగా హిందీకి సహాయం చేయకపోయినా సభ వంటి సంస్థలకు అపకారం చేయలేదు. పనిని అడ్డగించలేదు. ఇప్పుడు గూడా మద్రాసులో ఆ ప్రభుత్వమే పని జేస్తున్నది. వెనకటి పద్ధతిలో ఈ ప్రభుత్వం గూడా వ్యవహరిస్తుందని ఆశించడం సహజమే. రాజకీయ పక్షాలకు తమ వునికికీ తమ ప్రాబల్యానికీ ఏవేవో నినాదాలు అవసరంగా కన్పిస్తుంటవి. అందుకు ప్రజలను ఉత్తేజ పరచడం కూడా తరచుగా మనం చూస్తున్నాము. ఈ సారి దూర దర్శన్‌లో తమిళభాషకు అరగంటో, గంటో సమయం తగ్గిందనీ అందువల్ల తమిళభాష గౌర వానికి భంగం వాటిల్లిందనీ మద్రాసు అసెంబ్లీలో తీర్మానం జరగడం, ఆ సందర్భంలో జరిగిన హంగామా మనం చూసి వున్నాము. సంప్రదింపులతో సరిదిద్దుకొనవలసిన పనికి ఒక పెద్ద రూపం కల్పించబడినది. ఇదీ వాతావరణం.

ఏమైనా స్వచ్ఛంద సంస్థ హిందీ ప్రచార సభ మీద బాంబుదాడి జరగడం ఎంతవరకు సమంజసమో విజ్ఞులు ఆలోచించవలసిన సమయ మాసన్నమైనది. క్షణికావేశాలతో ఉత్తేజితులై ఇటువంటి హింసాత్మక చర్యలకు పాల్పడడం సమంజసంగాదు. సభకు ప్రభుత్వంతో సంబంధం లేదు. అది రాజకీయ పక్షాలకు నిలయంగాదు. జాతీయ సంగ్రామం జరిగిన నాటినుండి పెద్దలు నిర్ణయించిన సిద్ధాంతాల ననుసరించి ఉడతాభక్తిగా పని జేస్తున్న సభ ఇది. ఎవరిమీదా బల వంతంగా హిందీని రుద్దుతున్న సంస్థకాదు. అట్టి సంస్థలను గూడా బాధించడం, బెదిరించడం, బాంబుదాడులకు గురిజేయడం న్యాయసమ్మతం గాదని మనవి చేస్తున్నాము. రాజకీయ పక్షాలు కూడా ఈ విషయంలో సరైన దృక్పథాన్ని అవలంబించి ఇటువంటి దుష్కృత్యాలను అరికట్టే ప్రయత్నం చేయాలని ఆశిస్తున్నాము.

ఠాగూర్ జాషువాల సామాజిక సమస్యల స్పందన

డా॥ డి. ప్రభాకరరావు

"పితారక్షతి కౌమారే భర్తా రక్షతి యౌవనే
రక్షంతి స్థవిరే పుత్రాః న స్త్రీ స్వాతంత్ర్య
మర్హతి" అని హిందూ దేశంలో స్త్రీలకు స్వాతంత్ర్యం పనికిరాదని, స్త్రీ పుట్టినప్పటి నుంచి మరణించే వరకు పురుషరక్షణలోనే వుండాలని మను ధర్మశాస్త్రం ఘోషిస్తుంది. ప్రాచీన భారతీయ హైందవ సంప్రదాయాలు సామాజికంగా స్త్రీలను కొన్ని కట్టుబాట్లతో అణచివేయటం జరిగింది. వీటితో పాటు అస్పృశ్యత, కులవ్యవస్థ, వర్ణవ్యవస్థ మొదలైన సమస్యలతో సతమత మవుతుంది. ఆ సమయంలో పాశ్చాత్య ప్రభావంతో మానవోద్యమం వేదాలకు, ఉపనిషత్తులకు స్మృతులకు పుట్టినిల్లైన భారతదేశంపై ప్రభావం చూపింది. తద్వారా అనేక మంది మానవతా వాదులు హైందవ సమాజంలోని దుష్టను, జాడ్యాన్ని కూకటి వేళ్ళతో పెరికి వేయడానికి పూనుకున్నారు. ఆంగ్లేయుల పరిపాలనా ప్రభావం వల్ల 19వ శతాబ్దంలో నూతన సాంఘిక సంస్కరణలు భారతదేశ సామాజిక వ్యవస్థనే మార్చివేశాయి. ఏ విధంగా నంటే మారిన సామాజిక పరిస్థితుల వల్ల మత,సంఘ సంస్కరణలు ప్రబలాయి. బ్రహ్మసమాజం, ఆర్యసమాజం మొదలైన నూతన మహోద్యమాలు రావడంతో ఆనాటి హైందవ సమాజంలో కనుమరుగైన విధవా పునర్వివాహాలు, బాల్య వివాహ వ్యతిరేకత. స్త్రీ విద్య, వరకట్న దురాచారం, అస్పృశ్యతా నివారణ కుల, వర్ణ వ్యవస్థలపై ధ్వజమెత్తడం జరిగింది. వీటన్నిటికీ ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన విద్యావిధాన పరిస్థితులు బాగా దోహదం చేసాయి. ఈ ఉద్యమాలకు మొట్టమొదటగా నాయకత్వం వహించిన మూలపురుషుడు రాజారామ మోహనరాయ్. అయితే ఇక్కడ మనం గమనించాల్సిన విషయమేమిటంటే భారతదేశ చరిత్రలో వచ్చిన ఏ ఉద్యమమైనా మొట్టమొదట మన విశ్వకవి రవీంద్రుని జన్మస్థలమైన బెంగాల్ లోనే ఊపందుకున్నది. ఆ తర్వాత భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించింది. అందుకే— What Bengal thinks today. the rest of

హైదరాబాద్ యూనివర్సిటీ, గచ్చిబౌలి, హైదరాబాదు-500134.

India thinks tomorrow అన్న అభిప్రాయం వ్యక్తీకరించి

1828వ సంవత్సరంలో రాజా రామ్ మోహన్‌రాయ్ బ్రహ్మసమాజాన్ని స్థాపించారు. బ్రహ్మసమాజం 19వ శతాబ్ది చివరిదశకల్లా ఆంధ్రదేశంలో వ్యాపించింది. ఆంధ్రదేశంలో కందుకూరి వీరేశలింగం పంతులుగారు, రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలైనవారు బ్రహ్మ సమాజ సిద్ధాంతాలకు ప్రచారకులైనారు. ఆ సమయంలోనే గురజాడ వారు కలాన్ని కత్తిలాగా పదునుపెట్టి మూఢత్వాన్ని చాటుతూ అనేక రచనలు చేశారు. తర్వాతా తెలుగుదేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ముఖ్యంగా నగర ప్రాంతాల్లో బ్రహ్మసమాజ సిద్ధాంతాలైన వితంతు వివాహాలు, బాల్యవివాహాల నిర్మూలన స్త్రీవిద్య, బహుభార్యత్వ నిరసన అస్పృశ్యతా నిర్మూలన మొదలైన సంస్కరణలు బాగా వ్యాపించాయి. ఆ పరిస్థితులలో జాతీయ రాజకీయ రంగంలో మహాత్మాగాంధీ ప్రవేశించడంతో సామాజిక రంగంలో అనేక మార్పులు సంభవించాయి. అస్పృశ్యతా నివారణ, స్త్రీ స్వాతంత్ర్యం మొదలైన సంఘ సంస్కరణ ప్రబోధకాలైన మహాత్ముని అభిప్రాయాలు వెలుగులోకి వచ్చాయి. మహాత్మాగాంధీ, కందుకూరి వీరేశలింగం పంతులు గారు మొదలైన వారి ప్రాబల్యంతో గురజాడ వారి అడుగుజాడలలో నడచారు జాషువా. ఆనాడు గురజాడ వారి పుత్తడిబొమ్మ పూర్ణమ్మ, కన్యాశుల్కాలు, బాల్యవివాహాలపై, స్త్రీల సమస్యలపై స్పందించి, మానవతా స్పృహతో స్ఫూర్తినొంది ఆనాటి ఉద్యమానికి విశేష ప్రాముఖ్యాన్ని కల్పించాయి. అప్పుడే సామాజిక పరిస్థితులకు గురియై కవితా పరిశ్రమకు ఉద్యమించిన జాషువా నుద్దేశించి కందుకూరి వీరేశలింగం పంతులుగారు అన్న మాటలు గమనార్హం. 'కుంభేర కాకినుల్ మెదలెడు దేశమిద్ది నిను మెచ్చడు, మెచ్చిన మెచ్చకున్న నారద నిను మెచ్చె, మానకుము కవిత్వ పరిశ్రమం బింకెన్' అని జాషువాను ప్రోత్సహించారు. కాబట్టి కందుకూరి వారి ప్రోత్సాహం, గురజాడ వారి ప్రేరణ జాషువా కవితా పరిశ్రమకు పునాది వేశాయి. వంగదేశంలో పుట్టి పెరిగిన రవీంద్రుడు, తెలుగుదేశంలో పుట్టి పెరిగిన జాషువా కంటే మూడు దశాబ్దాలు ముందువాడు. అయినప్పటికి సామాజిక సమస్యలపై స్పందించడంలో దాదాపు ఇరువురు ఒకే అభిప్రాయాన్ని కలిగి వున్నారని చెప్పవచ్చు.

రవీంద్రుడు బ్రహ్మసమాజ వాతావరణంలో పెరిగిన వాడు కావడంవల్ల ఆనాటి సమాజంలోని స్త్రీల సమస్యలు తలచుకొని అతని హృదయం క్షోభించింది. అందుకే ఆయన రచనల్లో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను, అనర్థదాయకాలైన మూఢాచారాలను తీవ్రంగా ఖండించాడు. ముఖ్యంగా ఆనాటి సమాజంలో కరుడుగట్టిన సమస్య బాల్య వివాహాలు. మొగ్గ పువ్వుగా వికసించే సమయంలోనే నలిపివేయడం లాంటి నీచాతి నీచమైన ఈ ఆచారాన్ని రవీంద్రుడు తన రచనల ద్వారా ఖండించాడు. The Der ted (పరిత్యక్త)లో "Playing our flutes, let us bring home a bride of einght years, Let us snatch and tear open the bud of childhood, let us force out the sweet ot youth, pressing a weight of seriptures on the new expanding life, let us wake it one with the dust of he wrinkled ages' అని బాల్య వివాహాలు సమాజంలో ఎలాంటి అనర్థదాయక పరిణామాలకి దారి తీస్తాయో తెలియపర్చాడు. బాల్యంలోనే బలిపశువులయ్యే స్త్రీల దుస్థితిని చూచి ఆవేదన చెందాడు.

ఆంధ్రదేశంలో కావ్యాలన్నా మొదట గురజాడవారు. బాల్య వివాహాలపై 'పుత్తడిబొమ్మ పూర్ణమ్మ' ద్వారా ధ్వజమెత్తడం జరిగింది. తర్వాత అదే బాటలో జాషువా కూడా 'రెకనాటు' అనే నాటకానికి పూనుదిద్దాడు 'నాటక రచనోద్దేశ్యం సంఘ సంస్కరణ. కథ కల్పితం. బాల వితంతువుల హృదయవేదన, సనాతన స్వార్థ పరత్వం— ముసలి భర్తలు పడుచు భార్యలతో పడు కష్టాలు మున్నగు విషయాలను లోకానికి వెల్లడి జేయడమే.' తన ప్రధాన కర్తవ్యమని జాషువాయే పేర్కొన్నాడు. అందుకేనేమో జాషువా రచించిన కావ్యాలలో, ఖండికల్లో స్త్రీ పాత్రలను సంస్కరణ దృష్టితో చూపుడిద్దాడు. రవీంద్రుని నాటికి బాల్య వివాహ సమస్య తీవ్రంగా లేకపోయినా, జాషువా నాటికి సంఘంలో అవి క్షీణదశలో వుండి వుండవచ్చు. అందుకే జాషువా తర్వాత రచనలలో వీటిని గూర్చి అంతగా ప్రస్తావించలేదు.

బాల్యవివాహాలవలె ఆనాడు భారతీయ వ్యవస్థ ఎదుర్కొంటున్న మరో సాంఘిక సమస్య వితంతు పునర్వివాహం. భర్త మరణిస్తే స్త్రీ జీవితాంతం వైధవ్యం అనుభవించాలి. భార్యపోయిన ముసలి వాడు కూడా చిన్నవయసులో ఉన్న ఆడపిల్లను పెళ్ళిచేసుకోవటం వల్ల వితంతువుల సంఖ్య పెరిగింది. అటువంటి పరిస్థితిలో యవ్వనంలో వున్న స్త్రీలు భర్త మరణంతో తృప్తి పొందని కోరికలతో జీవితాంతం వితంతువుగా మార్చిన సమాజాన్ని దుయ్యబట్టాడు రవీంద్రుడు. బ్రహ్మసమాజ సిద్ధాంతాలకు అనుగుణంగా రవీంద్రుడు వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహించి సంస్కరణదృష్టిని అలవర్చుకున్నాడు. అయితే ఈ సంస్కరణోద్యమాలను హైందవ సనాతన వంశీయులు కొందరు వ్యతిరేకించి భారతీయాదర్శాలను సమర్థించేవారు. రవీంద్రుడు ప్రగతిశీలుడు కనుక వారి నమ్మకాలను వమ్ముచేసి 1885–1900సం॥ల మధ్య సాంఘిక సంస్కరణాభిలాషతో గేయాలు, కథలు నాటికలు రచించాడు. 'చోకేర్ బాలి' 'వినోదిని' అనే నవలలో భర్తతో తృప్తి పొందని కోరికలతో వైధవ్యంలోకి వెళ్ళిన స్త్రీ మనస్తత్వాన్ని చిత్రించాడు. 'బ్రతుకున్నశవం' అనే కథలో కూడా వృద్ధవితంతువు వేదన గూర్చి వివరిస్తాడు రవీంద్రుడు.

జాషువా కూడా ఆనాటి భారతీయ సమాజంలోని కట్టుబాట్లు. ఈ సిద్ధాంతాన్ని ఖండిస్తూ, వితంతు వివాహాలను ప్రోత్సహించాడు తన రచనల ద్వారా. భర్త మరణిస్తే భార్య పునర్వివాహానికి అంగీకరించని ఆనాటి హైందవ వ్యవస్థ. అనుకూలమైన కోరికలను అణచుకుని జీవించే భారతీయ స్త్రీని గూర్చి జాషువా

"అనివార్యంబగు యౌవనంబునకి సర్వాంగంబు
లన్ నిండి వె
చ్చని రక్తంబును రెచ్చగొట్టి మధురేచ్ఛల్
రేగి వేధింప తీ
రని వైధవ్యదవాగ్నిలోన నది మర్మచ్ఛేదకం
బైన వే
దన పాలై ప్రకటముల్ పొనర్చెడు
సహోదరా! నీకు శ్రద్ధాంజలుల్"

అని స్త్రీ దుస్థితిని చాటి తన ఆవేదన ప్రకటించాడు. రవీంద్రునివలె జాషువా కూడా బ్రహ్మ సమాజ సిద్ధాంతాలకు అనుగుణంగా, తెలుగు దేశంలో అనేక కావ్యాలు ఖండికలు రచించాడు. వీరిద్దరి రచనలు ఆనాటి భారతీయ వ్యవస్థపై విశేషమైన ప్రభావాన్ని చూపించాయని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఆనాడు వీరు ఖండించిన మరొక సామాజిక జాడ్యం సతీసహగమనం. రవీంద్రుడు ఈ దురాచారాన్ని నిరసిస్తూ అనేక రచనలు కావించాడు. 'అచలాయతన్' అనే కృతిలో హైందవ సంఘంలోని మూఢాచారాల్నీ అంధవిశ్వాసాలనీ ఖండించాడు రవీంద్రుడు. బ్రహ్మ సమాజ స్థాపకుడైన రాజారామ్మోహన్‌రాయ్ సతీసహగమనాన్ని నిషేధించడానికి అనేక చర్యలు తీసుకున్నారు. ఆనాడు ఎన్ని చర్యలు తీసుకొని ఖండించినప్పటికీ, నిన్నటి రూప్‌కన్వర్ వరకు సతీసహగమనాచారం కొన సాగుతునే వుంది.

జాషువా కూడా భారతీయ వ్యవస్థలో సతీ సహగమనాన్ని తీవ్రంగా ఖండించాడు. కందుకూరి వీరేశలింగం పంతులుగారు కూడా భారతదేశమంతట పర్యటించి దీనికి వ్యతిరేకంగా అనేక ఉపన్యాసాలు ఇవ్వటం జరిగింది. అయితే జాషువా తన ఖండకావ్యంలో—

"పతిమరణింప నాతని శవంబునకున్ సతి
వాట గట్టి—స
ద్గతి లభించు నంచు కనికార మొకించుక
లేక, యగ్ని కా
హూతి యొనరించుకొంటిరి, పురుషోత్తము
లెన్నటికేని నీ సము
న్నతికి ప్రసన్నులై వదలునా చిరకాల
పు టుక్కు పగ్గముల్"

అని ఆవేదన చెందాడు. రవీంద్రునివలె జాషువా కూడా సతీసహగమనాన్ని నిరసిస్తూ అనేక కావ్యాలు, ఖండకావ్యాలు వ్రాయటం జరిగింది.

ఆనాటి భారతీయ వ్యవస్థలో తలెత్తిన మరొక సమస్య బహుభార్యాత్వం. మగవాడు అహంకారంతో విర్రవీగటం వీటన్నిటికీ మూలం. భారతీయ ప్రాచీన గ్రంథాలైన మనుస్మృతులు, వేదాలే ముఖ్యకారణం అని చెప్పవచ్చు. అందుకే భారతీయ వ్యవస్థ ఆనాడు స్త్రీల దుస్థితి ఆ విధంగా అణచివేతకు గురి అయ్యింది. బహుభార్యాత్వాన్ని రవీంద్రుడు అనేక రచనలద్వారా ఖండించాడు. మగవాడి అహంకారాన్ని గూర్చి "హైమంతి" అన్న కథలో "మన సమాజంలో ఒకసారి పెళ్ళయ్యేసరికే మగవాడికి కొంచం సంకోచం తను ఏ పరిస్థితిలో వున్నా ఏ వయసులోవున్నా భార్య పోయింది అనేసరికి మరొక భార్యకోసం ఎగబడతాడు" అని పేర్కొంటాడు. అదే విధంగా 'కళ్ళు' అనే కథలో భార్య అంగవైకల్యాన్ని ఆసరాగా తీసుకొని పురుషుడు మరొక పెండ్లికి పూనుకోవడాన్ని రవీంద్రుడు ఖండించాడు. ఈ విధంగా భార్యలమీద భర్తల ఆధికారాన్ని. భార్య బ్రతికున్నా మరొక భార్యకోసం ప్రాకులాడటం లాంటి సామాజిక జాడ్యాన్ని ఖండించాడు విశ్వకవి.

ఆదేవిధంగా జాషువాకూడా బహుభార్యత్వాన్ని తీవ్రంగా ఖండించాడు. భార్య మరణించిందనీ లేదా భార్య గొడ్రాలనీ భావించి రెండో పెళ్ళికి తయారయ్యే పురుష జాత్యహంకారాన్ని ఈ మహాకవి ఖండించాడు. 'వంచిత' అనే ఖండికలో—

„పిల్లలేరని వంకబెట్టుకొని నీ ప్రేమన్
విసర్జించి మా
లిల్లాలిన్ గొనివచ్చి నీదు తలపై నెక్కించి.
నీ ప్రక్కలో
బల్లెంబున్ సవరించు దుష్టులకు ప్రాపై
వచ్చు ధర్మాలెటుల్
జెల్లన్ నేరవో నీవు కొండొక పతిన్ జేపట్టి
పెండ్లాడినన్'

అని హైందవ స్త్రీ యొక్క ఆవేదనని వ్యక్తపరిచాడు. 'ప్రబోధం' 'మేజకొలుపు' అనే కవితలో కూడా స్త్రీజాతి మూఢాచారాలనుంచి విముక్తి కొరకు పడే ఆరాటాన్ని గూర్చి తెలిపారు. బహుభార్యలకోసం పురుషపుంగవులు పడే ఆరాటాన్ని ఖండించి భారతీయ స్త్రీలు పడే వేదనలను గూర్చి దేవునితో మొర పెట్టుకున్నాడు.

ఈ విధంగా ఆనాడు స్త్రీమీద పురుషుడు పైచేయిగా వుండటం వల్ల సమాజంలో వరకట్న సమస్య వికృతరూపం దాల్చింది. భారతీయ సమాజంలోని ఈ వరకట్న సమస్యను గూర్చి ఠాగూర్, జాషువాలు ధ్వజమెత్తారు. ఒకరు ఉత్తరాది నుండి ఖండిస్తే. మరొకరు దక్షిణాది నుండి ఖండిస్తూ దేశనలుమూలలలో దీని వ్యతిరేకోద్యమాన్ని చేపట్టారు. ఠాగూర్ వరకట్న దురాచారాన్ని గూర్చి 'ఓ ప్రేయసీ—ఒకటి మాత్రం గుర్తుంచుకో. గుంజుకొని బలవంతాన పుచ్చుకొన్న కట్నం నలిపివేయబడిన పుష్పంలా ఆర్పివేసిన దీపంలా నిష్ప్రయోజనమే అవుతుంది' అని హెచ్చరించడం, సంఘంలో అమ్మాయి తలిదండ్రులు కట్నం ఇవ్వలేక ఏ విధంగా కుమిలిపోతున్నారో, అబ్బాయిల తలిదండ్రులు కట్నం కొరకు ఏ విధంగా ఆరులు చాస్తున్నారో ఠాగూర్ తన రచనలలో వ్యక్తపరచాడు. 'నగదు' అన్న కథలో 'నిరుపమ' కట్నం కోసం అత్తమామలు పెట్టే బాధలకు బలి అవ్వటం, రెండో పెళ్ళికి అబ్బాయిని తయారు చేయడం కళ్ళకు కట్టినట్లు వర్ణించాడు.

రవీంద్రుని కాలంలో వున్నటువంటి వరకట్న తీవ్రత జాషువా కాలంలో అంతగా కన్పించదు. కాని సంఘంలో కట్నం కోసం అత్తమామల వత్తిడివల్ల భర్త పెట్టే వేదనల వల్లా భార్య వేరే దారి లేక ఆత్మహూతి చేసుకోవడం వంటి హైందవ సమాజంలోని సంఘటనలకు వ్యథ చెంది జాషువా

'పురుషుల్ నిర్మితిజేయు సాంఘిక మహా
భూతంబు వెన్నోరలం
దిరికింపంబడి దుష్టభర్తల కృపాహీన ప్రవృ
త్తుల్ హృదం
తరమున్ బంపవు కోతగోయ నిజహత్యా
నేరముల్ చేయు సుం
దరుల న్నీ వెటులూరడించుదో మహాత్మా !
ప్రేమ వారాన్నిధీ'

అని స్త్రీని తల్లిగా, చెల్లిగా గౌరవించే ఈ సమాజం భార్యగా గౌరవించలేక పోతున్నదని ఆవేదన చెందాడు. జాషువాకు ముందే తెలుగుదేశంలో కందుకూరి వారిలాంటి వాళ్ళు ఈ సమస్యలపై బాగా ప్రతిస్పందించారు. ఆ తర్వాత రవీంద్రుడు, జాషువాలు కూడా వరకట్న సమస్యను తమ రచనల ద్వారా ఖండించారు.

ఈ విధంగా భారతీయ మహిళ పడే వ్యథలకు ఇరువురు కవులు ప్రతిస్పందించి, స్త్రీలు విద్యావంతులు అయితే దేశం మేల్కొంటుందనే ఉద్దేశంతో ప్రబోధాత్మకమైన కావ్యాల రచనకు పూనుకున్నారు. ఇరువురు కవులు ఆధునిక యుగంలో కందుకూరి వంటి సంఘ సంస్కరణ నాయకులతో పాటు స్త్రీ అభ్యుదయానికి కంకణం కట్టుకున్నారు. అందుకే రవీంద్రుడు 'శారదోత్సవ్' 'ఫాల్గుని; ఇంటా బయటా' అనే రచనలు స్త్రీ స్వాతంత్ర్యానికి చెందిన సమస్యల్ని ఆధారం చేసికొని స్త్రీ ప్రాధాన్యం గల పాత్రలుగా తీర్చిదిద్దడం జరిగింది. స్త్రీని మాతృమూర్తిగా తీర్చిదిద్దటానికి రవీంద్రుడు అనేక రచనలు వ్రాశాడు. అట్టి వానిలో 'గోరా' మొదటిది. 'గోరా' లోని ఆనందమయిని పరిశీలిస్తే

'మాతృమూర్తి' అనే పదానికి అర్థం గోచరిస్తుంది. వాస్తవంగా అనాది సమాజంలో స్త్రీ అమ్మగానే ఎంతో కృషి సల్పి పెంచి పోషించి కన్నబిడ్డలకు ఉండే తల్లిని కోల్పోయాడు. శాస్త్ర ప్రేమకు మారంగా పెరిగినప్పటికీ 'గోరా'లో ఆనందమయి మాతృ హృదయానికి అతీతంగా అద్భుతంగా చిత్రీకరించాడు. 'తల్లి' అనే తీయని మాటకు పరిపూర్ణత నందించాడు. అయితే 'గోరా' నవలలో గోరాకి ఆనందమయి పెంపుడు తల్లి, అయినప్పటికీ గోరాకు కన్న తల్లివలె తల్లిలేని లోటు తీరుస్తుంది. అందుకే ఆనందమయి రవీంద్రుని కలంనుంచి జాలువారిన మాతృమూర్తి అని చెప్పవచ్చు. ఆనాడు భారతీయ సంప్రదాయంలోని పరువు ప్రతిష్ఠ సమస్యలను ఆనందమయి ఎదుర్కొని స్త్రీ ఔన్నత్యాన్ని చాటింది. "ఎవరి విశ్వాసములు వారివి. ఎవరి ఆత్మ సత్యములు వారివి. ఆచారములెంచి మనుష్యులను కించపర చుట అవివేకము" అని ఎలుగెత్తి పాడినది. 'నౌకాభంగం' 'సెలవలకి' మొదలైన నవలలో స్త్రీ ఔన్నత్యాన్ని చాటాడు ఠాగుర్.

రవీంద్రుని వలె జాషువా కూడా స్త్రీ విద్యను ప్రోత్సహించి, స్త్రీ ఔన్నత్యాన్ని అనేక రచనల ద్వారా చాటాడు. జాషువా భారతీయ మహిళల నుద్దేశించి—

"అమ్మా! భారతనారి! నీ కడుపులో నావిర్భ
వించెన్, నీ
యొమ్మెల్ బిడ్డ సుఖించు ప్రపంచ
మెంతెన్నాళ్ళు సేవించి తా
ఇమ్మున్ వ్యర్థము సేసుకొందువు! క్రూర
స్వార్థ ధర్మాలలో
గమ్మత్తున్ బంధించి స్త్రీ జగము దుఃఖించు
స్వీకారంవుమా!

ఆ ప్రత్యేకత మేలుకొలుపు గానాలతో ఉద్బోధపరిచాడు. స్త్రీ స్వాతంత్ర్య ప్రబోధకాలలో 'పథానం', "మేలుకొలుపు", 'సేవీనెంత', 'కంపిని' అన్నవి వాటిలో ముఖ్యమైనవి. రవీంద్రుని వలె జాషువా మాతృమూర్తి లేని లోటును అనుభవించలేదు. అయితే పుట్టుకతోనే సాంఘిక దురన్యాయాలకు లోనైనాడు. ఠాగూర్ పుట్టుకతో గౌరవప్రదమైన స్థితిలో పెరిగి దురన్యాయాలకు లోను కాలేదు.

అనాది సమాజంలో స్త్రీ సమస్యలతో పాటు హైందవ సంప్రదాయంలోని మూఢనమ్మకాలైన విగ్రహారాధన, జంతు నరబలులు కామికుల పై చిన్నచూపు, అస్పృశ్యత మొదలైన దురాచారాలను ఠాగూర్, జాషువాలు తీవ్రంగా ఖండించారు. ఒకరు ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ మరొకరు అంటరానికులంగా చెలామణి అయిన దళితజాతికి చెందినవారైనప్పటికీ, ఇరువురు సమదృష్టితో సామాజిక జాడ్యాలను ఎదుర్కొన్నారు.

హైందవ సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలకు ఆనాటి ప్రజలు బలవుతుంటే ఏ విధంగా ఒంటరివారు ప్రజా రవీంద్రుని హృదయం ఎలాగా స్పందించిందో. ఆయన రచనలను పరిశీలిస్తే తెలియ తెల్లమౌతుంది. విగ్రహారాధనను నిరసిస్తూ 'భజనలు పూజలు స్తోత్రోచ్చారణలు, భజనసాధనాలు, ప్రార్థనలు జపాలను. ఎవరికోసం ఆరాధిస్తున్నావు. ఈ గుడిలో తలుపులు బిగించుకొని చీకట్లో మూలమూల ఎక్కడ కెరలి దేవుడు నీ ముందు లేడని తెలుసుకో...శ్రీ ధ్యాన సమాధి పెట్టి దేహాల ఇల పెట్టు... స్వామి సాంగత్యం కావాలంటే నువ్వు ఆ సన్నిధిని నింపుకోవాలంటే చెమట ఓడ్చి కష్టించు; అని రవీంద్రుడు తన

గీతాంజలిలో పేర్కొంటాడు

జాషువా కూడా రవీంద్రుడివలె విగ్రహారాధనలను, నోరులేని జంతువులకు బలియివ్వటాన్ని నిరసించాడు. వంగదేశంలో రవీంద్రుని పై రాజా రామ్మోహన్‌రాయ్ ప్రభావం ఎంతవరకు వుందో తెలుగు దేశంలో కందుకూరి వీరేశలింగంగారి ప్రభావం అంతగానే జాషువాపై వుందని చెప్పవచ్చు. అందుకే విగ్రహారాధన పేరుతో పుణ్యక్షేత్రాలలో స్వాములకైతే ఎంతైనా వ్యయం చేస్తున్నారని నోరు తెరచి ఆకలి, ఆకలి అని బిచ్చం అడిగితే వాళ్ళని దోషులుగా చిత్రిస్తున్నారని జాషువా ఆవేదన చెందుతాడు.

"గుడిలో నున్న శిలాండపై అనుపు భక్తుల్
సిరుల చూపింతు రో
పడినట్లెంచి ప్రసాదముల్ గుడిచి లాత్వా
ర్థ్యంబులన్ విచ్చుమె
త్తెడు కంకాళ సహస్రమున్ గనరు గద్దింత
ర్నివారింతు రో
ద్పశగా దొమ్మలు లేని వాదవములావా శక్తి
హీనందవై"

అని రాళ్ళకు దప్పలకు పూజలు చేయడాన్ని ఖండించాడు.

రవీంద్రుడు కూడా ఆనాటి భారతీయుల లోని జడబుద్ధిని పూర్వాచారాలని నిశితంగా విమర్శించాడు. సమాజంలోని కూటికి, గుడ్డకి శ్రమపడే శ్రామికులపై సంస్కరణాభిలాషను పెంపొందించాడు ధనాహంకారంతో మూఢులైన ప్రజలను హెచ్చరించాడు — "అతడు ఎక్కడ వున్నాడో చూడు రైతు రాతి నేలను దున్నుతూవున్న చోట — రోడ్లువేసే పనివాడు రాళ్ళు కొడుతూ వున్నచోట — అతడు వున్నాడు అతని దుస్తులు కూడా వారి దుస్తులవలెనే దుమ్ముకొట్టుకుని ఉన్నవి" అని అన్నాడు. 'అడియాసలు', 'నైవేద్యం' మొదలైన గేయ సంపుటాలలోనూ, 'దేశోద్ధారణ' వంటి కృతులలోనూ ఆనాటి సమాజాన్ని దేశించి రాయటం జరిగింది.

జాషువా కూడా శ్రామికులపై నిరుపేదలపై అనేక రచనలు చేయడం జరిగింది. పేదలపై మతాలు, వర్గాలు ఏ విధంగా వత్తిడిని కల్గించాయో జాషువా 'అనాథ' అనే ఖండకావ్యంలో పేర్కొన్నాడు — కష్టాలలో వున్న సోదర మానవుని చూచి ఒక కన్నీటి బొట్టును రాల్చడమే మానవత్వమనీ, అన్ని మతాలు ఉద్ఘోషిస్తున్నవి. అదే పరమ ధర్మమని ఎలుగెత్తి చాటుతున్నాయి. మాధవసేవకన్నా మానవసేవే సర్వోత్కృష్టమన్న భావాన్ని 'అనాథ' ఖండకృతిలో ప్రతిపాదించాడు. ఆ జీవకారుణ్యమే ఈ ఖండకావ్యానికి ప్రాతిపదిక "పరుల దుర్గతులకు గుండె గరిగి పగచు సహృదయుం వీక్షణాంచలము నందు బుట్టుచుండును కన్నీటిబొట్టుకొకటి. పేదే భగవంతుడని సంకయింతువేని? అని కష్టాలలో వున్న మానవులు అనుకోవడమే మానవత్వమని చాటాడు జాషువా. మరియు 'భాష్పసందేశం,' సమదృష్టి, 'ధర్మకిరీటం' మొదలైన ఖండికలలో శ్రామిక దృష్టిని ఆకర్షించి, ఆర్థికదోపిడి వ్యవస్థనూ వర్గ విద్వేషాన్నీ, అగ్రకుల అహంకారాన్ని ఖండిస్తూ రచించాడు.

ఠాగూర్ 'విశ్వభారతి' ని స్థాపించి సర్వ మానవులను ప్రేమించి విశ్వకవి అయ్యాడు. అనాడు హైందవ సమాజంలో పేరుకుపోయిన 'అస్పృశ్యత' ను ఖండించి, సర్వమానవ సమానత్వాన్ని చాటాడు. జాతిబలులను, నరబలులను ఖండించాడు. తను రచించిన 'గోరా' నవలలో

అస్పృశ్యతను, కుల, వర్ణ వ్యవస్థను, మూఢాచారాలను నిరసించాడు. 'మాతా! ఓ మాతా! నేను నిన్నీనాటికి గుర్తించితిని. నీకు కులములేదు, నీ దృష్టిలో ఉచ్చ నీచాలు లేవు, నీలో ద్వేషం లేదు, నీవు మాకు పక్షములు కూర్చు దేవతవు. నీవే మా భారత మాతవు, అని సంఘీ భావంతో, సామరస్యంతో అందరు కలసి మెలసి జీవించాలనే సందేశాన్ని గోరా చేత తెలియ పర్చాడు రవీంద్రుడు. కాబట్టి సమాజంలో అస్పృశ్యతలకూ అవమానతలకూ తావు లేదని రవీంద్రుడు ఉపదేశించాడు.

జాషువా కూడా—

''ఇట నస్పృశ్యత సంచరించుటకు దారేలేదు
విశ్వంభరా
నట నందున్ సబళించి గర్భమున విన్యా
సంబు గావించి, యు
త్కటపుం బెబ్బులి తోడ మేక నొక
ప్రక్కన్ జేర్చి జోకొట్టి యూ
ఱట గల్పించ నభేద భావమును, ధర్మం
బిందు గారాదెడిన్

అని 'స్మశానవాటిక' అనే ఖండికలో పేర్కొన్నాడు. స్మశానంలో అస్పృశ్యతకు హెచ్చుతగ్గులకి తావులేదని అనాటి సామాజిక వ్యవస్థను హెచ్చరించాడు. జాషువా కూడా జంతుబలులను, నరబలులను ఖండించాడు. 'గబ్బిలం' స్మశాన వాటిక ఆ వేదన 'ఆత్మస్తుతి', 'సంస్కృతి' మొదలైన వాటిలో సమాజంలోని అస్పృశ్యతను జంతు నరబలులను హెచ్చుతగ్గులను ఖండించి సమసమాజ నిర్మాణానికి పునాది వేశాడు.

ఇరువురు కవులు సామాజిక స్పృహ కలిగి అనాటి భారతీయ సమాజంలోని కరుడుగట్టిన స్త్రీల సమస్యలను, మూఢాచారాలను ఎదుర్కొని స్త్రీజాతిని వెన్ను తట్టి నిద్రలేపి, 'తల్లిపాలుతాగి తల్లి రొమ్ము కాటేసే' మగవాని అహంకారాన్ని అణచివేయమని ప్రభోదించారు. అదే విధంగా సమాజంలో పాతుకుపోయిన అస్పృశ్యత, విగ్రహారాధన, జంతు, నరబలులూ మొదలైన దురాచారాలను ఉద్యమ స్థాయిలో ఖండించారు. ఈ విధంగా ఇరువురు కవులు తమతమ కవితా వ్యక్తీకరణాలతో సమాజాన్ని, సమాజంలో నివసించే మానవ జాతిని అభ్యుదయ పథంలో నడిపించి కవితాప్రపంచంలో సూర్య చంద్రులుగా వెలుగొందినారు. సాహిత్యం ద్వారా సమాజసేవకు విశేషకృషి సల్పిన మహనీయులలో రా.ఠాగూర్, జాషువాలు అగ్రగణ్యులని చెప్పవచ్చు.

చేమకూర ప్రతి పద్య చమత్కృతి

— డా॥ కె.బి. రాజేంద్రప్రసాద్

తెలుగు సాహిత్యం అనగానే నన్నయ్య-నన్నయ్య అనగానే ఆతని అక్షర రమ్యత, తిక్కన శిల్పం, ఎఱ్ఱన సూక్తి వైచిత్రి, అల్లసాని అల్లిక జిగిబిగి, ముక్కు తిమ్మన ముద్దు పల్కు, తెనాలి రాముని పదగుంభనాలు, శ్రీనాథుని శృంగారం, పోతన మందార మకరందాలు, అలాగే చేమకూర చమత్కారాలు, తెలుగు సాహితీపరులకు జ్ఞాపకం రాక మానవు.

ప్రబంధయుగం అనంతరం అనగా స్వర్ణయుగం అనదగ్గ శ్రీకృష్ణ దేవరాయల పాలన తర్వాత క్రీ. శ. 1565లో తళ్లికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం పతనం చెంది, మధుర తంజావూరు, పుదుక్కోట మొదలగు రాజ్యాలు వెలిశాయి. కవి పండిత గాయకులు దక్షిణాది ప్రభువుల ఆశ్రయం పొందారు.

అట్టి వారిలో తంజావూరు నేలిన రఘునాథ రాయలు శ్రీకృష్ణ దేవరాయల వలెనే తాను స్వయముగా కవి నాయకుడే కాక కళల యందు ఆరితేరిన వాడు కావడం వల్ల ఎందరో కవి పండితులను కళాకారులను పోషించాడు.

అట్టి మహారాజు ఆస్థానంలో వెలిగిన కవి పుంగవుడు ప్రబంధకవిగా ప్రసిద్ధిపొందిన చేమకూర వెంకటకవిరాజు మధుర కవిత్వం చెప్ప నేర్చిన కవిశేఖరుడు, సారంగధర చరిత్ర, విజయ విలాసము తన ఏలికయైన రఘునాథ భూపాలునకే అంకితమిచ్చెను.

"ఏగతి రచించిన సమ కాలము వారు మెచ్చరే" అని మొదట బాధపడ్డాడు. అయితే ఆయన వ్రాసిన విజయ విలాసమును రసిక రాజులు ఎందరో మెచ్చుకొన్నారు, ఆనందించారు. చేమకూర కీర్తి ప్రతిష్ఠలకు మూలమైనది విజయ విలాస కావ్యము.

ఇందు అర్జునుడు (విజయుడు) తీర్థయాత్రలు చేయుచూ ఉలూచి, చిత్రాంగద, సుభద్రలను వివాహమాడిన వృత్తాంతము ఎంతో మనోహరముగా వర్ణించబడినది. ఈ కవి శైలి అమృతోపమానమై అలరారెను, దీర్ఘసంస్కృతశైలిని విడిచి కోమలమైన, తత్సమ, అచ్చిక పదములతో, మృదు మధురంగా రమణీయంగా లోకవ్యవహారములను, మేనరికపు వివాహములను, తెలుగు వారి ఆచారములను, పలుకుబడులను లోకోక్తులను సామెతలను సందర్భాను సారముగా, ఎంతో హృదయంగమంగా వాడి కావ్య సౌందర్యమును ఇనుమడింప జేశాడు.

ఇతని ప్రతిపద్యము చమత్కారముతో రాణించును. ఇతని రమణీయమైన స్వభావమునకు పట్టుగొమ్మగా భాసించుచు ఈ కావ్య గుణములను గుర్తించి స్వయముగా రఘునాథ రాయలే ఇట్లనెను.

ప్రతి పద్యమందు జమత్కృతి గలుగ
జెప్పనేర్తు వెల్లెడ జెటకా
కృతి విజయవిలాసముగా క్షితిలో నీమార్గ
మెఱిగిన్ రామ సుధీ. అని

ప్రశంసించెను. నీవు చెప్పిన యది
... మేలంగా సభా
మండపమంతా వ్యాపించి ... సంతోష
పెట్టుచుండగ, మరియు

... సూక్తి వైచిత్రిబలు నీసొమ్ములు
... ప్రసాదించి జగమెరుగన్.

అని మెచ్చుకొని హస్తకంకణమును స్వయముగా చేతికి అలంకరించి

"రాజ్యము నను మాధి కేమంతి వాడి కేది
సుధా మధురోక్తుల నాదరించి మంజుల వార్త
భూషణాంబరదుల" అని కవితర గాధ వాహ
నోత్కారముచిత్తి సత్కారము గావించెను.

పెక్కేల కృతికై ప్రతి పద్యమునందు జాతియు
వార్తయున్ జమ
త్కారము నర్థగౌరవము గల్గ ననేక కృతుల్
ప్రసన్నం గం
భీరగతిన్ రచించు మహిమం చిన నీ సత
కృత్యెల్ల
యా రఘునాధ భూప రసికాగ్రణికిన్ జెవి
సోక జెప్పగాన్.

తన విజయవిలాసము రఘునాథ రాయలకంకిత మిచ్చి తన భక్తి విశ్వాసాలను ప్రకటించుకొన్నాడు.

రఘునాథరాయలు కోరిన విధముగానే" కవిత విశ్రాంతము విప్పినట్టు" కర్పూరము పరిమళించునట్లు గుబాళించాలన్న రాజు కోరిక మేరకు ప్రతి పద్యంలో చమత్కృతి ద్వారా సహృదయులను రసానందంలో ముంచితేల్చాడు. ఇతని కావ్యంలో ప్రసన్నత కోమలత్వము తొణికిసలాడుచుండును. రసోపగుంఫిత పదవాసనలతో మనోహరంగా ఒప్పారుచుండును.

చేమకూర కవితలో మరో విశిష్టమైన గుణం ఔచిత్యపోషణ పాత్రల నిరూపణలోను కథాకథనంలోను ఒక్కరీతిగా హృదయానందకరంగా కన్పడుతుంది

ఇతని కవిత్వంలో ప్రతిపద్యంలో జాతి వార్త చమత్కారము అర్థగౌరవంతో పాటు రసపుష్టి గలిగి ప్రసన్న గంభీరముగా సహృదయానంద రంజకముగా ఉంటుంది. శ్లేష యమకానుప్రాసాలంకారాలతో కవితాకన్యను అలంకరించి తళుకుబెళుకులతో కాక బంగారుకాంతులతో విజయవిలాసమును తీర్చిదిద్దెను.

అసమానమైన ప్రతిభతో శిల్పనైపుణ్యం, ధ్వనివర్ణనతో పలువురు కవులచేత రాజులచేత సాహిత్యాభిమానులచేత ప్రశంసింపబడుతున్నాడనడంలో అతిశయోక్తి ఎంతమాత్రము లేదు.

"విజయ విలాసము నెన్నతరమే. అన్నట్టు అందులో చమత్కారాలెన్నో తారకలవలె తళుక్కుమంటాయి. కథా ప్రారంభంలో పురవర్ణన చేస్తు "ఇంద్రప్రస్థపురంబు భాసిల్లు రమాహేల శకా వాసమై'' నదిగా వర్ణిస్తాడు అంటే సంపదకు (లక్ష్మికి) విలాసానికి (పార్వతికి) విద్యకు (సరస్వతికి) నిలయమై ఒప్పారుతుండేదట.

ఆ నగరంలోని భవనాలు ఆకాశమంత ఎత్తుండి తెల్లగా ప్రకాశించుటను కవి ఎలా చమత్కరించాడో

''పున్నమ రేల దత్పురము పొంతనె పోఁ శిఖ
రాళి దాఁకి వి
చ్ఛిన్న గతిన్ సుధారసము చింది పసుం
దిగవాఱ నంత నుం
డిన్నెల నన్నగల్లునది నిక్కము గాదని రేని
యావహా
ర్యన్నె పసిండి మేడలకుఁ రాఁ బని యే మిసి
సౌధ నామముల్ 1–72

ఆకాశమంటిన ఆ పుర భవన శిఖరాలు, మేడలు. పున్నమి రాత్రులందున చంద్రుడు ఆ పట్టణం పైనుండి వెళ్ళేటప్పుడు లమను తాకి గుచ్చుకొని చిదుగడం వల్ల ఆ చంద్రునిలోని సుధారసము ఒలికి మేడల మీదకి దిగ జారగా, అంతకు ముందు పదహారు వన్నెల బంగారంలా మెరిసే ఆ భవనాలన్ని చంద్రుడి నుండి సుధ (సున్నము) దిగజారడంవల్ల తెల్లగా ప్రకాశిస్తున్నాయట లేకపోతే ఈ భవనాలను సౌధములని ఎవరు పిలిచేవారు? సుధతో ప్రకాశించినందున సౌధములు (సున్నముతో నిర్మించినవి) అని పేరును సార్థకం చేసుకొన్నాయి. అంతే కాక ఆ మేడలు చంద్రుణ్ణి తాకేటంత ఎత్తు గల్గి ఉన్నాయని కవి చమత్కారము ఆ ఇంద్రప్రస్థపురం లోని పూలమ్మే వారి దగ్గరికి వచ్చి 'సరసమాడే రసికులకు జరిగిన సన్నివేశం.

''హెచ్చినపు గానుకల్ వెల నెపాన
నెగాడిగఁ జూచ'' నేర్పులా
రాండని దండ మీద గొనరం దొరకొంటిరి,
మంచి సామునే
హా, యటులైనచో నన సరాల్ దరమే కిప్పు
డంచు నవ్వరిన్
దాయడు రూఁ క్షమ్ముడుపు చందువ మాటలం
బుష్పలావికల్ 1–79

పుష్పలావికల వర్ణనలో ఎంతో చమత్కరించాడు కవి శ్లేషలో 1) పూవులు బేరమునకు సంబంధించిన ఒక అర్థం 2) సరసాలకు సంబంధించిన మరో అర్థం.

1) పూవులకు సంబంధించినంత వరకు:—

మంచి వయసులో ఉన్న నాయకులు వారు కొనబోయే పూలదండలు... ఇంకా వేసే నెపం పెట్టి వెల తగ్గించమని, కొందరు ఇంకో దండ ఇవ్వమని కొందరికొందరు బేరం చేస్తుంటే, పూలదండలు అమ్మే యువతులు మీరు ఏరి ఏరి అన్ని మంచివే తీసికొన్నారు. ఇక మిగిలిన వాటికి సరియైన వెల వస్తుందా? మళ్ళీ బొమ్మలాడుతూ పూలు కొన్నారు. మంచి ప్రభువులైతే మేం.. (ఇక మేం బ్రతికినట్టే) మిరపకాయల్లా చేసుకొంటారు ఇవి చాలా చౌకగా వచ్చినట్లు కాదా! అని చెప్తూ ఆ పురంలోని నరసులకు చేరువైన మాటలతో సమాధానమిస్తూ, సమ్మోహనాకారాలైన పూవులమ్ముతుంటారు పుష్పలావికలు దక్షిణాదివారు సరసులు కదా! సరసం వారికి చౌకేమో.

2). ఇక సరసాలకు సంబంధించిన అర్థంలో:—

నవయువకులైన విటనాయకులు వెల నెపాన ఎంత వరకు (స్తనాలు) ఇవ్వాలో తెలుసు కొంటున్నట్లు నటిస్తూ ఎగుడు దిగుడు వాళ్ళలాగ ఆ యువతులను ఎగాదిగా పాదాల పర్యంతం చూస్తూ ఉంటే, 'ఇదేనా మీ నేర్పు ఇదేనా! మీ గడుసుదనము. కౌగిలి (కైదండ) నెల

విషయమే. ఇంత చేకమాదటానికి పూనుకొన్నారు. మంచి మణిసామునే సుమండీ! అనే చమత్కారమైన మాటలతో కామోద్దీపన కల్గించే మన్మథుని బాణాలైన పూవులను అమ్ముతుంటారు. ఎంత చమత్కారమో! కవిగారు. మంచి సరసులే గాబోలు–

"అంతేకాక అప్పటి వేశ్యలు–విటులు

సీ. "అతి వినోదముగాగ రతుల మెప్పించు నీ:
పచ్చల కడియాల పద్మగంధి
చక్కెరమోవిచ్చి సవుల దేలించు సీమంత్రాలి
కమ్మల మోహనాంగి
తృణముగా లోజేయు నెంతటివానిని నీలాల
ముంగర నీలవేణి:....... 1-81

ఎంతో వినోదంగా రతులలో మెప్పించి చక్కెర మోవిచ్చి స్వర్గసుఖాల నందించు ఆ పురి వేశ్యలు ఎంతనెఱజాణలో! ఇనవత్సరాల్ కట్టిన ముని ముచ్చులనైన ఒక్క క్షణంలో వశం చేసుకొని వారిని తృణప్రాయం గడ్డిపోచనిలా జేయు మోహనాంగులు ఆ పురి వారకాంతలు.

విశేషమేమంటే:- మంచి జాతి నీలమునకు తృణగ్రాహి అనగా గడ్డిపోచను ఆకర్షించే గుణం ఉంటుందని రత్నశాస్త్రం చెబుతుంది.

"కావ్యనాయకుని గుణాలను వర్ణిస్తు"

"అతని నుతింప శక్యమే. జయంతుని
తమ్ముడు సోయగమ్మునన్
ఖగ కులాధిపధ్వజుని ప్రాణ సఖుండు
కృపాహారసమ్మునన్
క్షితి ధర కన్యకాధిపతికిన్ ప్రతిజోడు
సమిజ్జయమ్మునం
దతని కలండె సాటి చతురబ్ధి పరీత మహీ
తలమ్మునన్ 1–93

అర్జునుని పొగడడం ఎవరికైనా తరమా! అను భావం అందులో ఉన్నది. జయంతుని తమ్ముని వంటివాడు (నిజమునకు తమ్ముడే ఇతడు ఇంద్రునికి కుంతికి పుట్టినవాడు గదా) ఇంక చక్కని చమత్కృతి.

దయా రసానికి విష్ణువు ప్రసిద్ధి (కృష్ణుడికి అర్జునుడు ప్రాణసఖుడే). యుద్ధభూమిలో ఈశ్వరునైన ఎదిరించగల వీరుడు (నిజంగా ఎదిరించిన వాడే) ఈ భూమండలంలో అతనికి అతడే సాటి. ఈ కావ్య నాయకుడైన అర్జునుని గుణాలను వర్ణిస్తు అతని గొప్పతనాన్ని కీర్తిస్తున్నాడు. నాయకుడు ధీరోదాత్తుడై ఉండవలెను గదా! ఎక్కడైన విజయుడే (సరసంలోను విరసంలోను) మన విజయుడు, అంగీకరించక తప్పదు. అతనినుతింప శక్యమే అన్న మాటలు ఎంతో అర్థ గౌరవాన్ని సంపాదింపజేస్తాయి. అతివీర పరాక్రమవిక్రముడు అర్జునుడు అతని కదన పాండిత్యము.

"పారంజూచిన పరసేన పాఱజూచు
వింటి కొరగిన త్రిపురారి వింటి కొరగు
వేయు నేటికి నవ పాండవేయు సాటి
వీరు లిల లేడు ప్రతి రఘు వీరుడొకడె!
1–94

యుద్ధరంగంలో అర్జునుడు తేరపార జూచినంత మాత్రాన శత్రుసైన్యం పారిపోవడానికి ప్రయత్నిస్తుంది. విల్లు అందుకొనడానికి వంగినంతనే శత్రుసమూహం ప్రాణాలు పైపైనే పైకి స్వర్గానికి పోతాయి. వేయి మాటలేల అతనికి సాటి ఎవరు లేరు. ఒక శ్రీరామ చంద్రుడు తప్ప.

నాయకుని గొప్పలే ఇవి అయితే నాయిక మాత్రం తక్కువా?

''అయ్యారే; చెలు వెక్కడ
నయ్యారే గెలువ జాల నంగజు నారిన్
వెయ్యారులలో సరిలే
రయ్యా రుచిరాంగ రుచుల నయ్యంగనకున్.
1–103

ఓహోహో ఆ సుభద్ర యంద మెక్కడ, తక్కిన కాంతల అంద మెక్కడ ఆ సుభద్ర నూగారే మన్మథుని యొక్క అల్లెత్రాటిని (తుమ్మెదల పంక్తిని) గెలువగలదు. మన్మథుని భార్య రతీదేవిని గెలువ జాలును. ఆమె నూగారే రతీదేవిని గెలువడానికి చాలు అనికవి నిరూపించాడు, రుచులన్ మనోహరములైన శరీరమునందు గల అంద ములతో ఆ సుభద్రకు సమానము అయిన అంద గత్తెలు వేలకొలది కాంతలలో ఎవ్వరూ లేరయ్యా

అర్జునుణ్ని గంగాతీరాన తదేకంగా చూస్తున్నప్పుడు మన్మథుడు ఆమెపై దాడి చేశాడు. చూడండి!

''ఏణాక్షి నపుడు వెద సిం
గాణిం గొని యలరు దూపుగమి జక్కగయే
బాణముగా గలిగిన కం
బాణపు దొర పింజ పింజ గా దగ నేసెన్
1–127

కవి చమత్కరిస్తు మన్మథుని విల్లా చెరుకు తీయనిది, బాణములా అలరు తూపులు, పుష్పములు పరిమళములు, బాణాసము చక్కర దాణా తినేది. చిలుక పిజివల్ల ఉలూపికి కూడా కల్గిన కామోద్దీపనం కూడా తీయని వలపు పుట్టిస్తుందని ధ్వని,

అహారాన్ని బట్టి స్వభావం ఉంటుందని ఒక సిద్ధాంతం ఉందికదా. ఈ విషయాన్నే గీతలో 17 అధ్యాయంలోని 8910 శ్లోకంలో ఉపదేశించాడు శ్రీకృష్ణుడు. తీయని అహారం తీసికొన్నప్పుడు తీయని వలపులు పుట్టివా? చిలుక వంటి కన్నులు నాయికకు మరి.

''కమ్మని జాళువా నొరయ(గల్గిన చెక్కుల
చెక్కుల వాడు చొ
క్కమ్మగు జాతి కెంపు నెరగాగొను మోవి
మెఱుంగుల వాడు స
త్యమ్మగు రూపసంపద ధనాధిప సూనుని
ధిక్కరించువా
డమ్మక చెల్ల నాహృదయ మమ్మక చెల్లదు
1–135

అందమగు జాళువా దేశపుమేలిమిబంగారును తిరస్కరించగల చెక్కుళ్ళందము కలవాడు. జాతి కెంపును తిరస్కరించుపెదవికాంతిగల వాడు. రూపసందలో నలకూబరుని ధిక్కరించగలసుందరాంగుడు అయిన ఈ అర్జునునికి ఇవ్వడే ఇక్కడే నాహృదయము అమ్మక పోతే దానిని అమ్మగల ఇటువంటి మంచి సువర్ణావకాశం. మళ్ళీ దొరుకుతుందా, దొరకదు'' అని ఉలూచి తన మనంబున నిర్ణయించు కొన్నదనడంలో ఆశ్చర్యం లేదు గదా: (సప్లైని బట్టి డిమాండు ఉంటుంది గదా)

విశేషము :–

రాయి నల్లగా ఉంటుంది. బంగారాన్ని ఒరిపిడి బట్టి రాయి నిగనిగలాడుతూ ఉంటుంది. చొక్కమైన బంగారం యొక్క వన్నె ఈ రాయి

పై రాస్తే గాని తెలియదు. అందుకే కవిగారు ఉలూచి చెక్కిళ్లనే బంగారానికి తీయదన మాపాదించారు. ఈ బంగారం ఒరసి పరీక్ష చేయ దగినదే.

అందంలో నలకూబరునైన ధిక్కరించువాడు కాక పోతే ముగ్గురు నాయికలను ముద్దుల వలపు చేత వరించగల్గేవాడా!

ఉలూచి తన హృదయమనే రత్నాభరణాన్ని అమ్మదలచుకుంది. అందుకే బంగారు పరీక్షకుడు (షరాబు) వన్నె కట్టాలి. ఆ తర్వాత రత్న పరీక్షకుడు రత్నము వెల నిర్ణయించాలి. ఆ తర్వాత ఇంత ఎక్కువ ఖరీదు ఇవ్వగల ధనికుడు కూడా ఉండాలి ఈ మూడు గుణాలు అర్జునుడిలో ఉన్నాయని గ్రహించి తాను ఇటువంటి అవకాశం మళ్ళీ వస్తుందో లేదో అని తలచి అప్పుడే అక్కడే అతనికే అమ్మాలని ఉలూచి భావించినది.

ఆనాడు స్వయంవరంలో మత్స్య యంత్రాన్ని పడగొట్టి ద్రౌపది నేలుకొన్నట్టి నీవు ఈనాడు మన్మథుని ధ్వజమైన మత్స్యాన్ని సులభంగా భగ్నం చేసిన ఓ పిల్లా వంచదానకన్న తీయనైన మాటలతో నన్ను భార్యగా ఏలుకొమ్మని అనడంలో ఎంతో న్యాయం ఉంది ఉలూచికి.

"తనకుం గౌగిలి యీ వొకప్పుడును నాథా
నీ కరస్పర్శనం
బున గిల్గింతలె యంచు బద్మిని కరాం
భోజంబునన్ మందమం
ద నట ద్వాయు చలద్గరాంగుళులు గన్పట్టగ
నవ్వెల్గు రా
యని రారాయని పిల్చెనాఁ దగె ద్విరేఫా
త్యంత దీర్ఘ ధ్వనుల్. 1–204.

అర్జునుడు తాను దూరంనుండే చిత్రాంగదను చూచాడు. కాని ఆలింగనాది కార్యములకు నోచుకోలేదు. ఆ స్థితిలో సూర్యుడు కూడా ఉన్నాడు. నాయిక పద్మినీకాంత. పద్మిని అనే హస్తంతో మిక్కిలి మందముగా వీచే గాలికి కదులుతున్న రేకులనే వ్రేళ్ళతో కన్పడగ ఆ వెల్గురాయుని సూర్యుని "రారా" అని పిలుస్తుందా! అన్నట్టు తుమ్మెదల యొక్క దీర్ఘమైన ధ్వనులు ఒప్పుచున్నవి.

ప్రఫుల్లనవాంబుజ ప్రసన్న ముఖుడై మలయ ధ్వజ మహారాజుకు చిత్రాంగద తండ్రికి తమ వార్తను తెలియజేయమని విశారదుని ద్వారా చెప్పి పంపును.

"కమలహితునకు మామ రాగమన వార్తఁ
దెలుపుమనుచు విశారదు బిలిచి పనిచె.

అర్జునుడు విశారదునితో చెప్పిన మాటలే చాలా చమత్కారంగా ఉన్నాయి. "మామ రాగమన వార్త (నేను వచ్చానన్న సమాచారము) తెల్పుమన్నాడు. అసలు తన మదిలోని భావం (వివాహ విషయం) చమత్కరించి చెప్పి పంపాడు. అని విడదీస్తే మామ + రాగ + మనవార్త తెలుపుము అని విశ్లేషిస్తే "మామ ఆయేటట్టుగా మన వార్త (నా సంగతి, వంశము గొప్పతనం) చెప్పమన్నాడు. "మామ అయ్యేటట్లుగా మనవార్త (నా సంగతి, వంశము గొప్పతనం) చెప్పమన్నాడు. గడుసరి చేమకూరి. శ్లేష విశ్లేషిస్తే అర్థం అంతరార్థం బయటపడుతుంది కదా! "చేమకూరి శ్లేష తమంత తామె పూమొగ్గల వలె విడును" అన్న వేదం వారి మాటలు సార్థకమైనవని అనుకొంటాను.

సౌభద్ర తీర్థంలో మునిగిన వారందరు మొసలినోట బడి [మోక్షానికి] చనిపోతారని ప్రసిద్ధి. అందుకే అర్జునుని కూడా వారించారు అక్కడి మునులు, ఆయన పరాక్రమం తెలియక. అందుకే అర్జునుడు ముసిముసి నవ్వు నవ్వుకున్నాడట: ఇట తీర్థంలో మునిగితే పుణ్యం వస్తుందని పోయిన వాళ్లను మొసలినోటబడి చచ్చి స్వర్గానికి వెళ్లేవారని చమత్కారం.

ఈ బాల మోమునకు నా జాబిల్లికి నెంత
దవ్వు సరివచ్చునకో,
ఈబిడ చనుగవకొక మెట్టా బంగారు గుట్టు
తక్కువో నెంచంగన్ 2-48

ఈమె ముఖానికి ఆకాశంలోని చంద్రుడికి చాలా దూరం. ఈమె ముఖమెక్కడా ఆ చంద్రుడెక్కడ (హస్తిమశకాంతరము) కావున సమానం కాగలడా? చాలా దూరం కాబట్టి దగ్గరకువచ్చి ప్రక్కన సరిగా నిలువగలడా? నిలువలేడు. అనగా చంద్రుడు సరికాడు అన్నమాట కొంతవరకు సరి వస్తాడన్న, ఎంతవరకు, ఎన్నోవంతు ఎన్నో శాతం సరిపోతాడన్నది కూడా సందేహమే. ఇక...

ఈమె స్తనద్వయానికి మేరు శిఖరం కూడా సరికాదట తక్కువే, లెక్కబెడితే ఒక్కమెట్టుతక్కువే అని కవి తన గడుసుదనాన్ని ప్రదర్శించాడు. కవులు గోరంతలు కొండంతలు చేయగల సమర్థులు గదా!

సుభద్రను వర్ణిస్తు 2వ ఆశ్వాసం—108 పద్యం చివరి రెండు పాదాలు

''పుత్తడి బొమ్మ చన్నుంగవ పోలిక
వాలిక గండు మీల క్రీ,
బిత్తరి ముద్దు నెమ్మొగము పిన్నతు
పున్నమ చందమామకున్ 2-108

ఈ బంగారు బొమ్మ యొక్క కన్నుగవ నిక్కపైన జడెప చేపలకు పోలిక. ఈమె యొక్క ముఖము పూర్ణ చంద్రునికి పోలిక అని కవి చమత్కారం.

''కపట సన్యాసి దొంగ జపం వర్ణిస్తూ''

చేసె జప మతడు కడు విశ్వాసము చెలి
చూపు చేపలపై నిగుడన్
''జేసిన యా జపమున్ మఱి వేసిన యది గాల
మనుట వృథ గాకుండన్. 2-135

పై పద్యాన్ని నిజం చేస్తు అర్జునుడు తపస్సు చేస్తున్నాడు. కాని సుభద్ర చూపులనే చేపల మీద మిక్కిలి శ్రద్ధ ఉండేలాగ తన జపాన్ని కొనసాగిస్తున్నాడు, కవి లోకోక్తిని ఎంత రమణీయంగా మనోహరంగా చెప్పినాడో ఈ పద్యంలో! ఈ తపస్సంతా ఆ చేపల కొరకే గా

వెలది కెమ్మోవి గని జపాపుష్పమని కెం
దరుణి లే గౌను గని హరిస్మరణ మఱచె
గడపు యోగనేల? వేసమొక్కటియు తక్క
మఱచె నన్నియు నా కృత్రిమ త్రిదండి 2-148

ఆ కపట సన్యాసి అర్జునుడు సుభద్రయొక్క ఎఱ్ఱని పెదవులను జూచి జపం చేసేటప్పుడు మాల త్రిప్పడం మరచిపోయాడు. జపాపుష్పం = ఎఱ్ఱని దాసాని పుష్పం ఆమె సన్న లేత నడుమును గని (హరి యనగా సింహం. సింహంవంటి నడుము గలది: హరిమధ్య) విష్ణువును ధ్యానించడము (హరి = విష్ణువు) మరచిపోయాడు. ఇక ఇతర విషయాలను గురించి వేరే చెప్పనవసరంలేదు. ఒక్క సన్యాసివేషం తప్ప అన్ని మరిచాడని చమత్కృతి— ఆహా మన్మథుడెంత యుపకారి జగతికి:—

కోప మును నాశి జెకిరించి కూర్చు నేర్పుఁ
కూడ కుసుమాస్త్రుఁ డమి గొల్చిఁ కూర్పునేర్పు
కొమ్మలకు మరలకుఁ పెండ్లి కూర్పునేర్పు
జగతికి వెంకపి యుపకారి కంజసారి.

2-203

వయస్సులో ఉన్న స్త్రీ పురుషులందరికీ పరస్పరం మదనోద్దీపనం (కల్గించడము ఎలాంటి కేసు లేకుండానే) అతని నేర్పరి తనమే గదా? అందుకే ఆయన ఉపకారానికి మనమెంతో ఋణపడి యున్నాము. కదా? ఆ ఋణం తీర్చరానిది కదా: ప్రణయంలో కలహించుకొన్న వారిని కూడా తన బాణాల నుపయోగించకుండా కోపమును మాన్పించి ప్రేమను పుట్టేలా చేయగలడు. మేము పరస్పరం కలియము అని ప్రతిజ్ఞించుకొన్న ఏకముఖం పెడ ముఖంగా ఉన్న స్త్రీ పురుషులను కూడా తన పంచ బాణాలుపయోగించి మోహం కల్గించి ఒకరినొకరిని కలిపి ఒకటిగా కూర్చగలడు: ఆట్టిశక్తి అతడికి ఎంతో ఉంది. జగతిలో ఇంత గొప్పమేలు చేసే వాడు, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఇన్ని పనులు చేసే ఆ నవమన్మధునికి మనం ఏంచెల్లించి ఋణం తీర్చుకోగలమో ఆలోచించండి. జగతికి ఆయన ఉపకారం మరువలేనిది. మరువలేనిది, మరువరానిదికాదా? మన్మథుడు చేసిన ఉపకారానికి

"కృష్ణ కృష్ణా: యటంచు నాకీరవాణి
రామ రామా: యటంచు నారాజసుతుడు-

3-25

ఇద్దరు పలవరిస్తున్నారు. ఆమె సుభద్ర ఆపద లో ఉన్న వాడవలెనే కృష్ణ కృష్ణా (అర్జునునకు ఏకాదశనామం కృష్ణ) అని "అని ఇక్కడ అర్జునుడు రామ రామా యనడంలో గలఅంతరార్థం (రమ) శ్రీ (శ్రీసుభద్రయే గదా) ధ్వనిస్తుంది విరహంతో కాగిపోయే సుభద్రను ఆమె వదిన సత్యభామ ఏమంటుందో నుడండి:—

"క్రాగియున్నది మిగుల నగంబు నూడ
గలవరించుచున్నది కలదో ఏమో
సోకుడల్లి వన్నానికే చూపకలయు
భామ 'నన్ విదెల్లనా సత్యభామ నగవు

విరహజ్వాలలకు శరీరం అంతా వేడిగా కాగిపోతుంది. ఆమె ఏవేవో పలవరిస్తుంది అప్పుడు వదిన సత్యభామ ఇదేదో గాలి సోకినట్టుగా ఉంది లేక దయ్యం సోకిందో ఏమో? సుభద్రను ఆ నవ్వాసికే (అర్జునునికే) భూతవైద్యం చేయడానికి లేక విరహజ్వరం తగ్గించడానికి అతడే సమర్థుడు కాన అతనికే ఈ భామను చూపించాలని అన్నది సత్య తనలో తాను నవ్వుకుంటూ ఆమెకు తెలుసు ఈ జ్వరం ఎందుకు వచ్చిందో అందుకే ఆ నవ్వు

మరి, మంత్రాలకు చింతలూడునా? ఎక్కడైన జగ తిలోన

"మంచిమగడు వలపుకం(గోరుచు
నుండ
మంచి మగడు గల్గె మఘవ సుతుడు
మన సుభద్ర సుకృత మహిమ యేమనవచ్చు
మనసు భద్రమయ్యె మనకు నెల్ల

అనుకూలుడైనట్టి భర్త దొరకాలని యెన్నో పూజలు చేసి తాపసులను పూజింపగా శ్రేష్ఠుడైన ఇంద్ర కుమారుడే భర్తగా దొరికినాడు. మన సుభద్ర పూర్వ పుణ్యమేమనవచ్చు (ఎంత అదృష్టవంతురాలో) గదా! నేడు మన అందరికి హృదయము కుదుట పడ్డది కదా కోరిన కోర్కెలు తీరిన మనసు భద్ర భద్ర మయ్యె (పదిలమయ్యె) గదా:

"మృగ మదము చెంతఁ గుంకుమరేఖవోలె
నీలమణి పొంతఁ సుమరి పోవ్రేకు వోలె
మేఘము కెలంగటను దీఁగ మెఱుఁగువోలె
నర్జునుని చెంగట సుభద్ర యలరె నపుడు

అర్జునుడు నల్లనివాడు కాబట్టి కస్తూరి పక్కన కుంకుమ రేఖవలే ప్రకాశించుచున్నాడు. మరి ఇంద్రనీలమణి దగ్గర బంగారురేకు వలె మేఘము సమీపాన మెఱపుతీగవలె అర్జునుని చాపున సుభద్ర ప్రకాశించెను ఈ ఉపమానములన్నియు ఎంతో ఔచిత్యమును ప్రకటించుచున్నవి. కవిగారి నైపుణ్య మెట్టిదోకదా! ప్రతిపద్యమునందు ఏదో ఒక అలంకారం చమత్కారం చేమకూరకవికే అలంకారం—

చేమకూర వెంకట కవి ప్రతి పద్యమందు చమత్కారములతో చక్కని బంగారమునకు తావి యబ్బినట్లు ప్రతి పద్యమందు ఒక సౌందర్యమును ప్రదర్శించెను. ఈయన పద్యాలు కళ్ళఎదుట కదిలేఅందం శబ్దసౌందర్యంతోపాటు అర్థసౌందర్యం.దానితోపాటు కదిలే అందాలు కళ్ళ ముందు కదిలి కను విందులు గూరుస్తాయి

ఏది ఏమైనా ఈ ప్రబంధంలో చక్కని చమత్కారాలున్న పద్యాలు ఎక్కువ. చమత్కారములేని పద్యాలను కనలేము. విజయ విలాసము చదివిన సాహితీ ప్రియులకు అడుగడుగున అప్రయత్నంగా ఎన్నో చమత్కారాలు కన్పిస్తాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ కావ్యము చమత్కారములకు భాండాగారము. లెక్కకు మిక్కిలి సాహిత్య సంపద కల్గినది. శబ్దాలకు నుడికారాలకు, లోకోక్తులకు అలంకారాలకు. ధ్వనికి సంబంధించిన రకరకాల చమత్కారాలు ఇందులో ఉన్నాయి. ఆ దృష్టితో చూస్తే చేమకూర వేంకటకవి అనన్య సామాన్య ప్రతిభావంతుడని దృగ్గోచర మవుచు.

విజయ విలాసము ఆంధ్ర సరస్వతికి అపూర్వమైన అలంకారము. మనోహరములైన వర్ణనలతో మనసును మైమరిపింపజేయు చమత్కారములు, మృదు మధురములైన పదములతోడ గంభీరమై పాఠకులను పరవశింపజేసి రసానందంలో ఓలలాడించును.

ఆంధ్రవాఙ్మయమున శబ్దాలంకారాలెక్కువగా వాడి రసభావములకు అద్వితీయముగా పోషించిన వారిద్దరు. వారిలో మొదటివాడు భట్టుమూర్తి. రెండో వాడు చేమకూర వేంకటకవి.

దక్షిణాంధ్ర యుగానికే వెలుగైన మహాకవీంద్రుడు వెంకటకవి. ఆంధ్రుల అదృష్టము వలన ఆయన కావ్యములు అమరములైనవి. ఆంధ్ర సరస్వతికి ఆయన కావ్యములు అమూల్యరత్నాభరణములు. అట్టి మహాకవి ఋణం మనం ఆయన కావ్యాలు చదివి తీర్చుకోవలసినదే—

తెలుగులో అర్థ విపరిణామం ఒక పరిశీలన- 2

డా॥ వి. సిమ్మన్న

(గత సంచిక తరువాయి)

5. వ్యాకరణార్థాలు (Grammatical meanings)

నైఘంటుకార్థం కన్నా భిన్నమైంది వ్యాకరణార్థం. నైఘంటుకార్థాన్ని ఆధారంగా చేసుకొని వ్యాకరణాంశాల సహాయంతో చెప్పే అర్థమే వ్యాకరణార్థం.

ఆయన భార్యకు కొత్త కుర్చీలు కొంది
ఆయన కొత్త భార్య కుర్చీలు కొంది

ఇక్కడ మొదటి వాక్యంలో 'కొత్త' అనేది 'కుర్చీలు'కి విశేషణంగా ఉంటే, రెండో వాక్యంలో 'కొత్త' అనేది భార్యకి విశేషణంగా ఉంది. ఇటువంటి విశేషణ, విశేష్య సంబంధం అనేది వ్యాకరణార్థంలో ఒక రకం మాత్రమే.

వ్యాకరణార్థంలో మూడు రకాలున్నాయి. అవి ఇవి—

1. ప్రత్యేక ప్రయోగ యోగ్యత లేని అవ్యయాలు/ఏ;వాడే ఓ, వాడో ఏదో మొ./ప్రత్యయాలు/బహువచన ప్రత్యయం, విభక్తి ప్రత్యయం, కాల ప్రత్యయం మొ./ వంటి వాటికున్న అర్థం.
2. వాక్యంలో పదబంధాలకి ఉన్న కర్త, కర్మ, విశేషణం మొదలైన వాటి అర్థాలు.
3. నిశ్చాయకం, విధి, ప్రశ్న మొదలైన వాక్య భేదాలకి ఉన్న అర్థాలు

ఒక వాక్యంలో అంగాలుగా ఉన్న పదాల అర్థాల నైఘంటుక వ్యాకరణార్థాలు కలియటం వల్ల ఆ వాక్యార్థం స్ఫురిస్తుంది.

6. పలుకుబడులు (Idiomatic expressions)

పదబంధాల్లో పదాలు ఇచ్చే సాంకేతికార్థానికీ శ్రోత ఆ పదబంధాన్ని విన్నప్పుడు గ్రహించే సామూహికార్థానికీ (Total expression) ఏ మాత్రమూ సంబంధం ఉండదు.

ఉదా.

పొయ్యిలో పిల్లి లేవలేదు. వంట చేయలేదు.

వాళ్లిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది—

తెలుగు లెక్చరర్, స్కూల్ కరెస్పాండెన్స్ కోర్సు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు.

తీవ్రమైన వైరం

వాడు పళ్లి వేగవుతున్నాడు—

పాలిపోయి అనారోగ్యంగా ఉండటం.

ఉప్పుకారం తినని మనిషి — పరమ సాధువు

ఇక్కడ ఏ ఒక్క పదానికో ఉన్న అర్థ విశేషంకాక, మొత్తం వాక్యాన్నంతా లెక్కలోకి తీసుకోవలసి ఉంటుంది. అప్పుడే ఆ వాక్యానికి మంచి అర్థం వస్తుంది.

బహ్వర్థక పదాలు (Polynyms)

కొన్ని పదాలకు తమకు సహజంగా ఉన్న అర్థమేకాక, అర్థాన్ని అనుసరించి అనేక ఛాయార్థాలు పుడతాయి. ఇలాంటి పదాల్ని 'బహ్వర్థక పదాలు' అని అంటారు. వీనినే అనేకార్థకపదాలు అని కూడా అంటారు.

ఉదా:

1. నాటకం: 'నాటకం' అనే పదానికి అసలు సిసలైన అర్థం ప్రదర్శనకు యోగ్యమైన ప్రక్రియ అని. 'నాటకం' అనే పదం నుంచి అనేక ఛాయార్థాలు పుట్టుకొచ్చాయి. వంచన, మోసం, దగా, నిజాన్ని మభ్యపెట్టడం, తగవుపెట్టడం, ఇద్దరిమధ్య ద్వేషం కలిగించడం, నటించడం, నృత్యం మొ॥

11. కమ్మ:

పత్రిక, జాబు, మట్టి, జాడ, తాటిఆకు, తాటాకుమీద వ్రాసిన లేఖ. తాటాకుతో చేసిన కర్ణాభరణం, ఏ లోహంతో చేసిందయినా మొ॥.

8, సారూప్య పదాలు (Homonyms)

వరస్పర సంబంధం లేని భిన్నార్థాలనుండి రూపభేదం లేని పదాలు సారూప్య పదాలు. వీనినే సమరూప పదాలు అని అంటారు.

ఉదా:

నాడు	:	దినం—కాలం—దేశం
పన్ను	:	నోటిపన్ను—పన్ను—ఆస్తిపన్ను
పాడి	:	పాడు—క్షీరం—ధర్మం
కాచు	:	కాచు—వేడిచేయు—రక్షించు
నీరు	:	నీరు—జలం—నశించు

9. ఇతర భాషల నుంచి తెలుగులోకి వచ్చిన సారూప్య పదాలు

ఇతర భాషల నుంచి కొన్ని పదాల్ని స్వీకరించినపుడు తెలుగులో భిన్నవ్యుత్పత్తిగల సారూప్య పదాలు ఏర్పడతాయి.

1 సంస్కృతాంధ్ర సారూప్యశబ్ద అర్థభేదాలు

2. ఆంగ్లాంధ్ర సారూప్య శబ్ద అర్థభేదాలు

3 అరబిక్ ఆంధ్ర సారూప్య శబ్ద అర్థభేదాలు

1. సంస్కృతాంధ్ర సారూప్య శబ్దఅర్థ భేదాలు:

సంస్కృతం	—తెలుగు
అరి/శత్రువు/	—అరి/కప్పం/
కల/కళ,ఆర్ట్/	—కల/స్వప్నం/
రు/రసం, ఉదకం/	—రు/భస్మం/బూడిద/

2.ఆంగ్లాంధ్ర సారూప్యశబ్దఅర్థభేదాలు:

ఆంగ్లం	తెలుగు
లేడి (Lady)	—లేడి/ఆడజింక/జంతువు
కారు (Car)	—కారు/వర్షాకాలం/ఋతువు
పంపు (Pump)	—పంపు/పంపడం/ఆజ్ఞ

3.అరబిక్ ఆంధ్ర సారూప్య శబ్ద అర్థ భేదాలు:

అరబిక్	—తెలుగు
కలం/లేఖిని/	—కలం/కాలమానం/

10.ఇతర భాషల నుంచి తెచ్చుకొన్న పదాల్లో ఆ భాషల్లో ఆ పదాలకుండే విస్తృతార్థం మన భాషలో లేకపోవడం:

ఉదా:

'Faper' అనే పదానికి A written or printed Document అనే అర్థం ఉంది. తెలుగులో 'వార్తాపత్రిక' అనే అర్థంలో వాడుతున్నారు.

2. పర్యాయపదాలు (ymonyms)

ఒకే పదానికి అనేక అర్థాలున్నట్లే ఒకే అర్థంలో పెక్కు మాటలు వాడుకలో ఉంటాయి. ఆ పదాల్ని 'పర్యాయపదాలు' అంటారు. శబ్దాకృతి భిన్నంగా ఉన్నప్పటికీ అర్థం మాత్రం సమానంగా ఉన్న పదాన్ని 'సమానార్థకాలు' అని అంటారు. ఇవి రెండు విధాలు.

1. స్వచ్ఛపర్యాయపదాలు (Pure synonyms)
2 పర్యాయపదతుల్యాలు (Quasi synonyms)

1.స్వచ్ఛపర్యాయపదాలు Purh synonyms

వీటిని ఒకదాని స్థానంలో వేరొక దాన్ని ఉపయోగించవచ్చు. ఒక భాషలోని మాండలిక భేదాల్ని బట్టి ఇలాంటివి గుర్తించవచ్చు.

ఉదా: చెక్కలు—వక్కలు పప్పు—బేడలు

నాగలి —మడక వంద—నూరు

కపిల—మోట గేదె—బర్రె

పిల్ల—గుంట సాగు—సేద్యం—వ్యవసాయం

2.పర్యాయపదతుల్యాలు·Quasisynonyms

అసభ్యాలు అని భావించిన వాటికి పర్యాయ పదాలు వాడటం.

ఉదా: మామ -[illegible]

తిండి/ -భోజనం

గోచి -కౌపీనం

రాత్రిళ్ళు 'ఉప్పు' అనే పదాన్ని ఉపయోగించడం అశుభసూచకంగా భావించి 'ఉప్పు' అనేపదాన్ని పలుకక 'ఉప్పు' అనే అర్థం వచ్చినట్లు మరో పద ప్రయోగం వాడడం. రాత్రిళ్ళు 'ఉప్పు' అనరాదని రుచి అనో, లవణమనో బుట్టలోనిదనో, అంటారు. ఇటువంటివే పర్యాయపదతుల్యాలవుతాయి.

అర్థపరిణామం-రకాలు ;

ఈ శతాబ్ది ప్రారంభంలో బ్రియల్ (Breal - 1990) అనే ఫ్రెంచి భాషా శాస్త్రజ్ఞుడు భాషలో జరిగిన అర్థపరిణామాన్ని కొన్ని రకాలుగా వర్గీకరించారు.

'బ్రియల్' ప్రతిపాదించిన అర్థపరిణామ వర్గీకరణ విధానాన్ని ఆధారంగా చేసుకొని తెలుగు భాషా చరిత్రలో జరిగిన అర్థపరిణామాన్ని మనం స్థూలంగా ప ద్దాం.

ఒక పదానికి ప్రాచీన కాలంలో ఒకే అర్థం ఉంటుంది. తర్వాత తర్వాత మార్పు వస్తుంది. ఈ మార్పుల్ని, కొన్ని రకాలుగా భాషాశాస్త్రజ్ఞులు వర్గీకరించారు.

1. అర్థ వ్యాకోచం ;

Semantic Extenation
or
Extension of meaning
or
Expansion of meaning
or
Widening of meaning
or
Generaligation of meaning

2. అర్థ సంకోచం

Semantic norrowing
or
Restriction of meaning
or
Reduction of meaning
or
Specialisation of meaning

3. అర్థ సామ్యత Elevation or meaning
లేదా or
అర్థ గౌరవం Ameliorative extension
లేదా
అర్థోత్కర్ష

4. అర్థ గ్రామ్యత Degradation of meaning
లేదా or
అర్థాపకర్ష Rejorative Extension

5. సభ్యోక్తి Euphemism

6. మృదూక్తి

7. లక్ష్యార్థాలు Transfer ot meaning

8. కేవల సంకేతార్థాలు

9. వస్తు పరిణామం Subreption

10. అలంకారిక ప్రయోగం Figurative use

1. అర్థ వ్యాకోచం

అర్థం వ్యాకోచం అనడమే అర్థవ్యాకోచం. అంటే పరిమితార్థాన్ని బోధించేటటు వంటి ఒక పదం విస్తృతార్థాన్ని బోధించేటట్లయితే అది అర్థ వ్యాకోచం.

'అర్థ వ్యాకోచాన్ని ఆంగ్లంలో Semantic Extension అనీ Extension of meaning అనీ, Expansion of meaning అనీ, Widening of meaning అనీ, Generaligation of meaning అనీ అంటారు.

ఉదా

1.చెంబు 6.నారదుడు 11.అష్టకష్టాలు
2.నూనె 7.మహారాజు 12.అష్టైశ్వర్యాలు
3.మమ్మ 8.రాక్షసుడు 13.స్వయంవరం
4.దర్మరాజు 9.అవధాని 14.తైలం మొ॥
5.భీముడు 10.గంగ

1.చెంబు: 'చెంబు' అనే పదానికి "ఎరుపు'' అనే అర్థం ఉంది. 'ఎర్రని ఏస్తువులో' రాగి లోహంతో చేసిన చిన్నపాత్ర రాగిపాత్రకే వాచక మైన ఈ పదం కాలక్రమేణ ఏ లోహంతో చేసిన పాత్రనైనా 'చెంబు' అనడం పరిపాటి అయింది

ఉదా: ఇత్తడిచెంబు, కంచుచెంబు,

వెండిచెంబు, స్టీల్ చెంబు,

ప్లాస్టిక్ చెంబు, రబ్బరుచెంబు.

2.నూనె: నువ్వుల నూనెకు మాత్రమే వాచకమైన 'నూనె' శబ్దం నేడు సామాన్యవాచిగా వాడబడు తున్నది.

ఉదా: వేరుసెనగనూనె, కిరసనూనె,

ఇప్పనూనె, వేపనూనె

3.కమ్మ: 'కమ్మ' శబ్దం తాటికమ్మతో చేసిన ఆభరణ విశేషంగానే మొట్టమొదట వ్యవహరింప బడింది.

ఉదా: వజ్రపుకమ్మలు, ముత్యాలకమ్మలు

4.ధర్మరాజు:ధర్మరాజు అనే పదం వ్యక్తివాచకం. కాని నేడు ఈ పదం 'మంచివాడు' అనే అర్థంలో వ్యవహారంలో ఉంది. ఇది సామాన్యవాచి అయింది.

5.భీముడు 'భీముడు'అనే పదం వ్యక్తివాచకం. నేడు ఇది 'బలవంతుడు' అనే అర్థంలో ప్రయోగింప బడుతున్నది. ఇది సామాన్యవాచి అయింది.

6.నారదుడు: 'నారదుడు అనే పదం వ్యక్తి వాచకం, నేడు ఈ పదానికి తగవులు పెట్టువాడని, తంటాలు పెట్టేవాడని, చాడీలు చెప్పేవాడని అర్థం. ఇది సామాన్యవాచి అయింది.

(పశేషం)

కవితా వీధి

పంచవటి

మూలం:
మైథిలీ శరణ్ గుప్త

అనువాదం:
ఈమని దయానంద

ఆగ్రహమున బలికె నతివ
ఆశ వదలుకొమ్మందురె?
పెంచుకొన్న సంబంధము
త్రుంచివేసి పొమ్మందురె?

ఆధ మరువవలదు మీర
లద్భుతమౌ నా శక్తిని
ప్రకటింపక తప్పదు నా
వయి తృటిలో అనురక్తివి

నా భృకుటీ కటాక్ష స
న్నిభము గాదు మీ చాపము
రాము డనియె 'నీ శౌర్యము
రమణీ కానోపు నిజము.

వరవశత్వమును బొందుట
ప్రాణికోటి స్వభావమ్ము
భీతిలోన ప్రీతి యెప్పుడు
పెంపొందదు నిజము సుమ్ము'

అని పలుకుచు గంభీరుం
డయి రాముడు మౌనమూనె
శాంతమును వహించలేక
సౌమిత్రి వచింప బూనె.

ఆడుదానవైన నీకె
అహంభావ మింతయైన
మగవారల కెంతటి ఆ
త్మాభిమాన ముండవలయు.

విషమముగా తంత్రులున్న
వీణ వోలె బలికె రమణి
అబల లెప్పు డబలలుగా
అణగియుండ రిది నిజమని.

తూర్పు పాలెం, ఒంగోలు

వలపులందు చిక్కి వనిత
వంచితురాలయ్యెనేని
పగబట్టిన త్రాచు వోలె
కాటు వేయు వంతమూని.

ఉచితానుచితములనైన
ఊహించదులే కామిని
అవమానము నందినపుడు
అగ్నిగుండ మగు భామిని.

విరోధమ్ముకన్నను కడు
కరాళమ్ము మా క్రోధము
క్రోధమ్మునుమించిన ప్రతి
శోధమ్మిది ద్వేషయుతము

ఎంత సుందరాకారమొ
అంత వికృతదేహమ్మిది
ఎంతటి సుకుమారమొ తా
నంత కఠిన వజ్రమ్మిది

విస్మయముగ వారందరు
వింత నొకటి తిలకించిరి
రమ్యమైన రూపము విక
రాళమగుట గమనించిరి

మలయానిలమొక ఝంఝా
మారుతమై విజృంభింప
సంధ్యా సమయమును తమ
స్సమూహమ్ము లాక్రమింప

కాలమనెడు కీటకమ్ము
క త్తిరింప వయస్సుమము

వీక్షించినగాని యిట్టి
విడ్డూరము చూడబోము

సుంద్రని చెక్కిళ్ళు జారి
ఘోరతర విరూపమయ్యె
నిట్టూర్పుల కదలు పెదవు
లిట్టై చిరుగు పాతలయ్యె

తెలిమొగ్గలవంటి దంత
ములు వరాహదంష్ట్రలయ్యె
వికట భయానక రౌద్రము
లొకటిగ పెను వరదలయ్యె

కట్టుకొన్న ఎర్రచీర
కటిక చర్మ వస్త్రమయ్యె
మణిమౌక్తికహారమ్ములు
మానవాస్థిమాలలయ్యె

భుజాగ్రముల మీది కురులు
పొట్ట ప్రేవులై ప్రేలెను
మండిత వరమాలయు నర
ముండ మాలగా మారెను

ఉన్నతమగు తరుల గిరుల
నువమింపగదగిన మేను
శూర్పము బోలిన నఖములు
సృష్టించెను శూర్పణఖను

భయ విస్మయములు పెనగొన
భ్రాంతి జెందినట్టి సీత
కఠిన శిలా ప్రతిమవోలె
కదలదయ్యె భీతిచేత

బొమ్మా-బొరుసు

ఒక్క క్షణం—
అతడి కళ్ళల్లో మెరుపు.
అది—
జీవితంలో కురిసిన వెన్నెలకు ప్రతిఫలం—
మరోక్షణం—
అతని కళ్ళల్లో వెచ్చని తడి—
అది-
జీవితాన్ని క్రమ్మిన విషాద మేఘానికి ప్రతిరూపం
చీకటి వెన్నెలలూ—
రాత్రింబవళ్ళూ-
సూర్యోదయ సూర్యాస్తమయాలు.
అనుక్షణం—
అతన్ని తట్టిలేపే నేస్తాలు—
అందులకే నేస్తం—
బరువులూ.బాధ్యతలూ—
కష్టాలు—కన్నీళ్ళు
నవ్వుల కేరింతలూ-చిగురించిన ఆశలూ.
ఎప్పుడూ-
జీవితంలో సమతలంగా ఊహించు.
అప్పుడే—
నీవు—
మనిషి మనిషిగా బ్రతుకగలవు
మనుగడ సాగిసావు.

తూర్పు— పడమర

ప్రేమించకు అతిగా దేన్నీ—
అది—
నీ లో వేడిజ్వాల రగిలిస్తుంది.
వేదన మిగుల్చుస్తుంది.
మనశ్శాంతిని కరువు చేసి
అందని సీమలకు ఎగిరి పోతుంది.
హీనంగా చూడకు దేన్నీ—
నవ్విన నాపచేను పండుతుంది.
వసంతంలో-
శిశిరంలో—
తన్నుతానుగా అర్పించు కొంటుంది.
నిన్ను-
నిన్నుగా మనిషిని చేస్తుంది.
నీ-

అందంగా—
నందన వనంగా తీర్చి దిద్ది—
మమతలు పూయిస్తుంది.

...ధూర్జటి వేంకటబాలాజీ

జీవనస్పర్శ

సి. కామేశ్వరరావు

ఈ అవ్యక్త భావనామయ విశ్వంలో
ఎన్నెన్నో అగాధ అనుభూతి ప్రాభవాలు.
ఎన్నెన్నో ఉషఃస్వర్ణ గీతికా స్వరాలు
జీవితం చుట్టూ వలయాలు వలయాలుగా తిరిగి
మనోదర్పణంలో ప్రతిబింబిస్తుంటాయి
విభిన్న రూపాల విచిత్ర జగన్నాటకంలో
అపరిచిత సుపరిచిత నాగరికత పరిరంభంలో
రాగలయాన్వితమైన జీవితం
అపార కృపాతరంగాల సేవభవ్యవాటికలో
శబ్దార్థ నాదమై ఉచ్ఛ్వసిస్తుంటుంది
మంజుల వసంతారామ తేజోపుంజమైనమనుగడ
మమత సమతల ద్విగుణీకృతాకృతిలో
అద్వైత భావ సిద్ధాంత కాంతివలయంలో
అమేయ హృదయాంతర్గత ఆలోచనలవిశ్లేషణలో
అమృత గీతమై పరిమళిస్తుంటుంది
వినోద విషాదాల వింత అనుభవ సమ్మేళనంలో
జడత్వ జాడ్యతల సమన్వయ సంయోగంలో
గుండె కుండీలో మౌనంగా సృష్టించిన
గారాల రాగాల కోరికల సుమసౌరభాలు
జిడ్డునోరసి తలచిట్లిన కెరటాలవుతుంటాయి.
ఆశావాదం జీవిత ధ్యేయమై
క్షమాగుణ సంపత్తి శాశ్వత శ్వాసయై
అనుక్షణం స్పందనావృతమైన
చీకటి వెలుగుల సంధ్యారాగంలో
శిరసెత్తిన కొత్త చిగురు పాటవుతుంది.

తిలక్‌నగర్, కాశిబుగ్గ, శ్రీకాకుళం జిల్లా.

శ్రీముఖ–శ్రీరస్తు

రుద్రశ్రీ

కాల చక్రం కారులో
కదలి వచ్చాను–అరవై ఏళ్ళకు
శ్రీముఖను నేను
సిరులు పొంగే భారత దేశానికి
శ్రీరస్తు! శుభమస్తు!
ప్రతి మనిషికి సుఖమస్తు
అది పందొమ్మిది వందల ముప్పయి మూడు
అందరూ సుఖంగానే ఉన్నారు అప్పుడు
ఇప్పుడిదేమిటీ:
ఇండియాలో ప్రతిచోటా యుద్ధం
ప్రతి మనిషీ హిట్లర్
ప్రతి మనిషీ సోల్జర్
స్వాతంత్ర్యం వచ్చాక మీరు
శాంతి సౌఖ్యాలతో జీవించడంలేదు
ఆర్థికంగా దిగజారి కుంటుబడింది మీ స్థితి
ఒంటికాలు ఎడారి ఒంటెలా అయింది దేశం
పెరిగే జనాభా పోటీలో
తరిగి పోతున్న అభివృద్ధి ఓటమి

ఏది పురోగతో ఏది తిరోగతో
ఎటు తోచక నీ చేతన జడమయింది
ఆలోచనా కోశాన్ని ఏ నక్షత్రానికి తగిలించావో
ఆ క్షణమే ఆవేదనతిరుగబడింది
నీ ఆవేదనా ఉచ్ఛ్వాస నిశ్వాసలే
నీ ముందు ఆయుధమై నిలిచింది
మత సామరస్యం నశించింది
మనిషి మనిషి పోట్లాడుకుంటున్నారు
పోతున్నాడు ఏదో ఇజంతో ఒకవాడి
అయిపోయాడు మనిషి ఎప్పుడో సమాధి
తుపాకీ గొడుగు నీడలో నిలిచాడు
తూటా మంటల్లో రక్తపుటీని కాచి
త్రాగుతున్నాడు
హేండ్‌బ్యాగ్‌లో బాంబులు
అరక్షణంలో నీ బతుకేమౌతుందో
ఎటు నీ ప్రయాణం
ఎటు నీ పురోగమనం
ఉక్రోశపు చెలియలికట్టకు ఎటువైపో నీ గమనం

గజెన్ పేట, జనగాం, వరంగల్ జిల్లా.

ఓ మనిషీ: క్షణం ఆగి ఆలోచించుకో
నేను శ్రీముఖను
నీ వాకిట్లో నిలిచాను
శుభం కలుగాలని
సుఖం కలుగాలని

హింసా ద్వేషాలు మీలో
ఈనాటితో తొలగిపోవాలి
మనిషిలోని నిజంలా
మారిపోవాలి మీరంతా
శ్రీముఖలో మీకంతా
శ్రీరస్తూ: శుభమస్తూ::

కొత్త మెరుపులు

దీపక్

నేడు అపెండరూదిన —బీడీపొగకి ఉక్కిరిబిక్కిరౌతున్న—తాతయ్య ఎవరు!
''ఒక్క తుమ్ముకి తన కార్యాలయభవనాన్నే వణికించిన రిటైర్డాఫీసరు''

0 0 0

తుమ్మచెట్టుకీ—ముళ్ళగులాబికి—తేడాతెలీని ఓ పరమానందయ్యశిష్యుడు!
పాతకావ్యాలు పరమబూతులనేపరిశోధనాంశంతో—'డాక్టరేటు' సాధించాడు!!

0 0 0

వేడివేడినీలిచిత్రాలు-రెప్పవేయక ఎంజాయ్‌చేసే గొప్పఆదర్శవంతుడు!
'కుటుంబసమేతంగా చూసే పిక్చర్లకోసం''—ఓసభలో తీయతీయగాఏడ్చాడు!!

0 0 0

నువ్వెదురైతే ప్రియా: "నాహృదయం నాకనులముందు నిలిచినట్లు!!
కాసేపు—నువ్వుకనిపించకుంటే—''గుండెలేక నేను బ్రతికినట్లు''

C 0 0

''చంద్రుడికోనూలుపోగంటూ'' ఈతిట్లదండకం నీవంకితమిచ్చేదెవరికి!
రెండుమాటలంటూ—సభికుల్ని రెండుగంటలు హింసించే—
''మెక్‌సెసన్''గారికి!

0 0 0

సుద్దపల్లి—502 173.

ప్రియా!అప్పవ్వుకీ–నీనవ్వుకి-లేదా కేవలం వాసనలోనే!
కంటికందమే!నాకిబ్బంది ''కంపించేనాసికతోనే!!

0 0 0

రోజుకి వెయ్యిమందిని కాల్చేసిన పచ్చిహంతకుడు వాడు!
ఈరోజు తన బొచ్చుకుక్క చచ్చిందని–పాపం. భోరుమంటున్నాడు!!

0 0 0

నువ్వునూరినగోంగోరవచ్చడి–రుచిచూసిన వెంటనే బావాలన్పించింది:
''ఒక్కసారే జీవితంలోని సుఖాలన్నింటిని అనుభవించేశానన్పించింది!!

0 0 0

ప్రియా! అప్పుడుఅద్దంలాంటిది నీహృదయమంటే ఔనౌనన్నావు:
పిదప-ఎవడిమొహం శాశ్వతంగా ప్రతిబింబించదు పోపొమ్మన్నావు::

0 0 0

ఎవడిజీవితం సాగుతుంది–ఊహల్లో ఉన్నంత ఉన్నతంగా!
ఏ సంవత్సరం ఉంటుంది–గ్రీటింగ్ కార్డంత అందంగా-రసవంతంగా !!

మందార మాల

బుద్ధుని నీడ— కరుణశ్రీ జాడ

కామేశ్వర శర్మ

బౌద్ధమతం తెలుగు దేశానికి ఎంత అనాది కాలంనాటిదో చారిత్రకాధారాలు అనేకం ఉన్నాయి. క్రీ॥పూ॥ 400 నుండి క్రీ.శ॥ 600 వరకు గల సుమారు వేయి సంవత్సరాల కాలంపాటు వర్తకుల ద్వారా బౌద్ధమతవ్యాప్తి తెలుగుదేశంలో జరగడమే గాక బుద్ధుని వంటి మహనీయుని మహితోక్తులతో పరితపించిన రాజ్యాధినేతలు పాలించిన ప్రారంభ చరిత్ర వుంది. బౌద్ధం ఆధ్యాత్మిక ప్రబోధాలను మాత్రమే గాక సామాజికంగా అనాటికే ప్రైవేటు ఆస్తి ఏర్పడటం, కుటుంబ వ్యవస్థ స్థిరపడటం, గ్రామీణ ఆర్థికవిధానం పటిష్ఠం కావించడం వంటి పరిణామాలకే అవకాశం కల్పించింది. అందుచేత విశ్వమానవ శ్రేయస్సుకై అవతరించిన బుద్ధుడు పలువురు పాలకప్రజాపక్షాల అభిమానాన్ని చూరగొన్నాడు. క్రమేణ హిందూమత పునరుద్ధరణతో బౌద్ధమతంలో తలెత్తిన విభేదాలు దుర్బలతల కారణంగా ఉజ్జ్వల భవిష్యత్తును కోల్పోయింది. ఈ నేపథ్యంలో భాగంగా సంస్కృత సారస్వతంలో బౌద్ధమత వాఙ్మయం అపారంగా వెలువడింది. ఆది తొలినాటి తెలుగు కవిత్వం దగ్గర కొచ్చేసరికి అనాదరణ కారణంగా శూన్యంగా గోచరిస్తుంది. దీనికి కారణం తెలుగు భాష అభివృద్ధి చెందేనాటికి బౌద్ధం వెనుకబడింది కావచ్చు.

అయితే ప్రాచీన తెలుగు కవులు విస్మరించిన బౌద్ధ దర్శనం 20వ శతాబ్ది కవుల రాకతో బుద్ధుడు ఆదర్శ ప్రాయుడైనాడు. అంటే 'ఆధునికత'లో భాగంగా జాతీయతా భావన స్వాతంత్ర్య సముపార్జన కాలంలో పలువురు దేశనాయకులతో పాటు కవుల సారళ్యానికి వస్తు వైవిధ్యంలో భాగంగా జీసెస్— బుద్ధుడు వంటి వారు పునరాహ్వానింప బడినారు. సంస్కృత బుద్ధ చరిత్ర అనుసరణలు, జాతక కథల వస్తువును వినిర్మించడం వంటి ప్రక్రియాత్మకమైన మార్పులతో తిరుపతి వేంకట కవుల 'బుద్ధ చరిత్రము' చర్ల గణపతి శాస్త్రి ''బుద్ధ భగవానుని చరిత్రము'', పెన్మత్స రాజం రాజు ''బుద్ధపురాణము'' పింగళి కాటూరి జంట కవుల సౌందర నందము కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి 'కరుణశ్రీ' వంటివి బుద్ధుని జీవిత వృత్తాలను చిత్రించినవి కాగా 'నాగార్జున సాగరం' 'ఆమ్రపాలి' వంటి ఖండ కావ్యాలు మతోపదేశాల సారాన్ని వస్తువుగా చిత్రించాయి. ఈ సందర్భంలో

కవుల దృక్పథంలో బుద్ధుడు సామాజిక పరమైన సంఘీ భావనకి, అహింస, దయ, క్షమ, మానవతా సుగుణ సంపత్తికి ప్రతీకగా కనిపిస్తాడు. బుద్ధుని ప్రసరింపబడే నీడ ఇదే.

కవిగా కరుణశ్రీ "ఉదయశ్రీ నాహృదయం విజయశ్రీ నా శిరస్సు కరుణశ్రీ నాజీవితం'. అని ఒకానొక సందర్భంలో వెల్లడించారు. బుద్ధుని జీవితచరిత్ర సంపూర్ణంగా రాయాలని సంకల్పించి రెండో సంపుటాన్ని సి. నారాయణరెడ్డి గారిని పీఠిక రాయమని అప్పగించి జీవితధ్యేయాన్ని నెరవేర్చుకున్నారు. కొద్దికాలానికే పరమపదించడం ద్వారా తన బుద్ధత్వాన్ని నిరూపించుకున్నారు

కవిగా కరుణశ్రీ కవితాత్మను గూర్చి పండితులు అనేక రకాలైన అభిప్రాయాలలో వివేచించారు. అవన్నీ అంగీకరింపదగినవే అయినా బుద్ధుని అష్టాంగ మార్గ సాధన 'బుద్ధం శరణం గచ్ఛామి—సంఘం శరణం గచ్ఛామి—ధర్మం శరణం గచ్ఛామి' వంటి సిద్ధాంతం నీడలా వెంటాడుతూ జాడను తెలియజేస్తుంది. ఇది కేవలం బుద్ధుని మూర్తిమత్వపు ఖండికలకు మాత్రమే కాక తదితరమైన కవితా వస్తువులో రంగరించుకుని ఉండడం గమనింప దగింది. కరుణరస నిర్వహణలో అభినవ భవభూతిగా వర్ణనమీయక మానరు.

'భిక్షాందేహి' యటంచు పుత్రుడు సమీపింపన్
ప్రమోదా ద్రవవుల్
వక్షోజమ్ముల(బాలు తల్లి కరుణా వాత్సల్య
సంపూర్ణయై
భిక్షం పెట్టె; నెఱుంగ దీతడు జగత్ ప్రేమైక
దీక్షా మహా
దక్షాత్తంస యటంచు; భావిగతి భావింపంగ
రా దేరికిన్"......

అన్వయ క్లిష్టంలేని భావనతో మాయాదేవి శుద్ధోదనుల ముద్దుల బిడ్డని దీక్ష పటుత్వాన్ని మనోగతంగా మనోహరంగా చిత్రించగలిగారు "భావిగతి భావింపగ రా దేరికిన్"- అనే ఒక్క మాటతో అజాతశత్రు బ్రతుకుకు హారతి పట్టారు. "బుద్ధుడు నా ప్రభువు ప్రపంచం కోసం సమస్త భోగ భాగ్యాలు పరిత్యజించాడు. నా కరుణామూర్తి అరణ్యాల్లో ఆరు సంవత్సరాలు తపమాచరించి చివరకు బోధివృక్షం నీడలో బుద్ధుడై అమర సందేశాన్ని అందుకుని అశేష ప్రజానీకం హృదయాలపై అమృతవృష్టి కురిపించాడు. ఆయన అడుగు జాడల్లో శాంతి వెల్లివిరిసింది. ఆయన చూపుల్లో అహింస గంగానదియై ప్రవహించింది'' అని సంభావించిన తీరు కవితా కళకే ప్రేరణ కాసాగింది.

చిరతపో లోకమ్మది
చీకాకై పోయె; సంస్మరింపుము నను నీ
శ్రీ కరములం. కరుణా కర
లోకర తరుణ ప్రభాకరా! రావోయీ!

అని 'కరుణశ్రీ' నుంచి 'ఉదయశ్రీ'లోకి 'నీ హృదయమ్మున్ హృదయేశ్వరీ హృదయ మందే గాదు- సుప్త ప్రజా హృదయాబ్జమ్ముల మేలుకొల్పు'మని పద్రచన బాధ్యతను అప్పగించారు.

ప్రేయసి ప్రేమలోన గనిపించెడి తీయని
స్వర్గ మొక్కటే
ధ్యేయము గాదు- హీను లతి దీనులు మ్లాన
తనుల్ దరిద్ర నా
రాయణు లేడ్చు చుండిరి; తద శ్రువులన్ తుడు
వంగ(బొమ్మ నీ
ప్రేయసితోడ నీకట లభించును కోట్ల
కొలంది స్వర్గముల్

ప్రేయసితోడ నీ కవన [illegible] కోట్ల కొలంది
స్వర్గముల్

అని కవి [illegible] ధర్మబద్ధమైన దార్శనిక దృక్పథాన్ని కలిగివుంటే హరిజన సోదరుల మీద 'తప్పులేని దమ్ముకు' '[illegible]క్షావాలా' వంటి వాటితో పాటు హైన్యంగా చూసి అంటరానితనం ఆసహ్యించ [illegible] 'పాకీపిల్ల'ను 'పాకీదే [illegible] మా జనని [illegible]మ్మందు సంజీవని' అని '[illegible]లో జీవ వీథుల [illegible] మా [illegible] [illegible]' అని చెప్పి [illegible]. [illegible] మధుర పద్య [illegible] [illegible] కలుపుకుని [illegible] 'పాపపద్ధి' వంటి పెక్కింటిలో పద్య కవిత్వాన్ని ప్రదర్శించడంలో సమ్యక్ దృష్టి సూచిత మవుతుంది. ప్రత్యే కించి కవితా [illegible]లో [illegible] అని [illegible] పని [illegible].

లడ్డూ జిలేబి హల్వాలె [illegible] లేదు
  [illegible] [illegible] చెయ్యవచ్చు
వలిపంపు [illegible] దువ్వలులే పనిలేదు
  పసుపు గోచీకె [illegible] కాలు పడును
[illegible] దుప్పల [illegible] పెట్టుబడి [illegible] లేదు
  [illegible] [illegible] [illegible]పోవు
కల్పతరు[illegible] [illegible] లేదు
  గరిక పూచిన [illegible] కాయ [illegible]...

అని వ్యవహార పదాలతో వాక్యము గణపతిని అర్చించడం గలరు.

'అచ్చపు జుంటి తేనియలు, [illegible]ందవ [illegible]
  సుధారసాలు, గో
ర్వెచ్చని పాలమీగడలు, విచ్చిడి కన్నె
  [illegible]లాబి మొగ్గలన్
మచ్చికి [illegible] [illegible] మధుర [illegible] మోహన
  ముగ్ధ [illegible]

చెప్పుట నేర్చినావు? సుకవీ? సుకుమార
  కళానిధీ....'

మహాకవి పోతన ప్రశంస తనకూ వర్తింప చేసుకున్నాడు.

బుద్ధుడు ఆడంబర పూజా విధానాన్ని నిరసించాడు. విగ్రహారాధనని [illegible]కరించాడు. నిర్గుణోపాసకుడై దైవాన్ని కర్మానుష్ఠానంతో సాధించమన్నాడు. ఆ ధ్యాసతోనే 'శివపూజ' 'పుష్పవిలాపము' వంటివి భావ [illegible] కల్పనికాభివ్యక్తికి భిన్నంగా ఆరోపించగలిగారు.

ఈ విధంగా కరుణశ్రీ కవిత్వపరంగా బుద్ధుని భావాలన్నిటినీ సంపూర్ణంగా జీర్ణించుకుని బౌద్ధ దర్శనమే అవతారంగా సమాధిస్థితికి చేరుకున్నారు. సర్వభూతాల సర్వావస్థలయందూ సమానస్థితి కలిగి వుండటమే సమాధి అని బుద్ధుని సాధకుల అభిప్రాయం. అలాగే కరుణశ్రీ సర్వకాలాలలో కవితా [illegible] పంచుకున్నాడు.

12–11–170,
వారాసిగూడ.
సికింద్రాబాదు–500 361.

.... × ....

చెంబుతో సముద్రాన్ని తోడ శక్యమా?

డా॥ సోమసుందర్

— అన్నాడు శ్రీశ్రీ యే!

'కప్పతో విమానాన్ని తోల సాధ్యమా'? అని కూడా అతనే తన ప్రశ్నకు బలం చేకూర్చాడు. చిలకా–గోరింకా అనే సాధారణ సినిమాకు రాసిన

కామెడీసెంగ్ అని కూడా అకనే చెప్పాడు. (పు. 212 ప్రజ) ఈ ప్రశ్నలు ఇంకోలాగా అడిగినవే; అంతదా వీటి స్వాభిమాని కాని ఈ పాటలు ఉత్పన్నించిన భావాన్ని గురించి ఆలోచిస్తూంటే. శ్రీశ్రీ షష్టి పూర్తి అనంతరం ఆధునిక సాహిత్యంలో పొడసూపిన సకల పరిణామాల గురించి ఒక హెచ్చరిక ధ్వనించకపోదు. ఒక ఆక్షేపణా లేక పోలేదు.

శ్రీకాకుళ గిరిజన పోరాటాల ప్రేరణతో సాహిత్యాన్ని తమ సమ్మిళితం చేయాలని సంకల్పించిన ఉద్యమకారులు అరవై షష్టిపూర్తి తమకనుకూలంగా త్రిప్పుకుందుకు ప్రయత్నించారు. అభ్యుదయ సాహిత్యోద్యమాన్ని రాజకీయ కారణాలతో చీల్చి దానికి గతుసరి ఎత్తుగడలు పాటించగలిగారు. గత ఇరవై ఏళ్ళలోనూ దాని పరిణామాలు, విపరిణామాలు, వికటిసమయ్యాయి. సిద్ధాంతాలూ రాద్ధాంతాలు కలబడి పడ్డాయి. అర్థాలూ—అపార్థాలూ కలగలిసిపోయాయి.

ఇక్ష్వాకుల కాలంనుంచి ఇంగ్లీషువాళ్ళ కాలం వరకూ శిథిలమైంచిపోయిన భూస్వామ్య వ్యవస్థను శిథిలీకరించడానికి అక్కడక్కడ చిన్న చిన్న జేబులలో సాయుధ విప్లవోద్యమ పితూరీలూ, పిల్ల పితూరీలు సాగడం సత్ఫలితాల నివ్వదు. అశేష ప్రజానీకంతో సంబంధం లేని మధ్యతరగతి కోపోద్రిక్త యువకుల వ్యక్తిగత హింస సత్ఫలితాల నివ్వలేదు. ఫ్యూడల్ బూర్జువా వర్గాలు కలగలిసిన పెత్తందార్ల ప్రభుత్వాలు పోలీసు వ్యవస్థను పెంచుకుందుకే ఉపయుక్తమైంది. పైగా ఆ విప్లవోద్యమం శ్రీకాకుళం అడవులలో ఆరంభమై వెంగళరావు ప్రభుత్వ కృత్యాలవల్ల ఆ ప్రాంతాన్ని శాశ్వతంగా వదలి కదలిపోవలసి వచ్చింది. కరీంనగర్ జిల్లా వంటి యాక్షన్ ప్రోగ్రాము గోలుపు గిరిజన ప్రాంతాలకు విస్తరిస్తోంది. సాయుధ విప్లవ పార్టీ వాటన్నిటి అంతర్భాగాలుగా విడిపోయింది. మనస్పర్థల కుతంత్ర కూటాలుగా నిలిచి నడుస్తున్నవం ఇంతకూ విపరిణామం చెందింది ఈనాడు గుముక్కలూ రివిజనిస్టులు అన్న పేర్లుపెట్టిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టుపార్టీల నయా రివిజనిస్టుల ప్రముఖులను సైతం గొడ్డళ్ళతో నరికే తమ విప్లవ ప్రతాపం ప్రదర్శించే స్థితికి దిగజారాయి. కిడ్నాపులతో బీభత్సం సృష్టిస్తూ వికటించాయి. ఖలిస్తాన్ ఫాసిస్టు ఆతంకవాదులు, తమిళ ఈలం టైగర్లు, ఆజాద్ కాశ్మీర్ టెర్రరిస్టులు జరుపుతున్న ఎత్తుగడలకూ, కమ్యూనిజాన్ని వాంఛించే ఈ రాడికల్ టెర్రరిస్టులు జరిపే ఎత్తుగడలకు ఆచరణలో విభేదం లేదు. ఎందరో నిర్దోషులు, ఎందరో నాయకులు సైతం ఈ బీభత్సవాదుల చేత చంపబడుతున్నారు.

ఈ పరిస్థితిలో— వర్తమాన దుర్వ్యవస్థ అనే మహాసాగరాన్ని చెంచాలతో తోడటం సాధ్యమా? అని యీ ఉద్యమకారులంతా ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. ప్రధాన అభిప్రాయ విభేదాలతో విడిపోయిన నాలుగైదు మూఠాలలోనే అంతర్గతంగా తీవ్రవిభేదాలు పొడసూపుతున్నాయి. విరోధాలు పెచ్చరిల్లుతున్నాయి. విరసం మహాసభలో అర్ధచంద్ర ప్రయోగంతో గెంటివేయబడిన సత్యమూర్తి (శివసాగర్) నేడు కత్తి పద్మారావు శరణుజొచ్చి బ్రతకవలసిన దుస్థితికి గురయ్యాడు. ప్రజా యుద్ధ పంథా ఏకైక నాయకుడు కొండపల్లి సీతారామయ్య ఉద్యమం నుంచి తప్పుకోజూస్తున్నట్లుంది. పత్రికల వార్తలు యిటీవల ఆ వర్గాల్ని సానుభూతి పరులను కలవరింప చేస్తున్నాయి.

ఈ నేపథ్య చిత్రమంతా ఎందుకు తడవవలసి వచ్చిందంటే ఎవరు కాదన్నా పీపుల్స్‌వార్ గ్రూపుకు అధికారిక అనుబంధ సాహిత్య సంస్థే విరసమని అందరికీ తెలిసిన రహస్యం. ఆసంస్థ కార్యదర్శి శ్రీ చలసాని ప్రసాద్ (చ.ప్ర.) శ్రీశ్రీ సాహిత్య సర్వస్వంలో 19వ విభాగంగా ప్రశ్నలూ జవాబులూ గ్రంథంగా ప్రచురించాడు, వివిధ సందర్భాలలో వివిధ వ్యక్తులూ దినపత్రికల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకిచ్చిన జవాబులు కూర్పు చేశాడు. ఆ గ్రంథం యిప్పుడు నా సమీక్షకు నిలిచి ఉంది.

[శ్రీశ్రీ– ప్రశ్న, 1/8–డెమ్మీ– 362 పుటలు. వెల–45 రూ.లు ప్రచురణ నవయుగబుక్‌హవుస్. సుల్తాన్‌బజార్–హైదరాబాద్–195.]

శ్రీ చ.ప్ర వ్యక్తిగతంగా రచయితగాని కవిగాని కాదు. ఆధునిక సాహిత్యాంశాల గురించి అతనికి గాఢ పరిచయమూలేదు. నక్సలైట్ ఉద్యమాభిమానంతో సాహిత్య పక్షానికి తన్ను తాను కేటాయించుకున్నాడు. ఈ కారణం వల్లనే అతని కూర్పులో ఎన్నో తప్పులు దొర్లాయి. తానుగా కల్పించుకొని ఇచ్చిన అధోజ్ఞాపికల వివరణలు దోషభూయిష్ఠంగా ఉన్నాయి. ఒక్కటే ఉదాహరణ వివరిస్తాను. వరంగల్ కాలేజీలో తెలుగు లెక్చరర్‌గా పనిచేసి, అకాలమరణం చెందిన కవి వే.న.రెడ్డి చేతనావర్తం కవులలో ప్రముఖుడు, సౌజన్యవంతుడు. స్నేహపాత్రుడు. నాకు బాగా సన్నిహితుడు. అతని పూర్తిపేరు వేణుముద్దల నరసింహారెడ్డి. హ్రస్వ నామం–వే.న.రెడ్డిగానే వ్యవహరించేవాడు దానితో పొరబడిన శ్రీ చ.ప్ర–వేనరెడ్డి అతని యింటి పేరుగా భ్రమించి–వేనరెడ్డి నరసింహారెడ్డిగా అతని పేరు వ్యవహరించాడు. ఈ తప్పరికి ఒక అభిప్రాయం స్థిరపడితే అందరిలి మంచి చెడుల గురించి పునర్విచారణ చేయడం అలవాటులేదు. వరంగల్ సాహితీమిత్రులు పేర్వారం జగన్నాథం గారి వంటి వారినెవరిని అడిగినా వే.న.రెడ్డి పూర్తి భోగట్టా అందించేవారే.

శ్రీశ్రీ షష్టిపూర్తి తదనంతర పరిస్థితులలో జరిగిన సాహిత్య కల్లోలానికి ప్రథమ కారణం– కీర్తిశేషుడైన నారాయణబాబును విపరీతద్వేషంతో శ్రీశ్రీ నిందించడమే. ఆ నిందకు వ్యతిరేకంగానే ఆరుద్రాదులు రంగ ప్రవేశం చేయవలసి వచ్చింది. ఆ వివాద కారణాలను శాశ్వతీకరించవలసిన అవసరంలేదు కాని యీ గ్రంథంలో విచక్షణారహితంగా పొందుపరిచాడు కూర్పరి. శ్రీచ.ప్ర కు శ్రీశ్రీ పట్లగల భక్తి శ్రద్ధలకు జోహారు అర్పించవలసిందే. ఏదో ఒక మానసిక బలహీనతలో ఔచిత్యం కోల్పోయి శ్రీశ్రీ విదూషకత్వంతో యిచ్చిన జవాబులన్నిటినీ శాశ్వత సత్యాలుగా భ్రమించి బృహత్ గ్రంథాన్ని ప్రచురించడమే వివేక భ్రష్టత. విదూషక చమత్కారాలను సాహిత్య మార్గదర్శక సూత్రాలుగా భావించడంలోనే శ్రీచ.ప్ర ప్రజ్ఞా విశేషాలు ద్యోతకమవుతాయి.

ఆధునిక అభ్యుదయ కవితాయుగ ప్రవర్తకస్థానంలో నిలచిన శ్రీశ్రీ–గురదృష్ట వశాత్తూ– విదూషకత్వపు టెంపర్‌మెంటులోనే గడిపేశాడు. అదే ధోరణిలో యీ గ్రంథంలోని అధిక సంఖ్యాక ప్రశ్నల జవాబులు రూపొందాయి. పునరుక్తులూ కొల్లలు. ఇదంతా శాశ్వత సాహిత్యంగా భ్రమించడం లోనే సంపాదకుని విజ్ఞత బయటపడుతుంది. ఉదాహరణలుగా ఈ క్రింది జవాబులు పరిశీలించవలసివుంది రైళ్ళు తప్పిపోవడానికి కారణం ఏమిటి?–అన్ని రైళ్ళు కాంగ్రెస్ వారి గుండెల్లో పరిగెత్తుతున్నాయి కాబట్టి (2) రచయిత బాధ్యత ఏ రంగంలో?–

బాహ్యక కాదు కవిత్వంలో శిల్ప ప్రయోగాలలో స్వరంగాలలో [illegible] పైన మృదంగాలా [illegible] ఖడ్గాలంగా ప్రీతి ఏదో ఉంటుంది [illegible] అర్థాలచిత్రం పట్ల సంబంధం వయసులో సైతం శ్రీశ్రీకి దృష్టిలేదు.

ఈ సమీక్షా వ్యాస విస్తరణ భీతి లేకపోతే ఆడుపు చేయకపోతే ఎన్నో ప్రశ్నల బాధ్యతంతో సమాధానాలను పట్టించుకొని విమర్శించే ఉంటుంది. సీతారామరాజు భగత్సింగ్, నేతాజీలను. గాంధీజీని చంపిన న్నా ఓకర్ సింప్లిఫికేషను ఎంత జుగుప్సాకరమైన దారి తీస్తుందో వేరే విశ్లేషించనక్కర్లేదు. విస్మరించకలసిన ఎన్నో కళ్ళీకి సంఘటనలు బుద్ధిపూర్వకంగా శ్రీశ్రీ వేలు పెట్టి కెలికాడు. పట్టించని నేటి యువతరాలకు శ్రీశ్రీ ప్రవాసనమాపుతున్నాడు. ఇలాంటి దాంపసులను క్షమించి ఉపేక్షించడమే మన కర్తవ్యం.

[illegible] సాహిత్యంలో శ్రీశ్రీ నిర్వహించవలసిన ప్రధాన పాత్ర మహాప్రస్థానంతోనే పూర్తి అయింది. ఆ తర్వాత [illegible] చనిపోక ఆయన [illegible] విక్రమించాడు. శేషకాలంలో ఏదో [illegible]. ఈ బాధ్యతా రాహిత్యానే వ్యక్తులకీ కొన్నో [illegible] వాద్యాలు [illegible] వేశాడు కాని అరాచక స్థితి బుద్ధే [illegible] శ్రీశ్రీ షష్టి పూర్తిరచనల [illegible] పక్షం లేని విమర్శ [illegible] ఎరిగినదే. కొత్తగా ప్రవేశపెట్టడం [illegible] ఎప్పుడు చెప్పినా, శ్రీశ్రీపట్ల విరోధాలా అసహనం ప్రకటించే అభిమానులుంటారని అందరికీ తెలుసు. అదు అభిమానమే ఒక [illegible] విమర్శ

[illegible] శ్రీశ్రీ చరిత్రనే ప్రామాణికం చేశారు. [illegible] అభిమానం [illegible] శ్రీశ్రీ ఉత్తమ [illegible] కాని మరణ [illegible] ప్రతిధ్వనింపజేసిన [illegible] పట్ల [illegible] చేస్తూ వచ్చింది.

[illegible] రచనకు శతాబ్ది [illegible] జరుపుతున్న సందర్భం [illegible] అవసరం. ఆంధ్రజ్యోతి వారపత్రికలో వ్యాసాలు రాస్తూ కొడవటిగంటి 'గురజాడ అప్పారావే గిరీశం!' అనే అసంగత కుహనావాద వేదాంతం. ఇది ఎంత అసందర్భ ప్రలాపమో అంచనా వేయలేదు. ఆ మాట గురించి ఒక వ్యక్తి శ్రీశ్రీని ప్రశ్నించారు. దానిపై శ్రీశ్రీ ఏం అభిప్రాయం ఇచ్చితంగా చెప్పి ఉండవలసింది. కాని కొత్తగా ఎర్పడిన సంబంధాలపట్ల [illegible] కుటుంబరావు అభిప్రాయాల్ని ఒంటిస్తూ అరుణ, రమణారెడ్డి [illegible] వ్యాసాలు ప్రచురించారు. [illegible] 49 లో శ్రీశ్రీ 'ఆంధ్ర దేశమును గడవంచి' అని చెప్పి [illegible] అదో జ్ఞాపికలో [illegible] సంగ్రహించి నాలేదు. [illegible] కుహనావాదం [illegible] చేసినట్లు?

'భిక్షోమాంస నిషేవణం కిముచితం?'—
'కింతేన మద్యం వినా?'
'మద్యం వాపి తవ ప్రియం?' 'ప్రియమహో
వారాంగనాభిః సహ!'
'వారస్త్రీ రతియే కుతస్తవ ధనం?' 'చౌర్యేణ
ద్యూతేనా!'
'చౌర ద్యూత పరిగ్రహోస్తి భవతాం?'
'భ్రష్టస్య కానాగతిః!'

అనే శ్లోకంలో కాళిదాసుకీ—భోజరాజుకీ జరిగిన సంభాషణగా ఎవరో ప్రక్షిప్తకవి కల్పించాడు. భోజరాజనేవాడికే చారిత్రికాధారం లేదు. ఇందులో సొగసేమిటంటే ఒకే శార్దూల విక్రీడిత శ్లోకంలో ప్రతిపాదంలోనూ ప్రశ్నజవాబులు వెంటనే వస్తాయి. ఈ చాటువును శ్రీశ్రీ ప్రస్తుతిస్తూ—'ఈ సంభాషణ Master Piece in the world Conversatcon' అనడంలోనే అతని సీరియస్‌నెస్సు ధోరణి ద్యోతకం అవుతున్నాయి.

అభ్యుదయ కవితాప్రవక్త శ్రీశ్రీ పదూష కుపితా మిగలడమే అన్నిటికన్నా గొప్ప దుర దృష్టం! నిస్సందేహంగా శ్రీశ్రీ మహాప్రతిభాశాలి. శిక్షణాయుతంగా అతని జీవితం గడిచివుంటే ఎంత ఉత్తమ సాహిత్యపారావారం సృజించబడివుండేదో! ఎందరు విశ్వనాథ సత్యనారాయణ లెదురైనా అతని ఊర్పుల తుప్పున ఎగిరిపోయేవారే; ఆ అదృష్టం ఆధునిక తెలుగు సాహిత్యానికి కలగక పోవడం వల్లనే శ్రీశ్రీ భ్రష్టయోగిగా మారి పోయాడు; శాపగ్రస్తుడై కృశించిపోయాడు: ఇది పూరింపరాని లోటు:

కళాకేళి నికేతన్
పిఠాపురం—533450

స్త్రీల సమస్యలకు అద్దం పట్టిన గురి చూసి పాడే పాట

మదిరె సిద్ధన్న

ఈ మధ్య కాలంలో ఆధునిక సాహిత్యం ఎక్కువగా ప్రజాదరణ పొందుతుంది. సాహిత్య చరిత్రకారులు మన సాహిత్యాన్ని ప్రాచీన యుగమని, శివకవి యుగమని ప్రబంధ యుగమని, ఆధునిక యుగమని విభజించి పేర్లు పెట్టారు. ఆధునిక యుగంలో విభిన్న రీతుల్లో కవిత్వోద్యమాలు ప్రారంభమైనాయి. ఆ పరంపరలో దిగంబర కవిత్వం వచ్చిన విషయం మన కందరికి తెలిసినదే.

సమకాలీన సాహిత్యాన్ని పరిశీలిస్తే అభ్యుదయ రచనలే ఎక్కువగా జరుగుతున్నాయి. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ప్రతిస్పందించిన కవులు తమ భావాలను రచనల ద్వారా వ్యక్త పరుస్తూ పరిష్కార మార్గాల కోసం అన్వేషింప చేస్తున్నారు. వారు ప్రకటించిన కవితా సంపుటాల్లోనూ, వెలువడుతున్న దిన, వార, పక్ష, మాసపత్రికల్లోనూ సమస్యల స్పర్శ కనిపిస్తుంది. ఈ కవిత్వాన్ని స్త్రీపురుషులందరూ రాస్తున్నారు. అభ్యుదయమే ఆశయంగా సాగుతోంది

అ విధంగానే ఈ మధ్యకాలంలో స్త్రీ వాద కవిత్వం ఊపిరిపోసుకుంటున్నది. స్త్రీ వాదకవిత్వం స్త్రీలు మాత్రమే నిర్వహిస్తున్నారు. వారి సమస్యల

గురించి వారే రాయడం వలన కవిత్వానికి ఆ పేరు పెట్టి ఉంటారు. ఈ విధమైన కవిత్వాన్ని శ్రీమతులు ఓల్గా (పి.లలితకుమారి), సావిత్రి, జయప్రభ, ఘంటసాల నిర్మల వాణీ రంగారావు, విమలా, లలిత (పి. లక్ష్మి) వసంత కన్నాబిరాన్, కొండేపూడి నిర్మల మొదలైనవారు అందిస్తున్నారు. మిగిలిన కవయిత్రులు కూడా తమ వంతు కర్తవ్యంగా ఈ స్త్రీవాద కవిత్వాన్ని ప్రచురిస్తూ సంబాళించుకుంటున్నారు.

ఈ కవయిత్రులంతా కలసి 'గురిచూసి పాడే పాట' అనే కవితా సంకలనాన్ని వెలువరించారు. వీరి కవితలతో వచ్చిన మొదటి సంకలనం బహుశా ఇదే నేమో? 'స్త్రీ వాద కవితలు' (గురిచూసి పాడే పాట) అనిపేరు పెట్టడంలో ఆ సంకలనానికున్న ధ్యేయం నెరవేరినట్లయింది. ఈ వ్యాసం ఆ సంకలనంలోని విషయానుశీలన కోసమే ఉద్దేశించబడింది.

స్త్రీ వాదకవితలో స్త్రీకున్న సమస్యలను వివిధ కోణాల్లోంచి వీక్షించి రచించినవే అధికంగా ఉన్నాయి. 'గృహలక్ష్మి' కవితలో ఓల్గాగారు స్త్రీ ఎంతటి శ్రమకోర్చి సంసారాన్ని ఈదుతున్నప్పటికీ లోకంలో ఆమె తన ఉనికిని కాపాడుకోలేక పోతుందని చక్కగా వివరించారు. స్త్రీ యవ్వనంలోకి అడుగు పెట్టగానే కలిగే భావాలను వర్ణిస్తూ,

"కలల అలల తుంపరలు
హృదయపు పెనంపై చిటపటమంటూనే
ఉంటాయి
రోకటి బండకింద, పచ్చడి పచ్చడవుతూనే
ఉంటాయి...." అంటారు.

స్త్రీ సహజ మనస్తత్వాన్ని తెలిపారు. అనంత సృష్టికి మూలం స్త్రీ. సృష్టిని సృష్టిస్తున్నప్పటి సంఘటన వర్ణిస్తూ ...

'తలుగుడ్డం పీటబట్టం
రతిమరకంలో పునీతమౌతున్నా
జీవితం ఎందుకో ఎప్పుడూ
కాలుకాపనే చేస్తుంటుంది....''
అంటూ ముగించారు

ఇందులో కల్పన కంటే వాస్తవికత ఎక్కువగా ఉన్నట్లు మనకు తెలుస్తుంది. కొండేపూడి నిర్మలగారు మాతృత్వంలోని మాధుర్యాన్ని తెలుపుతూ తల్లికి అది తపన లాంటిదంటారు.

"అమ్మతనం కోసం
తలక్రిందులుగా తపస్సు చేసినప్పుడు
ప్రేమంటే నలుసా?...తెలుసా? అనే చిక్కని
ప్రశ్న'కు

బహువచనాన్ని కల్పిస్తుంది. ప్రేమను బ్రతుకున్న పాశమైంది మాతృత్వం. కావాలని ఆమెపడ్డ తపన, అమ్మ అని (ప్రసవించె వరకు) బ్రతుకుతుందో లేదోనన్న అనుమానం అయినా ఆమె ప్రేమను కంటుంది. అందుకే ప్రేమంటే ఏమిటో తాత్విక పరంగా ప్రశ్నించుకున్నారు.

'చూపులు' కవితలో జయప్రభగారు చెప్పిందీ నిజానికి చాలా వాస్తవమైనదే అనిపిస్తుంది. స్త్రీ ఇల్లు విడిచి నాలుగు గోడల సంఘంలో ఎదురయ్యే బాధల సమస్య చిత్రించిన ఈ కవయిత్రి. ప్రతి స్త్రీ ముఖ్యంగా యవ్వనంలో ఉండి ఉద్యోగం చేస్తున్న స్త్రీలకు ఎదురయ్యే సమస్యలను ప్రధానంగా ఎత్తి చూపించడానికే ఈ కల్పన. చూపులకు భయమేసినప్పుడు స్త్రీలు పొందే భావాల్ని ఇట్లా వర్ణించారు...

'ఒక్కొక్కసారి భయమేసి, సుదూర
ఆకాశంలోకి

శూన్యంలోకి మాయమై పోవాలనిపిస్తుంది'
అని అంటారు.

నేటి సమాజంలో సంభవిస్తున్న సంఘటనల్ని పరిశీలించినట్లయితే స్త్రీల ఆత్మహత్యలకు మూలకారణాలేమిటో తెల్సివస్తుంది. అందుకే వర్తమాన సమాజానికి అద్దం పట్టిన కవిత ఈ చూపులు.

ఐతే చూపులను ఎలా ఎదుర్కోవాలో కూడా కూడా రచయిత్రిగారు బోధించారు. తమ వైపు చూసే దాహపు చూపులకు విరుగుడుగా చూపుల తూపులను ప్రయోగించాలన్నారు. ముళ్ళలాంటి తీక్షణతని, కళ్ళకి నేర్పటం మొదలెట్టాను...' అనడంలో ఆ అర్థం స్ఫురిస్తున్నది.

'స్పర్శరాగాన్ని ఆలపిస్తూ' జయప్రద స్పర్శ నిశ్శబ్దంలో మోగిన నాదంలా ఉంటుంది.' అని అన్నారు. స్పర్శ గురించి చాలా మంది కవులు ఇదివరలో వర్ణించారుగాని స్పర్శకు నాదాన్ని సృష్టించి చెప్పడం ఇదే ప్రథమం. ఒక కొత్త ఉపమానాన్ని ఉపయోగించడం వల్ల కవితకు బిగువు దొరికింది. ప్రేమపైనే ఆధారపడి ఉన్నవ్యక్తి ఈ కవిత వాస్తవానికే దగ్గరగా ఉంది.

'అయినా ఎందుకోమరి నీ స్పర్శ
దీపించే నేను
నా స్పర్శతో చలించే నీవు, ఎప్పుడూ
దూరంగానే ఉంటాము.
పృథ్వీ ఆకాశాలమై' స్పర్శకారికి

అంటూ ముగిస్తుంది. స్వేచ్ఛావిపణిలో కోరుకున్నది పొందలేక పోయిందేమో అన్న అనుమానం పాఠకుడిలో కలిగే అవకాశం కూడా లేకపోలేదు.

ఘంటసాల నిర్మలగారి ''జుగల్‌బందీ'' మనిషి అంతరంగాన్ని, ఆ మనిషికున్న కోరికల్ని, ఊహాలోకాల్ని వర్ణించడానికి ఉద్దేశించబడింది. ప్రతి మనిషి ఆడైనా, మగైనా ఎన్నో ఊహలు, కోరికలు ఉంటాయి. ఐతే అవి ఎప్పుడు తారుమార వుతూనే ఉంటాయని, ఒక వేళ తీరినా అవి నామ మాత్రమే అని చెపుతూ వాటి స్థాయీ భావాన్ని ఈ విధంగా వివరించారు.

''క్షణం క్రితం గర్వపడ్డ హృదయం
గాయమై పగులుతుంది,
మాధుర్య మాణిక్యమై భాసించింది మట్టి
ముద్దయి మిగులుతుంది.''

విమలగారి 'వంటిల్లు' కవితలో వంటింటి వర్ణన మాత్రం చక్కగా ఉంది. అయితే మధ్యలో 'ఒకసారి' రకరకాల శబ్దాలు నిండి ... క్రమశాంతంలా.... అంటూ ఉపమానం ప్రయోగించారు. ఆ ప్రయోగం చంద్రుడిలో మచ్చలా మిగిలి ఆ కవితకే విశేషార్థాన్నిచ్చింది. వంటింటి స్థితిగతుల్లో వచ్చిన మార్పులను గురించి వివరించారు.

నిర్మలగారి 'లేబర్‌రూమ్' కవితలో 'రైలు పట్టా మీద నాణెం విస్తరించిన బాధ 'ను' ముల్లుడు గుచ్చి నిప్పులో కాలుస్తున్న చేప ను ప్రతీకలుగా నిలిపింది. పాటిబండ్ల రజనీగారి 'అబార్షన్ స్టేట్‌మెంట్' కవితలో పాలించి పోవడానికున్నట్టు; మనసించి పోవడానికి మాత్రలుంటె ఎంత బాధ్యం' అంటూ చూపిన ఆలోచనల్ని రేపుతుంది.

శివలెంక రాజేశ్వరిదేవి గారి 'ద్వైతం' కవితలో గుండెకోత గురించి చెపుతూ''...కాని ఎంత నొప్పి ప్రథమ శిశువుకి పాలుతాపేప్పుడు అతీయని బాటలో ప్రసూత్యున్నని జయించిన గాయులకేక' అన్నారు. రాపులపల్లి సునీతగారి ' అమ్మ

అలిగింది'లో వైవిధ్యం కనిపిస్తుంది. పిల్ల అలిగితే అమ్మ బుజ్జగిస్తుంది. మరి ఆ అమ్మే అలిగితే అనే విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ ''అమ్మ అలిగింది అమ్మను లాలించడానికిప్పుడు, అమ్మకు 'అమ్మ' లేదు అన్నారు.

ఈ భావన మాతృత్వ స్పర్శ నెక్కడో తాకుతుంది.

''ప్రేగు చించుకు పుట్టిన వాళ్ళు ప్రేమబిక్ష రాల్చనందుకు
ఎదిగిన బిడ్డల మధ్య, ఏకాకి అయినందుకు..

అని చదువు తుంటే. చదువుతున్నంత సేపు పాఠకుడి మనస్సు ద్రవించుకపోయి, ఆ ద్రవం కనుల గుండా బయటికి రప్పించగల చేవ ఆ కవితకుంది.

ఒకసారి మెహందీలో జరిగిన ఒక సంఘటనకు ప్రభావితమై ఓల్గాగారు ''మెహందీ స్త్రీల విజ్ఞప్తి ''కవితను రాశారు. ఒక నిర్భాగ్యపు స్త్రీ పొట్ట కూటి కోసం ఎంతటి దుర్భర జీవితాన్నైనా భరిస్తూ పోయే సందర్భాన్ని దీనిలో తెలియ చేశారు. మెహందీ స్త్రీ ఇంట్లో విటుడు విషం తిని చనిపోతే పోలీసులు ఆ ప్రాంతంలోని స్త్రీలను నానా హింసలు పెట్టారట. దీనికి అద్దంపట్టిందే ఈ కవిత. అంతేగాదు, ఈ కవిత చివర్లో దేశంలో చావడానికి ఎన్నో ప్రవేశాలుండగా మాదగ్గరే వచ్చి ఎందుకు చస్తారనే ఆవేదన వెల్లడించిన మెహందీ స్త్రీల భావాలను...

''చావడానికి మా దగ్గరకు రాకండి.
బ్రతక డానికి నానాచావులు చస్తున్న వాళ్ళం.

అన్న వాక్యాలు నిజంగా ఆ కవితకు ప్రాణప్రద మైనటు వంటివి.

''పతి స్త్రీ ఒక సెంట్రల కావాం'' కీర్తిలో
ఎంత ఆస్తి ఐశ్వర్యాలున్నప్పటికి ధనిక వర్గపు స్త్రీ బ్రతుకు లేనే ఉంటుందని చమత్కరిస్తుంది. భారతదేశంలో ఉండే ప్రతి స్త్రీ తన నిత్య జీవనంలో ఎదురయ్యే సమస్యలను ఇందులో వివరించడమేగాక. స్త్రీ తన నిత్య జీవితంలో ఎలా పోటీ పడికట్టుకుంటుందో కూడా తెలియచేస్తుంది. ఆమె ధన వంతురాలు కావచ్చు, పేదరాలు కావచ్చు ఎవరైనప్పటికి ఎవరి సమస్యలు వారివి అని చెప్పడం దీనిలో అంతరార్థంగా కనిపిస్తాయి.

''పొద్దస్తమానం పనిచేస్తే, వచ్చిన అడకూలి

పిల్లల కింత గంజైనా పోద్దామంటే, తాగిన మొగడి కన్నులను
ఆగని బిడ్డల ఏడుపును, భరించలేక
కన్న బిడ్డలకి విషం పెట్టిన, ఆ ఏక మాతృ దేవతని'

అంటూ కవయిత్రి, నేటిస్త్రీకి ప్రతి రూపంగా మారి చెప్తున్న సన్నివేశం.

వసంత కన్నాబిరాన్ 'నిరీక్షణ'లో నిరీక్షణకు నిర్దేశింపబడే అసలైన అర్థం తెలుసుకుంటాం, ఇది వాస్తవమైనప్పటికీ మనలో ఏవో తెలియని అనుభూతుల్ని కదుముతుంది. కవితా సంకలనంలో దీనికి ప్రత్యేకతను ఆపాదింపవచ్చు.

'నీ కవితల్లోని వాస్తవికత, నా జీవిత సత్యాన్ని
ఎన్నడైనా చూడ గల్గుతుందా, అనే సంభ్రమంతో నిరీక్షణ ..."

అంటూ నిరీక్షణ సాగించిన కవయిత్రిగారు,

''నా నిరీక్షణ నిన్నెక్కడ కుంగదీస్తుందో ననే
భయంతో
నిరీక్షిస్తున్నా ననే విషయం, తెలియకుండా
నిరీక్షించాను...''

అంటూ ముగిస్తుంది. సుదీర్ఘ నిరీక్షణను చదువుతున్నంత సేపూ మనసు అనూహ్యమైన నిరీక్షణలో తేలిపోతుంది.

'సిగ్గుసిగ్గు' కవితలో పార్వతిగారు స్త్రీ యొక్క దీన పరిస్థితిని తెలియ చేశారు. లోకంలో అర్థమైన బరువులు మోసేది గాడిదయితే, విశ్వాసానికి మారు పేరు కుక్క. అయితే స్త్రీ అన్నింటినీ మించి పోయిందను. తల్లిగా, ఇల్లాలిగా ఆమె ఎన్నో బరువు బాధ్యతలు మోస్తూ ఎంతో విశ్వాసంగా సంసార సాగరాన్ని ఈదుతుందనీ తెలియచేస్తూ...

". రోడ్డు మీద గాడిద నడిగినా, అంతసహనం
నా కెక్కడి దండి...
సిగ్గువిడిచి కుక్కనడిగినా, కుక్కనేగాని
మరీ
ఇంత విశ్వాసంతో పడి ఉండలే నంది.''

అని వర్ణిస్తూ చదివే పాఠకుడిని తీవ్రంగా స్పందింపచేశారు కవయిత్రిగారు.

అయితే కవయిత్రు లందరూ వారి వారి రచనల ద్వారా ఈ కవితా సంకలనాన్ని తీర్చి దిద్దారు. ఒక్కొక్క కవితలో ఒక్కొక్క కవయిత్రి శైలి మనకు స్పష్టంగా గోచరిస్తుంది. చెప్పే విషయాన్ని తనలో ఇముడ్చుకొని చెప్పే పద్ధతిలో ఆత్మాశ్రయ పద్ధతిని అనుసరించిన వాళ్ళు కొందరైతే, పరోక్షంగా విషయాన్ని తెలియచేసే పరాశ్రయ పద్ధతిని అనుసరించిన వారు కొందరు. సమాజంలో జరుగుతున్న అవినీతిని, అక్రమాల్ని, తుచ్ఛమైనటువంటి రాజకీయాల్ని ఎండగట్టి పాఠకుని ముందుకు తెచ్చేప్పుడు మొదటి రచనా పద్ధతినే ఆశ్రయిస్తారు. చదివే పాఠకుడు తీవ్రంగా స్పందించే గుణాన్ని కలిగి ఉంటుంది. కవితను చదివే పాఠకుడు అనాలోచితంగా దానిలో లీనమై పోతాడు.

జయప్రభగారి 'పైటను తగలెయ్యాలి', 'స్పర్శానుభవాన్ని ఆలపిస్తూ' కవితలు, మందరపు హైమవతిగారి 'సర్ప పరిష్వంగం' కవిత, పాటిబండ్ల రజనిగారి 'అబార్షన్ స్టేట్‌మెంట్' కవిత, పార్వతి గారి 'సిగ్గు సిగ్గు' వంటి కవితలు పాఠకుల్ని తీవ్రంగా స్పందింపచేసి ఆలోచనల్ని రగిలిస్తాయి.

మిగిలిన కవితలలో సాధారణ స్పందనల మినహా ఏమీ కనిపించవు. కాని కవితలన్నీ చదివిన పాఠకుడికి అనివార్యంగా పరిష్కార మార్గాన్ని అన్వేషింపగల నేపథ్యం దొరుకుతుంది.

ఇలా ఈ స్త్రీ వాదకవితలు గల 'గురిచూసి పాడే పాట' సంకలనంలోని అన్ని కవితలు భిన్నమైన దృక్పథాలను సంతరించుకున్నాయి. ఎన్ని హింసాత్మకమైన బాధలకు గురౌతున్నప్పటికీ స్త్రీకున్న నిస్సహాయతను, ఓర్పును, ప్రేమను, స్త్రీలు భరిస్తూ ఎలా తమ మనుగడ సాధిస్తున్నారో కవయిత్రులు పలు విధాలుగా తెలియ చేశారు.

ఈ సంకలనంలోని ప్రతి కవితా అమూల్యమైనదే. ఇందులోని అన్ని కవితల గురించి సంపూర్ణంగా చెప్పలేక పోయినప్పటికీ, కొంత భాగమైనా చర్చించే అవకాశం కలిగినందుకు తృప్తిగా ఉంది.

హాస్టల్—ఎ/3,
ఉస్మానియా క్యాంపస్
హైదరాబాద్—500007.

గజల్ ప్రక్రియ: సి.నా.రె.

[illegible] కృష్ణ

గజల్ [illegible] రసజ్ఞుల [illegible]. [illegible] కవిత [illegible]. [illegible]. గజల్ [illegible] జీవితం. గజల్‌లోని ప్రతి అక్షరం [illegible] కవి [illegible] పై [illegible]. [illegible] తన్మయత్వంలో ముంచేస్తుంది [illegible] గజల్ [illegible]. ఇలాంటి [illegible] ఉర్దూ భాషకు శ్వాసగా [illegible] పోసింది. ఆ శ్వాస లేకపోతే ప్రాణం [illegible]. గజల్ లేకపోతే ఉర్దూ సాహిత్య స్వరూపాన్ని ఊహించలేం. గజల్ మానవ భావాల [illegible] నిపేస్తుంది. ప్రేమ, దుఃఖము, [illegible], [illegible], అవమానము, కరుణ [illegible] బలీయ మానవ భావ తంత్రుల్ని [illegible] స్పృశిస్తుంది [illegible] పడతాడు. గజల్లో భావాన్ని స్వీకరిస్తాడు, [illegible] చేసుకుంటాడు.

[illegible] ఎదురైన [illegible] బయటికి వచ్చే [illegible] ఏదైతే [illegible] గజల్ అని [illegible] అంటారు. ఇది కళాత్మకతతో కూడిన [illegible]. గజల్ అంటే ప్రియురాలితో [illegible] అర్థం ప్రణయం ప్రధానాంశంగా [illegible] కొన్నింటి [illegible] మానసికానుభూతులు [illegible] రిస్తాయి. ఉర్దూ గజల్ రచయితల్లో ఫైజ్, అమీర్ ఖుస్రో, గాలిబ్, ఇక్బాల్ మొదలైనవారు సుప్రసిద్ధులు.

[illegible] మీద [illegible] సాహిత్యంలో [illegible] ప్రవేశించి [illegible] వచ్చింది తెలుగు భాషలో [illegible] దాశరథి, సి. నారాయణరెడ్డి [illegible] కర్మలాంటి [illegible].

1. గజల్ లక్షణాలు:—

గజల్‌లో [illegible] చెప్పవచ్చు. [illegible] 'మత్లా' అంటారు [illegible] చరణం అంత్య [illegible]. [illegible] 'మక్తా' అంటారు. [illegible] చరణంలో ఉంచటం [illegible]. గజల్‌లో రెండేసి [illegible] ఉంటాయి. ఆ [illegible] అంటారు. [illegible]

అ [illegible] సమానంగా ఉంటాయి. చిన్న చిన్న [illegible] చెప్తాయి. ఒక్కొక్క [illegible] గజల్ యొక్క ఛందస్సు [illegible] శాస్త్ర విషయాలు. గజల్ [illegible] లభిస్తుంది. మొదటి [illegible] గజల్‌కు [illegible] విషయాలే [illegible] కారణం [illegible] గజల్. [illegible] శక్తితో గజల్ [illegible].

2. నేపథ్య పద్ధతి:—

గజల్ ఉర్దూ [illegible] తరాలుగా [illegible] ప్రభావం మీద [illegible] సమాజంలో స్త్రీ పురుష [illegible] మహిళలు [illegible] గజల్ [illegible]

[illegible] ఉర్దూ [illegible] ఖురాన్ కాదు గజల్!

[illegible] తెలుగు [illegible] ఉర్దూ [illegible] తేవా [illegible] గజల్ [illegible] ఉర్దూ [illegible] ప్రతీకలే [illegible] వృక్షాలను [illegible] తరగలను, [illegible] సంతోషానికి, ఉత్సాహానికి [illegible] ఉర్దూ [illegible] అలా [illegible] ఉర్దూ [illegible] తెలుగు [illegible] కవి హాస్యాన్ని [illegible] కరుణ [illegible] అన్నట్టు కరుణ [illegible] గజల్ [illegible] మారింది.

అభ్యుదయ మార్గంవైపు తిరిగింది. దానిలో అనేక కొత్త బింబాలు ప్రవేశించాయి.

సి.నా.రె. గజల్ [illegible] :

[illegible] రాగం [illegible] అనుభూతి [illegible] గుండె గొంతుకతో డా. సి. నారాయణరెడ్డి గారు గజల్స్‌ను గానం చేస్తారు. [illegible] గజల్స్ వరద గోదావరిలా [illegible]. [illegible] సెలయేరులా [illegible]. కమనీయ కవితా[illegible] [illegible]. పాఠకుల మనసులను స్పృశిస్తాయి [illegible] హృదయంలో [illegible] రగిలిస్తాయి. జ్ఞాపకాలను రగిలిస్తాయి. బాధలై జ్వలిస్తాయి. లోకపు సత్యాలను వెల్లడిస్తాయి. గజల్స్‌కు అంతటి శక్తి ఉంది. రమ్య శోభతో [illegible] సి.నా.రె. గజల్స్‌లో [illegible] విషయానికి [illegible] దృశ్యపరం, ప్రగతిశీల మెత్తని [illegible] స్తాయి. మచ్చుకు కొన్ని గజల్స్‌ను పరిశీలిద్దాం.

'ఎండ [illegible] తారీక
ఎంత వెలుగును [illegible] దీపిక'

[illegible] దీపిక చూపిక [illegible] ఎంతో ఆశావాదాన్ని [illegible] వెంటనే నిరాశతో

'కాలమేమో [illegible] తేమో
[illegible] తరువు
ఎంత చేదును మింగెనో [illegible] కోకిల'

[illegible] మాధుర్య [illegible] సృష్టి సుకుమార [illegible] నిశిత [illegible] పుష్పాల [illegible]

కదలికల్లో దాగిన మూగవేదనలను పసిగట్టిన సి.నా.రె.

'సూది పోట్లని గుండె సాచీ బాధలకు
కాపాడు వాసి
ఎంతకీర్తిని మోసెనో ఇంత మెత్తని మాలిక'

అంటూ మొక్కనుండి త్రుంచిన పుష్పాలు సూదిపోట్లకు గురై మాలగా మారి, దేవుని గుడిలోనో, నాయకుని మెడలోనో నిండి కీర్తిని మోస్తాయని అనడంలో అతని ప్రతిభా ద్యుమణి తళుక్కుమని ప్రకాశిస్తుంది. భావం ఆమనిలా వికసిస్తుంది.

లోకం ఒక విషవలయం. స్వార్థం నిండిన మనుషుల్లో దాతృత్వం కరవయింది. సానుభూతి మరుగయింది సహాయ గుణం అంతరించింది. మోసం, దగా కుట్ర కుతంత్రం నిండిపోయింది. ఎవరి స్వార్థం వాళ్ళు చూసుకొంటున్నారు. తమ పనులవగానే ఎవరికి వారే అన్నట్లు ఏరు దాటి తెప్పను తగలేస్తున్నారు ఆ విషయాన్ని సి.నా.రె ఇలా అంటాడు.

'ఏరు దాటితే ఎవరువారె ఏమి లోకం
ఓ సి.నా.రె. !
ఎంత నటన భరించెనో ఇంత వచ్చని జీవిక'

పరోపకారార్థ మిదం శరీరం అన్నారు. పెద్దలు. అదే భావం స్ఫురించనట్లుగా నారాయణ రెడ్డిగారు ఇలా అంటారు.

'పరుల కోసం పాటుపడని నరుని బ్రతుకు
దేనికని
మూగ నేలకు నీరందివ్వని వాగు పరుగు
దేనికని

అన్న పల్లవితో ప్రారంభించి

'ఆదర్శాలకు చెప్పు వాలవు ఆశయాలకు పైకప్పు చాలవు' అంటూ సంఘాన్ని ఆక్షేపిస్తాడు. ఆదర్శాలను వల్లించే చెప్పను, ఆశయాలను పైకప్పరకే పరిమితం చేసిన మనుషులను వ్యంగ్యంగా విమర్శిస్తాడు.

హృదయానికి కల్లలు లేవు రస రాజా ఎల్లలు లేవు అంటాడు. అవునుమరి రసరాజ్యానికి ఎల్లలు ఏక్కడుంటాయి, రస పిపాసువులకు ఆయుష్షు నూరేళ్ళు చాలదు. సృష్టిలోని సౌందర్యాన్ని, సౌందర్యంలో మాధుర్యాన్ని, మాధుర్యంలో రసానుభూతిని సహృదయుడు అనుభవిస్తుంటాడు. సహృదయుడైన కవికి శంకూడా శిల్పసుందరే కదా! పుష్పాల మాధుర్యాన్ని గ్రోలే తుమ్మెదకు తెలుసు మాధురీ మహిమ, అలాగే రస పాన వ్యసనానికి బానిసైన కవికి తెలుసు రస జగతికి ఎల్లలు లేవన్న సంగతి.

''మెరిసే ప్రభాత కిరణంలా విరిసే వసంత
కుసుమంలా
పెరిగే సి. నా.రె. బ్రతుకులో దొరికింది
అమ్మప్రాపు.

అంటాడు సి.నా.రె. చీకటిలో వున్న గర్భస్థ శిశువును, ఈ లోకంలోకి వదలి వెలుగును చూపించే తల్లి ప్రభాత కిరణంగాక మరేమౌతుంది? ఉంగా ఉంగా ఉంగా అంటూ ఉగ్గుపాలు పోసి శిశువును పెంచి పెద్ద చేసే త్యాగమయి, అనురాగమయి అయిన అమ్మను వసంత కుసుమం అని సి.నా.రె. సంబోధించడంలో అతిశయోక్తి లేదు. వసంత కుసుమం సంతోషానికి సంకేతం.

'రొదలలో మౌన పేరంలా వ్యథలలో
జ్ఞానపీఠంలా
నా బాల్యమంతా తానే నడిపింది అమ్మ
చూపు.

పై చరణాలలో అమ్మ చూపుకు ఎంత శక్తి ఉందో తెలియజేశారు. సి.నా.రె. ఇక్కడ సి.నా.రె.కు తన తల్లిపై నున్న ప్రేమను చూస్తే 'తల్లి పైన ఎక్కువ ప్రేమ ఉన్నవాడు తన జీవిత కాలంలో విజయ సౌధాలను అధిష్టిస్తాడన్న ఫ్రాయిడ్ మాట అక్షరాలా నిజమనిపిస్తుంది.

సుఖం వెనకాలే కష్టం ఉంటుందని, కీర్తి వెనకాల కృషి ఉంటుందని, ఆనందం వెనకాల ఆవేదన ఉంటుందన్న సత్యాన్ని సి.నా.రె. గారు ఈ క్రింది గజల్‌లో స్ఫురింపచేశారు.

"గులాబి పువ్వు చూడగానే బలేగా మురిసి పోతావు
కనపడని ముళ్ళు ఎన్నెన్నో; మరచి పోతావు.
మానసా,

ఇలా అల్పాక్షరాలలో అనల్పార్థాన్ని ధ్వనింపచేస్తాడు. ఒక ఉద్యానవి అన్నట్టు: ఒక పక్షి మొదట గడిసె పైకి ఎగురుతూ, ఆ తరువాత తృప్తి చెందక చెట్టుపైకి అటు తర్వాత ఆకాశంలోకి అలా గగనాంచలంవైపు ఎగిరి పోతుంది. అలాగే ఆశావాది కూడ తన గమ్యం చేరే వరకు పయనం ఆపడు. అదే సూక్తిని సి. నా. రె.

"కుళ్ళిన బురదనీటి వేళ్ళను సారించుకొని
అల్లన ఎదుగు తున్నావా ప్రఫుల్ల కమలమా"
అంటాడు.

"బురద గుంటలో కలువ పూలు వికసించడం నిజం కాదా! ఇక్కడ వర్షల్లి కుసుమం ప్రగతికి సంకేతం.

గుండెలో అసువర్ణం కనపడని తుఫానులు చెలరేగుతున్నా పైకి నవ్వుతూ కనిపిస్తారు కొందరు. వాళ్ళు ధీరోదాత్తులు. వాళ్ళను గూర్చి సి.నా.రె.

"కలతల చీకటులను, కళ్ళలో దాచుకొని
కలకల నవ్వుతున్నావా ప్రసన్న వదనామా"

అంటాడు. శోకం ఓ వరం అంటాడు కృష్ణశాస్త్రి. శోకం నుండే "మానిషాద" అన్న శ్లోకం వాల్మీకి నోటినుండి పుట్టి ఆదికావ్యానికి అంకురార్పణ చేసింది. బాధలో నిలువునా కరిగి పోయేవాడు పాషాణం కాలేడు. వాడొక నిత్యనవనీతం సదా కరిగే మంచుపర్వతం. వాని తుషార శీతల నయనాలో జాలువారేని దుఃఖపు సలిల బాష్పాలు కావు. అవి ఆనంద మాధుర్యకలు నిండిన పుష్పాలు. అదే విషయాన్ని

"మందిర ఈ సి.నా.రె. గుండెను
అంటించుకొని
మంచై కరుగుతున్నావా మనోజ్ఞ కవనమా"

అంటూ ఓ కమ్మని కావ్యాచరణానికి కరుణ రసం ఎంతైనా అవసరం అన్న సత్యాన్ని తెలియజేస్తాడు. సి.నా.రె.

వీడికి వాడికి ప్రేమించే హక్కులేదని, ప్రేమకు తెగించే ముగించని గుండె దడకలవాడు చెలి అంద నాశించడం వంచగని నిండు పున్నమి లాంటి పరిపూర్ణపు ప్రేమ పంచువెన్నెల మేడ అనే అర్థంలో అతని ఆవాద....

"పడ పుట్టింటా ప్రేమంటే వడదుపాడా
ప్రేమేరా నిన్ను ఓడిచ్చే వెన్నెల మేడ'

అంటూ అనురాగ మాధుర్యాన్ని ఆవిష్కరిస్తాడు మానసిక మనసై మనస్సులో మనిషై మసలే నేస్తం నిజంగా మట్టిమల్లెలా పరిమళిస్తుందని హృదయం లేని మోహం గాలిపటంతో సమానమని

"మనసైన స్నేహ [illegible] మన్నై [illegible]
ఎవరేని మోహం[illegible]"

అని సి.నా.రె. [illegible] గూఢోక్తి.

ఇలాంటివెన్నో కంకొన్ని [illegible] రసగుళికలైన గజల్స్ వినండి.

"వికసించిన ప్రతి కుసుమం ప్రతిబింబమే
తన హృదయం"

"ఎంతట [illegible] ఉంటుం ఓ పరీక్ష"

"మోడు కలకలిస్తుంది [illegible]"

"ఏమా [illegible] చిరునామా!
గుబాళించె [illegible]"

ఇలా ఎన్నో చణిముత్యా[illegible] తెలుగు కవితామ తల్లి కంఠంలో అలంకరించి ధన్యుడైనాడు. సి.నారాయణరెడ్డిగారు.

[illegible] గజల్ ...

ఒక వేళ స్వప్న [illegible]లా వికసింప చేస్తుంది.

మరోవేళ [illegible] తనివి తీస్తుంది.

ఇంకోవేళ జీలేవి సరిగమలా గుబాళిస్తుంది.

కొన్ని గజల్స్ [illegible]
మరికొన్ని మౌనసంగీత తరంగాలు
ఇంకొన్ని దేవనైర్మల్య నది ప్రవాహాలు
అన్నీ ఆనంద రసార్ణవాలు.

[illegible]

అలా [illegible] గజల్స్ [illegible] ఏదో [illegible].

[illegible]
[illegible]
[illegible]-515 212.

శ్రీ [illegible]

కొండపల్లి శేషగిరిరావు

[illegible]

[illegible]ల్పం కూడా [illegible] ప్రయోగిస్తే రస[illegible] [illegible]. అందుకే నాట్యం రమణీయ విన్యాసాల కలయిక. శిల్పం స్థిత [illegible] జీవకళం.

నాట్య విన్యాసాలు విన్యసిస్తున్నకొద్దీ చూడాల
[illegible]పిస్తూ ఉంటుంది.
శిల్ప [illegible] చూస్తున్నకొద్దీ చూడాలని
పిస్తూ ఉంటుంది.

[illegible] రమ్యంగా మనకంటిపాపలను పట్టుకొని [illegible] సంగీతముతో పాటు మన మనస్సును విన్యసింపజేస్తుంది. [illegible] కదలకుండా [illegible]లోని [illegible] మన కంటి పాపలను [illegible] రసపిస్తూ, [illegible] విన్యాసాన్ని [illegible] సౌందర్యాన్ని [illegible] రూప [illegible]స్తూ [illegible].

ఒక శిల్పాకృతి [illegible] రచనలో ఒకే శిల్ప రూపం ఉంటుంది. [illegible] శిల్పాలు [illegible] ప్రధానంగా ఉంటాయి. పైగా ఓ విశేష [illegible] ప్రత్యేకతను ప్రధానంగా చేసుకొని [illegible]. [illegible] రూపం [illegible] దానికి అనుబంధమైన [illegible] రూపం యొక్క [illegible] భావాన్ని [illegible] ఉంటుంది. మొదటి [illegible] ఇస్తుంది. అప్పుడు [illegible] ఇస్తూ [illegible] ఉంటుంది. [illegible]

నాట్యానికి ఒక రూపం యొక్క లయమయ భంగిమకు అనుసరించి మరో లయ రూపం వద్దకు పోయినప్పుడు మొదటి రూపం యొక్క భంగిమ దాని అంశం భావం మనస్సులో మరుగవుతుంది. రెండవదాని సౌందర్య భావాలలోని ఆస్వాదన ప్రారంభమౌతుంది. ఇలా కొన్ని మూర్తిలయ సౌందర్యాలనూ భావాలనూ చూస్తున్నప్పుడు ఎన్నో మూర్తులలోని లయహొయలూ అందలి రమ్య భావాలూ విన్యసిస్తాయి మన శిల్పానుభూతిలో. స్పష్టమైన ఎన్నో రూపవలయాలను పొంది, చివరికి మన అనుభూతిలో కొన్ని రూపలయ విన్యాసాలను మొత్తంగా పొందినట్లౌతుంది ఒక సమూహ రూపాల శిల్పం నుండి.

[illegible]కి శిల్పకళలో ఒకే మూర్తి ప్రాధాన్యత వహించదు. అందులో అనేక మూర్తులు ఉంటాయి. [illegible] మొదట [illegible] చూడ [illegible] ఒక్క [illegible] మన కంటిలో [illegible]. [illegible] తర్వాత మనం ప్రతి మూర్తియొక్క లయ సౌందర్యాన్ని భావాన్ని [illegible] వాటన్నిటినీ [illegible] సౌందర్య [illegible] కలుపుకొని పరిపూర్ణ శిల్పకళా సౌందర్య స్వాదకులము అవుతాము. కనుక శిల్పంలో ఎన్నో లయమయ రూపాలను చూస్తూ [illegible] నృత్యలయ విన్యాసాలను ధారగా ఓ విషయాన్ని ప్రదర్శిస్తున్నట్లుంటాయి మన రసజ్ఞులకు.

ఇలాంటి సుందర శిల్పాకృతను కాల్పనిక సౌందర్యంతో [illegible] శిల్పి ఎన్నో [illegible] జీవమైన [illegible] తలపి [illegible] దానికి [illegible] వ్యాకరణ [illegible] కానవసి ఉంటుంది.

ఈ కాలంనాటి రూపరచనలో ఎంతో ఆదర్శాత్మకమైన సౌందర్యం ఉంటుంది. ఆ ఆదర్శ సౌందర్యం ఎంతో లయమయమైనదై ఉంటుంది. ఆ లయ వయ్యారపు సొంపుల హొయలలో ఉంటుంది.

వయ్యారం భారతీయ రూపరచనలో అత్యద్భుతం. ప్రత్యేకించి దేవతామూర్తుల రూపరచనలో ఈ రూపలయ వయ్యారం బాగా ఇనుమడించి ఉన్నది. దానికి రూపాన్ని మలచిన తీరులోని భంగిమలో వయ్యారం అస్తిత్వాన్ని కలిగి ఉంటుంది. అది నాట్యంలోని రూప అవగాహనమీద అత్యధికంగా ఆధారపడి ఉంటుంది.

నాట్యకళలోని సమభంగ, త్రిభంగ, అతిభంగ భంగిమలోని సౌందర్యతత్వం, హస్తాల, న్యాసాల సౌందర్య గుణం శిల్పకళలోని మూర్తిలక్షణంలో ఉంది. పైగా ఈ సుందర భంగిమల సౌందర్యానికి భూమికగా కరణాలు ఉంటాయి. ఈ వివిధ కరణములు భంగిమల లోని సౌందర్యాన్ని అది నిలబడటానికి ఆధారంగా ఉంటాయి. వివిధ కరణములు వివిధ వయ్యారాలకు మూలంగా కూడా ఉంటాయి. అందుకనే భంగిమలలోని అంగబంధాలను, కరణాలూ, కరచరణ స్థానకాలూ సృష్టిస్తున్నాయి. కనుక ఈ నాట్య అవగాహన నుండి వచ్చిన మూర్తి సౌందర్య సృష్టి అంతా సాంప్రదాయ శిల్పకళా లక్షణంలో ఇమిడి ఉన్నది.

నృత్యం గతిశీలమైనది కాబట్టి ఆహార్యం ఈ గతిశీల భంగిమలలోని అందాన్ని వ్యక్తం చేయటానికి అంతగా అడ్డురాదు. కానీ శిల్పకళలోని భంగిమ స్థిర శీలిగా ఉంటుంది. కాన ఈ స్థిరరూప భంగిమలోని సౌందర్యం వ్యక్తమవటానికి వస్త్రాలూ ఆభరణాలూ భంగిమ దేహసౌందర్యాన్ని మరుగు పరిచేవిగా కాకుండా ఉండాలి. ఇలాంటి ఇబ్బందులు ఎన్నో రూపాలలో సమూహ నృత్యం శిల్పకరణలో ఉంటాయి. వాటన్నిటినీ అధిగమించి శిల్పకళలోని మూర్తి రచన ఎంతో రమణీయంగా కళాసృష్టిని అందుకొంది.

అలాంటి శిల్పకళాఖండాలు ప్రపంచంలోని ప్రతి దేవాలయం మీద, ప్రతి దేవాలయం లోపలా ఆ యా పురాణాలు ఇతిహాసాల రూపంలో రూపకల్పన చేయబడి ఉంటాయి. మ్యూజియమ్స్‌లోనూ, ఎన్నో శిల్ప కళా సమూహ రచనా శిల్పాలు సమాహారంగా ఉంటాయి. అవన్నీ శిల్పి కల్పనలో ఎన్నో మూర్తులతో ఎన్నో సొగసులతో వయ్యారంగా ఉంటూ ఆ వయ్యారం తెగిపోకుండా మనలను రమ్యంగా నడుపుకుపోతూ ఉంటాయి. అందులో ప్రతీమూర్తీ సుందర భావ భంగిమ విన్యాసాన్ని కలిగి ఎంతో అలంకార ప్రాయంగా ఉంటుంది. అలాంటి శిల్ప కావ్య ఖండికలను ఎన్నిటినో దర్శిస్తాం. ఒక్క దేవాలయంలో ఆ దశలో పునః ఓ నాట్యప్రదర్శనను దర్శిస్తున్న అనుభూతి కలుగుతుంది. స్థిరమైన శిల్ప కళా జగత్తునుండి దానిని పొందుతున్నాము.

ఇలా శిల్పకళలో ఓ సంఘటనను తీసుకొని నిర్మించే కుడ్యశిల్పాలలోని లయమయ మూర్తులను చూస్తూపోతుంటే, రూపాలు స్పందించకపోయినా, మన గమనంలో అవి ఆ సంఘటనను వర్ణించినట్లూ ఆ విషయాన్ని అభినయించినట్లు ఉంటుంది. ఆ కుడ్యశిల్పాలు చాలా సుదీర్ఘంగా వివిధ సంఘటనల రూప ఫలకాలుగా ఉంటూ రసభావాత్మకమైన లయమయ మూర్తుల వేదికలుగా ఉంటాయి. పైగా అవి ఒక ప్రక్కనుంచి అంశాన్ని ప్రారంభించి మరో ప్రక్కతో ముగిసినట్లు మలచబడి ఉంటాయి. ఈ శిల్ప కళాలక్షణం నాట్యకళలోని రంగప్రవేశమూ

రంగ నిష్క్రమణములా ఉంటుంది. దీనివలన, శిల్పకళను చూస్తూ సాగిపోతున్న ప్రేక్షకుడు నాట్య కళలోని రంగప్రవేశ రంగ నిష్క్రమణ అనుభూతులను కూడా పొందుతుంటాడు. కళాక్షేత్రాలలో ఇలా ఎన్నో సమూహా మూర్తులతో మలచబడిన ఖండికలు రూపకావ్యాల్లా ఒక్క దాని ప్రక్కన మరొకటి ఉంటాయి. వాటినన్నింటినీ ప్రేక్షకుడు చూస్తూ పోతున్నప్పుడు, ఒక్క సమూహా రూప శిల్పాన్ని ఆస్వాదించి, ప్రక్కదానికి అతని దృష్టి మనస్సూ పోయినప్పుడు; మొదటి సమూహా రూప రచన; నాట్యంలోని లేక నాటకంలోని ఓ అంకానికి తెరపడి మరో అంకానికి తెరతీయబడినట్లుంటుంది. అప్పుడు అతనిలో స్థితిశీలమైన శిల్పకళ శాస్త్రంలోని గతిశీలత అందించిన భావానుభూతిని పొందేలా చేస్తుంది.

అందుకని శిల్పకళలోని ప్రతి సమూహా శిల్పరచనా ఓ నృత్యం, నాటికలోని ఓ అంకం. ప్రతి సమూహా రూపరచనా నిరంతరం ప్రసారం చేసే గతిగతాత్మకమైన ఓ భావాలగని. ఓ పాత్ర సమూహా రచనా రంగస్థలి.

శిల్పకళలోని సమూహా రూపాల రూపరచనలో ఎన్నో సంపుటీకరణ రూపాలు ఉంటాయి. వాటి అవగతం కోసం వాటిలోని భావాలను విపులంగా ఆస్వాదించటంకోసం; సాహిత్యంలోని ఓ చరణాన్ని పదవిభజన చేసుకొని అర్థాన్ని చెప్పుకొని భావార్థాలను తీసుకొన్నట్లు; ఈ సమూహారూపాల శిల్పాలలోని రూపాలను రూపవిభజన చేసుకొంటూ చదువుకొంటూ భావావగాహన చేసుకొంటూ పోవాలి.

అలా రూపవిభజన చేసుకొంటూ పోతున్నప్పుడు ఆ రూపవిభజనలో రూపంపగల రూపభావం కదులుతుంది. ఆ కదలికలో భావస్పందన ఏర్పడుతుంది. అది నాట్యకళలోని అభినయకళలోని భావవిన్యాసంలా ఉంటుంది.

ఆ విభజనలో, ఆరూప విశ్లేషణలో రూపాలు విడివడుతాయి. తిరిగి విషయ వస్తు భావసంధానంతో; విడిపడిన ఆ రూపాలు తమతమ భావాలతో అను సంధింపబడుతాయి. అప్పుడు రూపభావం పరిపుష్టంగా వ్యక్తమౌతూ, రసాన్నందిస్తూ ఉంటుంది మనకు.

ఈ విశ్లేషణ సంశ్లేషణ క్రియలో, సమూహ రూపాలలోని భావాలు కదులుతాయి. యథార్థానికి రూపాలు ఈ విశ్లేషణ సంశ్లేషణలలో మన మనోతెరమీద కదులుతాయి. అవి మన రసజ్ఞతలో రూపాలకు అనుషంగిక భావాలుగా ఉంటూ, సంచారీ వ్యభిచారీ భావాలతు మనలో స్థాయీభావన కలిగిస్తాయి.

కనుక

సూక్ష్మ పరిశీలనలో స్థబ్ధరూపాలైన శిల్పరూపాలు రసజ్ఞుల రసజ్ఞతలో కదులుతాయి రసస్థాయిని పొందే మార్గంలో.

శిల్పకళలోని ప్రతిమ ఎన్నో కోణాలలో దానిచుట్టూ ప్రదక్షిణం చేస్తూ చూడవచ్చు, అప్పుడు మనం చూచిన ప్రతిమ ఎన్నో కోణాలనుంచి, ఆ ప్రతిమ ఒకో రమ్యమైన రూపును ప్రసాదిస్తూ ఉంటుంది. అలా ఎన్నో కోణాలలో అనంతమైన లయ అందాలతో ఆ ప్రతిమ సౌందర్యం విన్యసిస్తూ వికసిస్తున్నట్లు ఉంటుంది.

నాట్యవేదిక మీద నర్తించే నర్తకి తాను ఎన్నో కోణాల లో తన సౌందర్య భంగిమలను తీర్పులలో ప్రదర్శిస్తే, శిల్పకళలోని సుందర భంగిమ గల

ప్రతిమ. మనలోని కదిలిస్తూ ప్రతిక్షణం కొంటూ తన భంగిమలోని ఎన్నో సుందర కోణాలను తీక్షణంతో మన కంటి పాపకు రస రమ్యంగా అందిస్తూ ఉంటుంది.

అయితే నాట్యభంగిమలు శిల్పభంగిమలు కావు. సాధారణంగా నాట్య భంగిమలే శిల్ప భంగిమలు అని అనిపిస్తాయి. కాని శిల్పకళలోని స్వభావరీత్యా, శిల్పకళలోని ప్రతిమలలోని భంగిమలకు విభిన్నమౌతాయి. నాట్యము విన్యాస మయము. అందులో నుంచి పుట్టిన భంగిమ విన్యాస గుణానికి అనుబంధమై ఉండాలి. శిల్ప భంగిమలు స్థిరపదార్థంలో ఉండే టువంటివి. అవి వాస్తవ పరిధిలో నిలబడతాయి. కనుక శిల్ప కళ నాట్యకళలోని భంగిమల తత్వాన్ని, అందులో రూపలయనూ వయ్యారాన్ని జీర్ణం చేసుకొని; ఆ తత్వాన్ని తన ప్రతిమలో శిల్పీకరించుకొంటుంది. పైగా శిల్పపు పనితనానికి ఎన్నుకొన్న పదార్థ వైశిష్ట్యాన్ని బట్టి కూడ భంగిమ నిర్మాణాన్ని శిల్పం మలచుకోవాలి. ఇన్ని ద్వార బంధాలలో నుంచి పోయి నాట్య భంగిమతత్వం, శిల్ప భంగిమ తత్వంగా కుదురుతుంది. ఆదర్శ కాల్పనిక సౌందర్య రీతిలోని శిల్పకళలో వాస్తవ సౌందర్య రీతిలో నిర్మాణానికి, అభినయములోని పోజెస్‌లోని రీతిత్వం కావాలి. దానిని వాస్తవ సంఘటనలలోని అభినయంలోకి ఎలా సుందరంగా మలచబడాలో, అదే శిల్పకళా మూర్తి వాస్తవ దృక్పథంలోకి కంపోజింగ్ పోజెస్‌ను వాటి ఆకృతిలోకి మలచుకొని శిల్పనిర్మాణాన్ని ప్రారంభిస్తాడు శిల్పకారుడు. ఇక్కడ కూడా నాటకరీతి పోజెస్‌ను యథాతథంగా కాకుండా శిల్ప నిర్మాణ రీతిని బట్టి మలచు కొంటాడు. కాల్పనిక సౌందర్యదృష్టికి ఎంత జాగరూకత అవసరానికి కావాలో, వాస్తవసౌందర్య దృష్టికి అంతే జాగరూకత కావాలి. అయితే దృష్టి భావద్రష్ట కావాలి.

వాస్తవరీతిలో శిల్పాలను చేసేవారికి మోడల్స్ భూమికలు ఆ భూమిక మీద ఎన్నో సుందరమైన లయతాళంగం పోజెస్‌ను కంపోజ్ చేసుకొని ఎన్నో స్కెచెస్ వ్రాసుకొని ఆర్ట్స్ ప్రారంభిస్తారు. అందులో అభినయంలో ఎక్స్‌ప్రెషన్స్‌ను పొదుగు తారు. శిల్పమూర్తిలలో భావ వ్యక్తీకరణలో అభినయాను కరణలోని అభినయ అంశాన్ని మలుస్తారు. ఫీక్షన్‌తో వాటి ఎనాటమీని బాగా పాటిస్తారు.

నాట్యకళలోని అభినయ హస్తాలకు, శిల్ప కళలోని హస్తాలకూ శిల్పనాట్య భంగిమా రచనలో ఉన్నటువంటి కళాతత్వ విభేదమే ఇక్కడా ఉన్నది. నాట్యకళలోని అభినయ హస్తాలకూ వాటి ప్రయోగ స్థానాలు వాటి వినిమయరా చాలా ఆదర్శసౌందర్య కాల్పనికతను కలిగివున్నవి. అవి అలా ఉండటానికి నాట్యధాతువు అయిన విన్యాస భూమికే కారణం. ఆ విన్యాసంలో నృత్త హస్తాలూ, అభినయ హస్తాలు కొన్ని లక్షణాలు మాత్రమే ఉంటాయి. కాని శిల్పప్రతిమలోని హస్తాలూ, వాటి స్థానాలూ స్థిరంగా ఉంటాయి. అవి ప్రతిమలో శిరస్సునుంచి పాదము వరకూ ప్రవహించే రూపలయ ప్రవాహగతికి అడ్డుకాకూడదు. అడ్డువస్తే విగ్రహంలో ప్రవహించే లయపు ప్రవాహం ఆగి పోతుంది. ప్రతిమలోని హస్తాలకూ హస్తస్థానాలనూ భావానుగుణంగా నిర్మాణానుగుణంగా నిర్ణయించాలి.

శిల్పంలో హస్తముద్రల రచన ప్రతిమా రచనలో అధిక ఆదర్శకాల్పనికంగా ఉండటానికి వీలులేదు. అందుకు కారణం నాట్యకళలోని హస్తాలు వస్తువులను పట్టుకోవు, అందుకని వాటి రచనలో ఎంత సుందర కాల్పనికత అయినా ఉండవచ్చు. కానీ శిల్పకళలోని హస్తాలు వస్తువులను పట్టుకోవాలి. అది వాస్తవంగా వస్తువు బరువును పట్టుకొని మోయాలి. అందుకని శిల్పకళలోని హస్తాలు వాస్తవ ప్రయోగానికి అతి దగ్గరగా ఉంటాయి పైగా శిల్పనిర్మాణ పదార్థతత్వానికి అనుకూలంగా ఉండాలి. అందుకే హస్తాల వద స్థలాల విడదొలుపు పనిలో పట్టువల్లు ఉంటాయి.

కనుక శిల్పకళలో నాట్యం యొక్క ఆకార రూపలయ సౌందర్యంతోను. ఆ లయలను మనకందిస్తు వడవే విన్యాసంలోనూ హస్తాలలోనూ, నాట్యకళ శిల్పకళలో ఉన్నది. ఆ అనుభూతిని ఇస్తున్నది.

నిజానికి నాట్య కళ అభినయ శిల్పనేపథ్యంలో ఎంతో ప్రస్ఫుటంగా ఉంది. అవన్నీ శిల్పకళను చూచే ఘన రసహృదయాన్ని రమణీయంగా తాకుతూనే ఉంటాయి.

ఈ రెండు కళలూ వయ్యారం అన్నదాన్ని కలిగి ఉన్నవి. ఆ వయ్యారంలో భావం భావవ్యక్తీకరణా కలవి. ఆ వయ్యారి భావనే ఈ కళలను రసతీవ్రంగా చేస్తవి.

హిల్ కాలనీ,
నాగార్జున సాగర్–508 202.

పుస్తక సమీక్ష

"నా వలెన్"

శ్రీ ఊట్ల కొండయ్యగారు విద్వత్కవులు, పద్యకవితా నిష్ఠాగరిష్ఠాభిమానులు. వారు వజ్రోత్సవ వయస్కులు. శ్రీ కొండయ్యగారు నిరంతరం కవితా సృజన చేస్తుంటారు. ఆయన కాటూరి వేంకటేశ్వరరావుగారి ఏకలవ్య శిష్యులు, అంతే కాదు ఆయన ప్రగాఢ అభిమాని. ఎంత అభిమాన మంటే ఆయన రచనలను 'కాటూరివారి పీఠం' అను పేరున ప్రచురించే టంత అభిమానం. కొండయ్య గారు ఇంతవరకు 'వానవచ్చె-వరదవచ్చె: 'చాకి రేవు, ప్రకృతి-పురుషుడు. మృత్యుమాత నావలెన్' మొదలగు పద్యకావ్యాలు వెలువరించారు. వాటిలో ప్రకృతి పురుషుడు చాకిరేవు కావ్యాలు బహుమతులు కూడా అందుకొన్నాయి.

ప్రస్తుత సమీక్ష గ్రంథం శ్రీ కొండయ్యగారి 'నావలెన్' అను చాటువుల కుసుమం. మన నిఘంటువుల ననుసరించి 'చాటువు' అనగా 'ప్రియమైన మాట' అని అర్థము (శబ్దరత్నాకరము-సూర్యారాయాంధ్ర నిఘంటువు) ఆశువుగా, అలవోకగా, అప్రయత్నంగా కవిముఖతః వెలువడిన వాగమృతమే చాటువు. అందులో వాస్తవికత తొంగిచూడాలి. అప్పుడే ఆ చాటువు నలుగురినోళ్ళ నానుతూ, పది మందిని అలరిస్తుంది. అదిచాటువు ప్రధానలక్షణం. చాటువు ముక్తకమే అయినా చెప్పదలచిన భావాన్ని సమగ్రంగా, సహృదయ రంజకంగా ప్రతి పాదిస్తుంది.

''ఉల్లి పొట్టువోలె నున్నాడు తాతయ్య
సొగసు దాని గనిన రగులు చుండు
ఆ పురూరవుని మహా రావమ్మును దల
పోసి నన్నువోలె పొగలుచుండు''

(-పద్యం-22)

('నావలెన్' ఊట్ల కొండయ్య చాటువులు-
ప్రతులకు ; ఊట్ల కొండయ్య,
మాధవి ప్రింటర్స్, కుత్బిగూడ.
హైదరాబాదు-500 027
వెల ; రూ. 5/- పుటలు-36+42)

ఈ చాటు కవిత్వము మృదుమధురంగాను శ్రోతలను అలరింప చేసేదిగాను ఉంటుంది. అందుకే చాటువు గురించి పాండురంగమహాత్మ్యములో తెనాలి రామలింగడు ఇలా అంటాడు.

''చాటు కవిత్వ తత్వ రస సాగర పారగు
లయ్యు సత్కవుల్
పాటిగ బట్టి విందు రొకపాటిలి కానక నవ్య
కావ్యముల్''

తమ చాటువులలో కొండయ్యగారు ఎన్నో చమత్కారమైన విషయాలు చెప్తూ మృదువుగా పాఠకులను వెన్నుతట్టుతాడు. ఆ చమత్కారములో మనము మునిగిపోతాము. సమాజములోని నగ్న సత్యాలను నిక్షేపలంగా అందించారని చెప్పవచ్చును. ఈ

200 చాటువులలో చాటువు శైలికి మచ్చుతునక ఒకటి.

లంచము లిచ్చిపుచ్చుకొనరాదని
 లీడరు మందలింప స
ర్వంచి వచించె, నో గురువరా
 నజరాణలు తుచ్ఛులైనచో
పెంచుముగాని కోయకుము పీక,
 పాలమ్మలు, వాహనమ్ములన్
మంచిగ మేడలున్ నగలు మా కగు
 దాక నటంచు నా వలెన్''

(194 పద్యము)

తమ 75 సంవత్సరాల జీవితానుభవాల్ని, తమ చాటువుల్లో రంగరించి అందించారు ఈ పద్యాల్ని. ఈ పద్యాలకు ''నా వలెన్'' అను ఒక మకుటాన్ని ఏర్పరచి శతక పర్వముగా కూడా అనిపించారు. ఏది చెప్పినా తనవలెనే అని ఆత్మావలోకనము చేసుకునే విధముగా ఇందులో వ్యక్తీకరించారు. ఆ పర్వం చదువుతున్న వారికి తమ హృదయానికి తాకినా అందులోని హాస్య ప్రియత్వమునకు నవ్వు తుని ముందుకు సాగుతారు. మంచి పుస్తకము చదువుకొనిన అనుభూతిని పొందుతారు. ఈ ద్విశతి కొండయ్యగారి నిశిత పరిశీలనమును పరిహాస ప్రియత్వమును స్వేచ్ఛా వర్తనమును వ్యక్తము చేయుచున్నవి.

సూక్తి సుధా లహరి

శతక సాహిత్యములోని నీతి శతకములను దృష్టిలో ఉంచుకొని తమ అనుభవాలను, తెలిసిన వాటిని సమాజానికి అందించాలనే ఆతురతతో అప్పుడప్పుడు కొన్ని రచనలు వస్తూనే ఉన్నాయి. వాటి క్రమంలో వచ్చినదే నట్టా నరసయ్య గారి "సూక్తి సుధాలహరి" ఇందులో 142 పద్యాలున్నాయి. ఈ పద్యాలను 18 శీర్షికలుగా విభజించి చెప్పారు. ఇవి తేట గీతాలుగాను, పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధముగాను చెప్పారు.

ఈయన ఉపాధ్యాయుడు తమ శిష్యులకు అలతి అలతి పదాలలో చెప్పి సన్మార్గములో తేవడానికి చేసిన ప్రయత్నంలో భాగంగా వాటిని చెప్పారని అనుకోవచ్చును.

సూక్తి సుధాలహరి—నట్టా నరసయ్య
తెలుగు పండితులు పోస్టు, ఉప్పుమగులూరు;
జిల్లా: ప్రకాశం—522 626
పుటలు 38 + 32 వెల: 6 రూ. లు

"కానిపనికిబోకు—'కాపీలు' కొట్టకు
దుష్టుడైన వాని—తోవ జనకు
హితముగాదుర, ఇవి—హీనాతి హీనముల్
భవ్యగుణ చరిత్ర—భరతపుత్ర''—9వ పద్యం

ఇది వారి శైలికి మచ్చుతునక. శ్రీ నరసయ్య నైతిక విలువల కొరకు శ్రమించి, వచ్చే తరానికి విద్యార్థులకు ఉపయోగపడేటట్లుగా ఈ పద్యాలను అల్లారు. ఈ సంపుటికి ముందు మాటలు వ్రాసిన వారిలో అయినగురైనా నరసయ్యగారి సూక్తులను తమ విద్యార్థులకు బోధించినట్లైతే రచయిత కృషి సార్థకమైనట్లే.

చైతన్యకవిత 11-12

బెంగుళూరు విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న టి.వి. సుబ్బారావు, ఆర్విమిత్ సుందరం (తెలుగు విశ్వవిద్యాలయం ప్రాజెక్టు) ల ఆధ్వర్యంలో వస్తున్న అర్ధవార్షిక పత్రిక "చైతన్య కవిత 11-12" సంచికలు కలిపి కొని వచ్చిన 1991 సంచిక ఇది. ఈ సంచికకు ముఖచిత్రంగా మోహన్ ఒట్టివేసిన చిత్రాన్ని ... సత్యనారాయణ శాస్త్రి గారికి అంకితం ఇచ్చినారు.

ముఖచిత్రం ... కవితా వ్యాసాలు కొంతలో ఉన్నాయి ... మో ... వ్యాసం—మో ... అస్పష్టమో, అంతే

(చైతన్య కవిత 11-12 (1991)
కవితా విశేష సంచిక

చైతన్య కవితా వేదిక ఎర్-2,
జ్ఞాన భారతి
బెంగుళూరు విశ్వవిద్యాలయము.
బెంగుళూరు-56.

పుట 8+56)

అస్పష్టత అయిన ... కూడా మో "సాంప్రదాయిక భాష" ... పరిచయకర్త చెప్పాటి వ్యాసంలో. దానిని గురించి ... చేసి

ఉద్యోగి ... గురించి ... చెప్పినట్టు ... వారికి సహృదయంగా పరిచయం చేసేదిగా ఉంది.

ఈ సంకలనంలో 22 కవితలున్నాయి. ఆ కవితల్లో వడిగోపురం వెంకట రత్నమ్, దేవరాజు మహారాజు, హాచి చంద్రశేఖర్, త్రినాధం కళితేజ్, పెద్దూరి సుధాకర్, ... రజన, ... ఆంజనేయకుమార్ ... కవితలు ఆలోచింపచేసేవిగా ఉన్నాయి.

... వచ్చినాయి ... ముఖ్యంగా ... తెలుగులోనికి ... కవిత్వం ... చెప్పలేదు. '...' ... రెండు ... కొత్త భిన్న కోణాలను చూపినాయి

ఇది 'చైతన్య కవిత' సంచికల గత సంచికలతో పోల్చుకుంటే ... పేలవంగాను, కుహనా అభిప్రాయాలు ... చోటు చేసుకుంటున్నట్టుగాను అనిపించక మానదు, ... రచయితల చిరునామాలు ముందుముందు ఇస్తే బాగుంటుంది. సంపాదకులు ముందుముందు ... జాగ్రత్తలు వహిస్తారని ఆశిద్దాం.

టి. శ్రీరంగస్వామి

జాబిలి నేర్పిన వెన్నెలపాట
(బాల గేయాల సం

శ్రీమతి సి. ... గారి ... గేయాలతో కూర్చిన బాల గేయాల సంపుటి ఇది. ... ఉదయం ... తో తెలియచేసిన ... ఈ గేయాలు రూపాలతో మనసు ఉంచుతాయి.

సాహిత్యంగా బాల గేయాలు పెద్దలు వ్రాయటం. వారి పెద్దలు చదువుకుని ఆనందించుకునేలాగనే వుండటం కద్దు. కాని కుసుమకుమారి గారు ఈ జాబిలి నేర్పిన వెన్నెల పాటలను పిల్లల మనస్సుకి హత్తుకునేలా, పిన్నల భావాలు పెద్దలకి తెలియజేసేవిగా, చక్కని శైలిలో మలిచారు.

మొదటి గేయం పాపాయికి అన్న దానిలో చిన్నారి పాపాయి—తాండవ్యం మనకి సజీవంగా కన్పిస్తాయి. పిల్లలకి ఎంతో సన్నిహితమైన దృశ్యాలు తెలియవస్తాయి.

పదబంధాలతో అల్లిన గేయాలు బాలలు రాగ యుక్తంగా పాడుకునేలాగ వున్నాయి. రంగుల్ని గురించి తెలియ జేసేగేయం, రంగుల తమాషా: నలుపు. తెలుపు. ఎరుపు, పసుపు అన్నీ ప్రకృతిలో చూపించే ఈ విధానం బహునైపుణ్యంగా వుంది.

అలాగే కుసుమకుమారి గారు చిన్నారి పాపలకు అర్థమయే రీతిలో పుణ్యక్షేత్రాల గురించి చెప్తూ గాలిపటం ఎగురవేయించే గేయం కూడా నేర్పుగా వ్రాశారు. మరొక చక్కని గేయం బ్రహ్మముడి దీనిలో పౌరుషకథని పొందుపరచి భారతదేశపు రాజధానిని తెలియచేయటం నిజంగా మెచ్చుకో తగ్గది.

కుసుమకుమారిగారు బాలల మనస్తత్వం బాగా ఆకళింపు చేసుకున్న కోమలి. జాబిల్లి నేర్పిన వెన్నెల పాట అన్న గేయంలో గువ్వ కాలికి మువ్వలు కడితే దాని చప్పుడు పక్కి అన్ని చేరుస్తాయని పసిమనసులు ఊహించినట్టు వ్రాయటంలో చక్కని బాల పారవశ్యత కనిపిస్తుంది. అలాగే చివరి గేయంలో ఒక్క కోరిక కోరిన పాప మనసుని గొప్పగా వానలో తడిస్తే పిల్లలకే కాదు పెద్దలకి కూడా జ్వరం వస్తుందన్న అనుమానాన్ని తెలిపేరు. తెలుగుతనం [illegible] కుసుమకుమారిగారు కలంతో పిల్లలకేగాక పెద్దలకు కూడా అందించిన గేయసంపుటి ఇది.

అయితే జాబిల్లిలో కూడా చిన్న మచ్చ వున్నట్లు—ఈ గేయ సంపుటిలో కొన్ని గేయాలు పలచగా అసంపూర్ణంగా వున్నాయేమో అనిపిస్తుంది. ముందు ముందు ఈ పొరపాట్లు కూడా రాకుండా వ్రాయగలిగితే—కుసుమకుమారిగారి కవితలు కుసుమ కోమలంగా మధురంగా వుంటాయి— అను రూపాయల ధరకే చక్కని కవితలు అందించారు. చిన్నారి బాలలకు పాఠ్యగ్రంథాలలో ఉండదగ్గ గేయాలు —ఈ గేయ సంపుటిలో ఉన్నాయనటంలో సందేహంలేదు.

— వేదుల శకుంతల

కాగడారాత్రి

పుంభావ సరస్వతిగా, పాములు వంటి నిఘంటువుల దాటి, వ్యాకరణాల సంకెళ్ళు విడిచి, ఛందస్సుల సర్వ పరిష్వంగం వదిలి వడివడిగా వెలువడినా మెరుపు తీగలైన కవితా, వచనాలను త్రెంచుకొని, పద సౌందర్య యాత్ర కొనసాగించారు: మహాకవి శ్రీశ్రీ (మహాప్రస్థానము) గారు.

అలా చీ వ్యాకరణాలు, ఛందస్సులు వదిలి వచన కవితా క్షేత్రంలో నిరంతరం కృషి సలుపుతున్న కవితా కాంతీవలుడు శ్రీ [illegible]మభోజగారు. [illegible] గేయ సంపుటం, వెల [illegible], ఆంధ్ర

పాఠకలోకానికి సుపరిచితులయ్యారు. సుమారు పాతిక పుస్తకాలకు సమీక్షలు చేసి, పత్రికారంగంలో గుర్తింపు పొందారు. ఆ పై ఆకాశవాణి, హైదరాబాదు కేంద్రం ద్వారా పలుమార్లు కవితలు ప్రసారం చేశారు.

వెల రూ. 10/-

ప్రతులకు; మాధురి పబ్లికేషన్స్,

9–5–53, సప్తగిరి కాలనీ,

కరీంనగర్-505002.

ప్రస్తుతం వీరి నాలుగవ రచన రాగఝరి లలితగీతాల సంపుటి లలితమైన పదజాలంతో సామాన్య పాఠకునికి అర్థమయ్యేలా మలిచారు.

“సంకుచిత విషబీజం త్రుంచి, మధురామృత మమకారం పంచి, రాగానికి అనురాగం కూర్చి, రాతిగుండెలను వెన్నగా మార్చుదాం, అంటున్నారు. ఉదయించిన సూర్యుళ్ళల గేయంలో

కులమతాలు అడ్డుగోడలని, ప్రగతికి అవరోధాలని కులమతం కూలిపోతే, తమమతాలు పరిమళిస్తాయంటున్నారు, శ్రీరాములుగారు.

స్వార్థం పెరిగి, కర్తవ్య నిర్వహణ, మృగ్యమైన, ఈ యాంత్రిక యుగంలో కృష్ణుని, బుద్ధుని, మహాత్ముని బోధనలు ఆదర్శముగా తీసుకొని, యువతని హెచ్చరిస్తున్నారు.

వాసాల నర్సయ్య

వార్త వాహిని

హిందీ ప్రమాణపత్ర వితరణోత్సవము
జంగారెడ్డిగూడెం ప॥గో॥ జిల్లా

27–12–92 సాయంత్రము 4 గం॥లకు జిల్లా ప్రజా పరిషత్ హైస్కూలులో ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. యస్. దక్షిణామూర్తి అధ్యక్షతన హిందీ ప్రమాణ పత్ర వితరణోత్సవము అతి వైభవముగా జరిగినది.

తొలుత హిందీ పండిట్ మల్లంపాటి జగన్మోహనరావు స్వాగతం పలికిరి, కుమారి ఎన్. ప్రమీలారాణి, కె అనూరాధల ప్రార్థన గీతముతో సభ ప్రారంభమయినది.

పి.జి రాజా కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ కోరా నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన గావించిరి.

ఈ సభకు ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారక మండలి అధ్యక్షులు శ్రీ కాజా వెంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా విచ్చేసిరి. యమ్ జగన్మోహనరావు గత నివేదికలో హింది ప్రచారము ను గూర్చి వివరించిరి.

సభకు అధ్యక్షత వహించిన హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ అడవి సర్వేశ్వర దక్షిణామూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ భాషగా ఇంగ్లీషును గౌరవిస్తున్నట్లే జాతీయభాషగా హిందీని గౌరవించాలన్నారు. హింది ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ హిందీ ప్రచారము విరివిగా చేయుచున్న యమ్. జగన్మోహనరావును ప్రశంసించిరి. జంగారెడ్డిగూడెంలో హిందీ ఉన్నత పరీక్షలకు ఏర్పాటు చేయాలని కోరారు.

ప॥గో॥ జిల్లా ప్రచారకమండలి అధ్యక్షులు, శ్రీ వెల్లా పాండురంగారావు, కార్యదర్శి శ్రీ జి. వెంకటా చార్యులు కన్వీనర్ ఎస్. ముక్తేశ్వరరావు గారు హిందీ ప్రాముఖ్యతను గురించి వివరముగా మాట్లాడిరి.

ముఖ్య అతిధిగా పాల్గొన్న వెంకటేశ్వరావు మాట్లాడుతూ దేశంలో జాతీయ గుర్తింపు భాషగా నున్న హిందీ అంతర్జాతీయ గుర్తింపు భాష కానున్నదని తెలిపిరి. దేశంలో ఎక్కడకు వెళ్ళాలన్నా హిందీ తోడ్పడుతుందన్నారు. స్వాతంత్ర్య సముపార్జనలో సముచిత స్థానమున్న, హిందీని అందరూ నేర్చుకోవాలన్నారు. హింది భాష ప్రాముఖ్యాన్ని గమనించాలన్నారు.

శ్రీ ఎమ్. జగన్మోహనరావు శ్రీ స్థానిక హిందీ పండితులు మరియు ప్రధానోపాధ్యాయులు

శ్రీ ఎ.ఎస్. దక్షిణామూర్తి ముఖ్య అతిథి శ్రీ రాజ వెంకటేశ్వరరావును ఘనముగా సన్మానించిరి.

1991 ఆగష్టు మరియు 1992 ఫిబ్రవరిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల సర్టిఫికేట్లను సభలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు శ్రీ కె.ఎస్. దక్షిణామూర్తి శ్రీ రాజ వెంకటేశ్వరరావు శ్రీ కోరా నాగేశ్వరరావు శ్రీ వెల్లా పాండు రంగారావు శ్రీ వై. వెంకటాచార్యులు శ్రీ ఎన్. ముక్తేశ్వర రావుగారిచే హిందీ విద్యార్థులకు అందజేసిరి. శ్రీ ఎమ్. జగన్మోహనరావు వందన సమర్పణ గావించిరి. జనగణమనతో సభ ముగిసినది.

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారకమండలి ప్రచారక పరిషత్ వార్షిక సమావేశము

ది. 31-1-93వ తేదీ మధ్యాహ్నము రెండు గంటలకు, ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి ప్రచారక పరిషత్ వార్షిక సమావేశము, హిందీ ప్రచారక విద్యాలయము విజయవాడలో జరిగినది. ఈ సమావేశము మండలి అధ్యక్షులు శ్రీ రాజ వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగినది. దక్షిణ భారత హిందీ ప్రచార సభ–ఆంధ్ర అధ్యక్షులు శ్రీ బోయపాటి నాగేశ్వరరావుగారు ముఖ్య అతిథిగా విచ్చేసిరి. ప్రచారక విద్యార్థినుల ప్రార్థనా గీతముతో సభ ప్రారంభమయ్యెను.

మండలి అధ్యక్షులు శ్రీ రాజు వెంకటేశ్వర రావుగారు తమ ఉపన్యాసములో మండలి కార్య కలాపములను, 1992 వ సం॥లో జరిగిన మండలి పని తీరును గూర్చి సమీక్షించిరి. మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ జి. అంజయ్య గారు తమ వార్షిక నివేదికను సభకు సమర్పిస్తూ, 23 జిల్లాలలో ప్రచారక మండలి శాఖలు ఏర్పడినందులకు తమ హర్షమును వెల్లడించిరి. శ్రీ. కార్యదర్శి గారిచే 1992వ సం॥పు ఆదాయ వ్యయముల రిపోర్టు మరియు 1993వ సం॥ బడ్జెట్‌ను ప్రతిపాదించగా, సభవారు వీటిన్నింటిని ఏకగ్రీవముగా ఆమోదించిరి.

తదనంతరము ముఖ్యఅతిథి శ్రీ బోయపాటి నాగేశ్వరరావుగారికి నూతన వస్త్రములు, శాలువ, చందన పాంబులాది ఫల పుష్పములతో ఘనమైన సన్మానము జరిగినది. వివిధ జిల్లా ప్రచారక మండలుల అధ్యక్ష, కార్యదర్శులు ఇంకా ఇతర పెద్దలు శ్రీ నాగేశ్వరరావుగారిని పూలమాలలతో సత్కరించిరి. ఆంధ్రసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి యమ్. వేదవల్లిగారు కూడ యీ సన్మాన కార్యక్రమములో పాల్గొనిరి.

తనకు జరిగిన సన్మానమునకు కృతజ్ఞతలు తెలియచేస్తూ శ్రీ నాగేశ్వరరావుగారు తమ ప్రసంగములో—'ఆంధ్ర ప్రదేశ్ హిందీ ప్రచారకులు, ఆంధ్ర సభకు వెన్నెముక, అన్ని జిల్లాలలో ప్రచారక మండలి శాఖలు ఏర్పడుట ఆనందదాయకము, ఆంధ్రప్రదేశ్‌లో యింకా హిందీ ప్రచారము పటిష్టము చేయుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి. హిందీ ప్రచారకులందరు తమ మాతృసంస్థవృద్ధికై చేయూత యివ్వగలరని ఆశిస్తున్నాను— అని అన్నారు.

ప్రచారకుల సమస్యలపై శ్రీ ఈమని దయానంద్, శ్రీ సి. హెచ్. కుసుమహరనాథశర్మ, శ్రీ వి. పాండురంగారావు, శ్రీ ఎమ్. సుబ్బారావు, శ్రీ జయంత్ కాయరకర్, శ్రీ కె. హనుమంతరావుగార్లు తమ అమూల్య సలహాలు యిచ్చిరి.

పదోన్నతి పొంది, మద్రాసుకు బదిలీ అయి వెళ్ళుచున్న శ్రీ ఎ. జి. భాస్కర శర్మగార్కి మండలి వారు తమ అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ ఉజ్జ్వలముగా ఉండగలదని ఆశిస్తూ వీడ్కోలు పలికిరి.

మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఆంజయ్య గారి వందన సమర్పణతో మరియు జాతీయ గీతాలాపనతో సభ దిగ్విజయముగా ముగిసినది.

హిందీ అభివృద్ధిద్వారా జాతీయ సమైక్యత

ప్రాంతీయ భాషలతో పాటు జాతీయ భాషైన హిందీని తరతమ బేధాలు లేకుండా ప్రజలందరూ నేర్చుకోవాలని పురపాలక శాఖా మంత్రి శ్రీ. ఎం. నరసింహారెడ్డిగారు అన్నారు. దీనిద్వారా జాతీయ భావాన్ని పెంపొందించగలమని దేశ ఐకమత్యం కాపాడగలమనీ అభిప్రాయపడ్డారు. హైదరాబాదు లోని ఖైరతాబాదు నందలి దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్రలో గురువారము 11-2-1993 సాయంత్రం గం. 5-30 లకు హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో జరిగిన విజయ పత్ర వితరణోత్సవములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏ భాషయినా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వాల పాత్ర ఎంతో ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక స్థాయినుంచి హిందీ భాషా బోధన జరగాలని ఉద్బోధించారు.

నేడు అనేక ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు విద్యార్థులకు హిందీ భాషను మొదటనుంచి నేర్పుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇదే విధంగా నేర్పితే హిందీ భాషను ఒక అనుసంధాన భాషగా తీర్చి దిద్దవచ్చునని అన్నారు.

హిందీ నేర్చుకోవడం వలన అనేక లాభాలు ఉన్నాయని గుర్తించి ప్రతి ఒక్కరూ ఆ అవకాశమును వినియోగించుకుంటూ దేశ ఐక్యతకు కృషి చేయాలని ఆయన అన్నారు.

[illegible] అధ్యక్షోపన్యాసములో రాష్ట్ర సహకార శాఖా మంత్రి శ్రీ [illegible] లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ [illegible] భారత [illegible] నేటి పిల్లలు [illegible] పెంపొందించే [illegible] నేర్చుకొని [illegible] కాపాడ [illegible] కృషి చేయాలని కోరారు.

[illegible] హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు [illegible] మూర్తి [illegible] స్వాగతతో ప్రారంభమైన కార్యక్రమములో హిందీ మండలి మరియు దక్షిణ భారత హిందీ ప్రచార సభలు హిందీ భాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నవని, ప్రతి సంవత్సరమూ వందలాది విద్యార్థులు సభ పరీక్షలకు హాజరౌతున్నారని [illegible]. సభ జాతీయ భాష హిందీతోపాటు ప్రాంతీయ భాష అభివృద్ధికి కూడా [illegible] కృషి చేస్తున్నదని [illegible]. ఈ సందర్భంలో [illegible] శ్రీ ఆ. శంకరశాస్త్రి ఉపన్యసించారు.

మంత్రులు హిందీ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులను, ప్రమాణపత్రములను అందజేశారు. మండలి కార్యదర్శి శ్రీ వై. సాయి శ్రీకాంత్ వందన సమర్పణ చేశారు.

‘స్నాతాంత సమారోహ్’ (పట్టప్రదానసభ)
శ్రీ భవానీ హిందీ విద్యాలయము, అనంతపురం

శ్రీ భవానీ హిందీ విద్యాలయం అనంతపురం ఆధ్వర్యంలో ది.11-2-93న ద. భా. హిందీ ప్రచారసభ, హైదరాబాద్ వారి ప్రారంభిక పరీక్షార్థుల స్నాతాంత సమారోహ్ జరుపబడినది.

శ్రీగణేశ్, శ్రీసరస్వతీ పూజానంతరము చి॥ క్రిష్ణమహేశ్ ప్రార్థనగీతంను పాడెను.

విద్యాలయము ప్రిన్సిపాల్ శ్రీ ఎ.పి.ఉమాశంకర్ గారు అతిథులను స్వాగతము పలుకుతూ, హిందీ భాషాభివృద్ధికి, హిందీ ప్రచారంలో తమ విద్యాలయం జరుపుతున్న కృషిని, సేవలను తెలిపిరి.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ యన్ బసవకుమార్ రాజు M.Sc., ([illegible] ప్రభుత్వ కళాశాల, అనంతపురం)గారు తమ సందేశంలో, మనము భారతీయులం మనలో [illegible] పరస్పర అవగాహనాభావం కలిగి, ఐక్యమై స్థిరపడుటకు సామాన్యభాష కావలెనని, సంస్కృతం నుండి జనించిన హిందీభాష, మన జాతీయభాషను తప్పక అందరూ నేర్చుకొనవలెనని [illegible] సులభమైన భాషయని సూచించిరి.

హిందీ ప్రచారకులు శ్రీ ఎస్. [illegible] (హిందీపండిట్, శ్రీసాయిబాబా కాలేజి, అనంతపురం) గారు, హిందీభాషను మనం నేర్చుకొనడంవల్ల, నిత్య జీవితంలో ఎంతో ప్రయోజనం [illegible], దేశంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రజలతో మైత్రీ భావం పెంపొందునని చెప్పిరి. హిందీ పరీక్షలకు కూర్చొన్న విద్యార్థుల సంఖ్యలో, ఆంధ్రా మొత్తం పైన అనంతపురం జిల్లా ద్వితీయ స్థానంలో వున్నదని చెప్పిరి.

హిందీ ప్రచారకులు శ్రీమతి ఎస్. సుబ్బలక్ష్మి గారు హిందీ ప్రచార, ప్రసార కార్యక్రమాల్లో సభ యొక్క చేస్తున్న సేవలను తెలిపి, "అమృతోత్సవ్" ను గూర్చి వివరించిరి.

విద్యార్థులకు ప్రవేశపత్రము లొసంగిన తర్వాత కుమారి ఏ.బి. అపర్ణవందన సమర్పణ మొనర్చిరి. ''జాతీయగీతం''తో సభ ముగిసెను.

ప్రమాణపత్ర వితరణోత్సవము
చెర్లోపల్లె

చెర్లోపల్లె హిందీ ప్రేమీమండలి స్థానిక జిల్లా ప్రజా పరిషదున్నత పాఠశాల ఆవరణలో 4.10.92 సాయంకాలము శ్రీ యెటుకూరు భాస్కర నాయుడు అధ్యక్షతన ప్రమాణ పత్రవితరణోత్సవము జరిగినది.

కుమారి [illegible] సరస్వతీప్రార్థన చేయగా సభ ప్రారంభమాయెను.

సభాధ్యక్షులు జాతీయభాష హిందీ నేర్చుకో వలసిన ఆవశ్యకతను గూర్చి ఎన్నో విషయాలు విద్యార్థుల ముందుంచారు. మోహన్‌లాల్ చతుర్వేది ‘పుష్పకీ అభిలాష’ ను గానంచేస్తూ దేశభక్తిని రాష్ట్రీయాందోళనలో పాల్గొన్నయేలా ప్రబోధించాలో వివరించారు.

శ్రీమతి రామిశెట్టి సరస్వతమ్మ [illegible] గారు 1992 ప్రారంభిక పరీక్షలో కృతార్థులైన విద్యార్థినీ విద్యార్థులకు [illegible] పంచి పెట్టారు. వక్తృత్వపోటీలోని విజేతలకు బహుమతులు పంచుతూ విభిన్న సంస్కృతులకు, బహుభాషలకు నిలయమైన నవభారత సమైక్యతకు త్రిభాషా సూత్రము అవసరమన్నారు. దక్షిణాదివారు తప్పనిసరిగా హిందీని రెండవభాషగా నేర్చుకోవాలన్నారు.

సమావేశమునకు జనార్ధనరెడ్డి స్వాగతము పలుకగా మండలి కార్యదర్శి యల్.బుచ్చినాయుడు వందనసమర్పణ గావించారు.

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

విజయవాడలో ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి ప్రచారిణీ పరిషత్ వార్షిక
సమావేశ సందర్భమున
ముఖ్యఅతిథి శ్రీ కోయిపాటి నాగేశ్వరరావు గారికి సన్మానిస్తూ ప్రచారక మండలి
అధ్యక్షులు శ్రీ రావు వెంకటేశ్వరరావు గారు ప్రధాన కార్యదర్శి శ్రీ బి. అంజయ్య
గారు మరియు హిందీ ప్రేమీమండలి కార్యదర్శి శ్రీ పసుమ హరినాథశర్మ
గారు వేదికపై ఆసీనులై ఉన్నారు.

Edited Printed and Published by A. Sankara Sastry on behalf of the D. B. Hindi Prachara Sabha- Andhra, Khairatabad Hyderabad-500 004